18 . 07. 2025

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

శుక్రవారం | రంగారెడ్డి , నల్లగొండ

సంపుటి :07 సంచిక : 51 , పేజీలు : 12 వెల:రూ.5/-

SIMULANEOUSLY PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

తెలుగు దిన పత్రిక

www.velthuru.com

velthuru Newspaper



## నియోజకవర్గ ప్రజలు తనపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయను

- దశల వారిగా సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించే దిశగా శక్తి వంచన లేకుండా కృషి చేస్తాను
- ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్

# హుస్నాబాద్ లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా మారుస్తాం

- పొన్నం సత్తయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆద్వర్యంలో స్టీల్ బ్యాంక్ ఏర్పాటు అభినందనీయం
- ప్రజలు స్వచ్ఛందంగా ప్లాస్టిక్ మన జీవితాల నుండి దూరం చేయాలి
- కోహెడ స్టీల్ బ్యాంక్ పంపిణీ కార్యక్రమంలో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ




**హుస్నాబాద్ వెలుతురు జూలై 17:**
హుస్నాబాద్ నియోజకవర్గం కోహెడ మండల కేంద్రంలో మంత్రి పొన్నం ప్రభాకర్ తండ్రి జ్ఞాపకార్థం పొన్నం సత్తయ్య

## క్లైమాక్స్ కు చేరిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం...

- 24న విచారణకు రావాలని కోరుతూ కేంద్ర మంత్రి బండి సంజయ్ కి సిట్ నోటీసులు జారీ
- ఫోన్ ట్యాపింగ్ అంశాన్ని తొలిసారి తెరపైకి తీసుకొచ్చిన నేత బండి సంజయ్
- కేంద్ర మంత్రితోపాటు పీఆర్వో, పీఏలకూ నోటీసులు జారీ చేసిన సిట్ పోలీసులు
- హైదరాబాద్ దిల్ కుష్ అతిథి గృహంలో స్టేట్ మెంట్ ఇచ్చేందుకు అంగీకరించిన బండి సంజయ్
- అదేరోజు పీఆర్వో, పీఏల స్టేట్ మెంట్ ను రికార్డ్ చేయనున్న సిట్ పోలీసులు
- నిన్న కేంద్ర మంత్రి నివాసానికి వచ్చి నోటీసులందించిన సిట్ అధికారులు

**కరీంనగర్ వెలుతురు జూలై 17:**
ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం క్లైమాక్స్ కు చేరింది. బీఆర్ఎస్ పాలనలో అనేక మంది ప్రముఖుల ఫోన్లు ట్యాప్ అయ్యాయనే అంశంపై విచారణ జరుపుతున్న స్పెషల్ ఇన్వెస్ట్ గేషన్ టీం (సిట్) అధికారులు ఇప్పటికే పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు, రాజకీయ నాయకులు, ప్రముఖులను విచారణకు పిలిచి స్టేట్ రికార్డ్ చేసిన సంగతి తెలిసిందే. తాజాగా ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని తొలుత తెరపైకి తీసుకొచ్చిన నాటి బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, ప్రస్తుత కేంద్ర



## పునరుత్పాదక ఇంధనాలపై సహకారం

- సౌరవిద్యుత్ ఉత్పత్తి జోన్‌లను గుర్తించాలి
- ప్రాజెక్టులకు అసవరమైన భూ సేకరణకు మద్దతు
- సిఎం రేవంత్‌కు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి లేఖ



**హైదరాబాద్, జూలై17(వెలుతురు):**
పునరుత్పాదక ఇంధన కార్యక్రమాలకు తెలంగాణ ప్రభుత్వం సహకారం అందించాలని ముఖ్యమంత్రి

## నర్స్ నిమిష ప్రియ కేసు సున్నితాంశం

- ప్రభుత్వం చేయగలిగిన ప్రయత్నం చేస్తోంది
- విదేశాంగ ప్రతినిధి రణధీర్ జైశ్వాల్

**న్యూఢిల్లీ, జూలై17( వెలుతురు):**
యెమెన్‌లో మరణశిక్షను ఎదుర్కొంటోన్న కేరళ నర్సు నిమిష ప్రియ కేసులో ఉత్కంఠ కొనసాగుతోంది. విషయంలో భారత్ చేయాల్సిన అన్ని





# కెసిఆర్ కుటుంబం కడుపునిండా విషమే

- ఢిల్లీకి వెళ్లకుండా ఫామ్‌హౌజ్‌కు వెళ్లాలా
- కేంద్రంతో చర్చించకుంటే సమస్యలకు పరిష్కారమెలా
- పక్క రాష్ట్ర సిఎంతో చర్చలు జరపకుంటే ఎలా
- తుమ్మడిహట్టికోసం మహాసిఎంతో మాట్లాడుతా
- కేంద్రమంత్రికిషన్ రెడ్డి లేఖలుకాదు..ప్రణాళికతో రావాలి
- అన్ని కేసులపైనా పక్కా విచారణ జరుగుతోంది
- సిబిఐ పేరుతో రాజకీయం చేయాలనుకుంటున్న బిజెపి
- తన సవాల్ కెసిఆర్‌కే తప్ప కెటిఆర్‌కు కాదు
- విలన్లు ఎప్పుడూ క్లైమాక్స్‌లోనే అరెస్ట్ అవుతారు
- ఢిల్లీలో మీడియా చిట్‌చాట్‌లో సిఎం రేవంత్ రెడ్డి

**న్యూఢిల్లీ,జూలై17( వెలుతురు):**
కేసీఆర్ కుటుంబం కడుపునిండా విషం పెట్టుకుని మాట్లాడుతోందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి ప్రభుత్వానికి తగిన సూచనలు ఇవ్వాలని.. వాటిని స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఢిల్లీలో కేంద్ర మంత్రులతో జరిగిన సమావేశాల అనంతరం మీడియాతో చిట్‌చాట్‌లో సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. పలు అంశాలపై స్పష్టత ఇచ్చారు. తన పాలనపై విమర్శలు చేసే ప్రత్యర్థులపై సూటిగా వ్యాఖ్యలు చేశారు. ముఖ్యంగా బీజేపీ, బీఆర్ఎస్ నేతలపై ఘాటైన పదజాలంతో ప్రస్తావించారు. కేంద్రంతో చర్చలు జరుపకుంటే సమస్యలు ఎలా పరిష్కారం అవుతాయని ప్రశ్నించారు సీఎం. రాష్ట్రానికి సంబంధించి పలు ముఖ్యమైన అంశాలను ఢిల్లీలో

## భారతదేశ క్లీన్ ఎనర్జీ భవిష్యత్తును నడిపించడంలో కేంద్ర రాష్ట్రాల పరస్పర సహకారం అవసరం..

- ఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వ పరిశ్రమలు ఐటీ శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు వ్యాఖ్యలు..



**న్యూఢిల్లీ, వెలుతురు 17 జూలై 2025:**
కేంద్ర ప్రభుత్వ పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో న్యూఢిల్లీ లోని భారత మండపం 'ఉర్జా మంథన్ 2025' కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల



# ప్రజల ప్రాణాలతో కల్తీకల్లు చెలగాటం

- కూకట్‌పల్లి ఘటనతో ప్రభుత్వం కళ్లు తెరవాలి
- కల్లు డిపోలకు లైసెన్సులు రద్దు చేయాలి
- దుకాణాలు మూసేయాలని ప్రజల డిమాండ్

**హైదరాబాద్,జూలై17( వెలుతురు):**
బిఆర్ఎస్ పాలకులు ముఖ్యంగా కెసిఆర్ పుణ్యమా అని హైదరాబాద్‌లో కల్లు దుకాణాలు తెరుచుకున్నాయి. ఎక్కడా కల్లు లేకున్నా హైదరాబాద్‌లో కల్తీకల్లు వ్యాపారం సాగుతోంది. దీనికి కెసిఆర్, బిఆర్ఎస్ పాలకులు బాధ్యులు. గ్రామాల్లో తాగడానికి కల్లు లేకున్నా హైదరాబాద్‌లో కల్తీకల్లు తాగి ఇటీవల పలువురు మృత్యువాత పడ్డారు. కూకట్‌పల్లి ఘటనతో కల్లు ఉత్పత్తిపై



అనుమానాలు బలపడ్డాయఇ. గ్రామాల్లో సరిగా ఉత్పత్తి లేకున్నా హైదరాబాద్‌లో భారీగా కల్లు ఉన్నట్లు డిపోలు నడుపుతున్నారు. తాటి, ఈత చెట్ల నుంచి సీజన్ వారీగా మాత్రమే కల్లు

## పాలేరు నియోజకవర్గంతో నాకు ఉన్న బంధం తల్లి కొడుకుల అనుబంధం

- జన్మ జన్మలా నా ప్రజలకు రుణపడి ఉంటా..

**కూసుమంచి వెలుతురు జూలై 17:**
గురువారం రోజున ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం కూసుమంచిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో జరిగిన ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో పాల్గొనడం జరిగింది. మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు రూ. 5.62 కోట్లు వడ్డీలేని రుణాలు, ఐదుగురికి రూ.50 లక్షల ప్రమాద బీమా, రూ. 44,90,041 లోన్ బీమా చెక్కులతో పాటు, లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులు అందజేయడం జరిగింది. పేదవాడి కన్నీళ్లు తుడవడంలో గత ప్రభుత్వం విఫలమైనందునే ప్రజలు ఇందిరమ్మ ప్రభుత్వానికి పట్టం కట్టారు. మేము అధికారంలోకి వచ్చిన 18 నెలల కాలంలోనే మహిళా స్వయం సహాయక సంఘాలకు ఏ విధంగా ముందుకు నడిపిస్తున్నామో , మహిళా శక్తి అంటే ఏంటో గత పాలకులకు తెలియజేయడానికే ఈ సమావేశాలు




ఏర్పాటు చేశాం. గత ప్రభుత్వం బెల్ట్ షాపులు తెరిచి మద్యం పారిస్తే, ఇందిరమ్మ ప్రభుత్వం రేషన్ దుకాణాలు తెరిచి పేదలకు సన్న బియ్యం పంపిణీ చేస్తోంది. రెండింటి మధ్య తేడా ఏంటో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. గత పాలకులు ఓట్ల కోసం ఎక్కడ ఉప ఎన్నికలు జరిగినవో ఆ నియోజకవర్గాల్లో మాత్రమే రేషన్ కార్డులు ఇచ్చారు. కానీ మన ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం 18 నెలల్లోనే 5.6 లక్షల కొత్త రేషన్ కార్డులను మంజూరు చేసింది. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఈ మధ్యనే కొత్త రేషన్ కార్డుల పంపిణీని ప్రారంభించారు. ఈ ప్రభుత్వం పాత కార్డుల్లో కొత్త సభ్యులను కూడా చేర్చుతుంది. ఇందిరమ్మ ఇండ్ల గురించి విమర్శలు చేసిన బీఆర్ఎస్ పాలకులు తాము అద్భుతమైన డబుల్ బెడ్రూమ్ ఇండ్లు

# హంద్రీనీవా ప్రాజెక్టుతో రైతులందరికి మేలు

- ఈ ప్రాజెక్టు ద్వారా 6 లక్షల ఎకరాలకు సాగునీరు
- రాయలసీమకు నీరివ్వడమే మా లక్ష్యం
- సీమ కరువు కాటకాలు తెలిసిన వ్యక్తిని
- ఎన్టీఆర్ ఆలోచనలో పుట్టిందే హంద్రీనీవా
- గత ఐదేళ్లు జగన్ ఏమీ చేయలేదని విమర్శలు

### మల్యాల పంపింగ్ స్టేషన్ నుంచి నీటి విడుదల చేసిన సిఎం చంద్రబాబు

**కర్నూలు,జూలై17( వెలుతురు):**
రాయలసీమకు నీరు ఇచ్చానన్న సంతృప్తి ఎప్పటికీ మర్చిపోలేనని సీఎం చంద్రబాబు అన్నారు. హంద్రీనీవా ప్రాజెక్టు నీటితో బాగుపడే రైతులందరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు. నంద్యాల జిల్లా నందికొట్కూరు మండలం మల్యాలలో సీఎం పర్యటించారు. జలహారతి కార్యక్రమంలో భాగంగా మల్యాల పంపింగ్ స్టేషన్ నుంచి హంద్రీనీవాకు నీటిని



విడుదల చేశారు. ఈ సందర్భంగా రైతులతో నిర్వహించిన సభలో సీఎం మాట్లాడారు. రాయలసీమ కరవు, కష్టాలు, ప్రజల బాధలు నాకు తెలుసు. నేను ఇక్కడే పుట్టాను. ఇక్కడే పెరిగాను. అనంతపురంలో కరవు వస్తే గడ్డి తెచ్చి పశువులను కాపాడిన పార్టీ మాది. రాయదుర్గం ఎడారిగా మారకుండా చర్యలు తీసుకున్నాం. సీమ

## ఫ్యాక్షన్‌తో సర్వస్వం కోల్పోయిన కుటుంబం

- వారికి అండగా ఉంటానని హామీ ఇచ్చిన మంత్రి లోకేశ్



**అమరావతి,జూలై17( వెలుతురు):**
ఫ్యాక్షన్ బారిన పడి సర్వం కోల్పోయిన కుటుంబానికి విద్య, ఐటీ– శాఖల మంత్రి నారా లోకేష్ అండగా నిలిచారు. రాయలసీమలో బోయ నరసింహులు కుటుంబం ఫ్యాక్షన్ భూతానికి



## ఉపాధిహామీలో దక్షిణాదిలో ఎపి ఆదర్శం

- ఎక్స్ వేదికగా వెల్లడించిన పవన్ కళ్యాణ్

**అమరావతి,జూలై17( వెలుతురు):**
మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సోషల్ ఆడిట్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దక్షిణాది రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తెలిపారు. ఈ

(మొదటి పేజీ తరువాయి..)

## నియోజకవర్గ ప్రజలు తనపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయను

**ఆదిలాబాద్ వెలుతురు జూలై 17:**

నియోజకవర్గ ప్రజలు తనపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా దశల వారిగా సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించే దిశగా శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ తెలిపారు, అసెంబ్లీ ఎన్నికల్లో పాయల్ శంకర్ ఎమ్మెల్యేగా విజయం సాధిస్తే తిరుమలలో తలనీలాలు సమర్పిస్తామని జైనథ్ మండలం ఆడ గ్రామస్తులు మొక్కుకోగా ఇటీవల దాదాపు 150 మంది తిరుపతి వెళ్లి స్వామివారికి తలనీలాలు సమర్పించారు. ఈ నేపథ్యంలో గురువారం గ్రామంలోని ఆలయంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలను ఆచరించారు. ఎమ్మెల్యే దంపతులు పూజా లో పాల్గొని వ్రతాన్ని ఆచరించారు. వేద పండితుల ఆశీర్వచనాలు స్వీకరించారు. గ్రామస్తులు తమపై చూపిన ఆదరాభిమానాలకు ధన్యవాదాలు తెలియచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడపడమే లక్ష్యంగా అహర్నిశలు కృషి చేస్తున్నానని అన్నారు. తనపై ప్రజలు ఎంతో నమ్మకంతో బాధ్యతలు అప్పగించారని, అందుకు తగ్గట్లుగానే ఆదిలాబాద్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. స్వామివారి కృపతో ప్రజలంతా సుభిక్షంగా జీవించాలని ఆకాంక్షించారు.

## క్లైమాక్స్ కు చేరిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం...

హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కు సిట్ నోటీసులు జారీ చేసింది. బండి సంజయ్ తోపాటు ఆయన పీఆర్వో పసునూరు మధు, పీఏ బోయినిపల్లి ప్రవీణ్ రావు, మాజీ పీఏ పోగుల తిరుపతికి కూడా నోటీసులు అందజేసింది. ఈనెల 24న ఉదయం 11 గంటలకు విచారణకు హాజరు కావాలని పేర్కొంది. బండి సంజయ్ కేంద్ర మంత్రిగా కొనసాగుతున్నందున ఆయన వద్దకే వచ్చి స్టేట్ మెంట్ ను రికార్డు చేయాలని పోలీసులు నిర్ణయించారు. అందులో భాగంగా బండి సంజయ్ సూచన మేరకు హైదరాబాద్ లోని దిల్ కుష్ ప్రభుత్వ అతిథి గృహంలో విచారణ జరపాలని పోలీసులు నిర్ణయించారు. బండి సంజయ్ తోపాటు పీఆర్వో పసునూరు మధు, పీఏ బోయినిపల్లి ప్రవీణ్ రావు, మాజీ పీఏ పోగుల తిరుపతి స్టేట్ మెంట్లను కూడా రికార్డు చేసేందుకు సిద్ధమయ్యారు. ఈ మేరకు వీరంతా అదే రోజు విచారణకు సిద్ధంగా ఉండాలని పేర్కొంటూ సిట్ పోలీసులు నోటీసులు జారీ చేశారు. మరోవైపు కొద్దిరోజుల క్రితమే బండి సంజయ్ వ్యక్తిగత డ్రైవర్ రమేశ్ ను సిట్ పోలీసులు విచారణకు పిలిచి స్టేట్ మెంట్ రికార్డు చేసుకున్న సంగతి విదితమే.

ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని బయట పెట్టిందే బండి సంజయ్

కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ఫోన్లను ట్యాప్ చేస్తున్నారంటూ మొట్టమొదటగా గళం విన్పించిన నేత బండి సంజయ్. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా కొనసాగుతున్న సమయంలో కేసీఆర్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై బండి సంజయ్ అనేక ఉద్యమాలు, ఆందోళనా కార్యక్రమాలు నిర్వహిస్తూ పాలకులకు కొరకరాని కొయ్యలా మారిన సంగతి విదితమే. ఈ నేపథ్యలో బండి సంజయ్ ను కట్టడి చేయాలని భావించిన నాటి ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్ కు ఒడిగట్టింది. తనను నేరుగా ఎదుర్కొనే దమ్ములేక కేసీఆర్ ప్రభుత్వం తనతోపాటు తన కుటుంబ సభ్యుల, వ్యక్తిగత సిబ్బంది ఫోన్లను ట్యాపింగ్ చేస్తూ నీచానికి ఒడిగడుతోందని 2022లోనే బండి సంజయ్ సంచలన అరోపణలు చేసిన విషయం తెలిసిందే. తనతోపాటు నాటి పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డిసహా జడ్జీల, ప్రతిపక్ష పార్టీల నాయకుల, సినీ తారలతోపాటు బీఆర్ఎస్ పార్టీ నాయకుల ఫోన్లను కూడా కేసీఆర్ ప్రభుత్వం ట్యాప్ చేస్తోందంటూ పలుమార్లు ఆరోపించారు.

ఫోన్ ట్యాపింగ్ ద్వారా సమాచారం ద్వారానే టెన్త్ పేపర్ లీక్ అనే తప్పుడు కేసు బనాయించి అర్ధరాత్రి తన నివాసంపై దాడి చేసి అరెస్ట్ చేశారని బండి సంజయ్ పేరొన్న సంగతి తెలిసిందే. కరీంనగర్ ఎంపీ కార్యాలయంలో 317 జీవోను సవరించాలంటూ చేపట్టిన దీక్ష జరగకుండా నిలువరించేందుకు పోలీసులు శతవిధాలా ప్రయత్నించి చివరకు టియర్ గ్యాస్ ఆఫీసు గేటు బద్దలు కొట్టి, ఆఫీస్ అద్దాలు ధ్వంసం చేసి బండి సంజయ్ ను, బీజేపీ శ్రేణులను అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. భార్యాభర్తలు పడక గదిలో మాట్లాడుకునే సంభాషణలను కూడా ట్యాప్ చేసి అనేక మంది జీవితాల్లో చిచ్చు పెట్టిన దుర్మార్గులు కేసీఆర్, కేటీఆర్ అంటూ బండి సంజయ్ అనేక సభల్లో, మీడియా వేదికల ద్వారా ఆరోపించిన విషయం అందరికీ తెలిసిందే. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఫోన్ ట్యాపింగ్ పై విచారణ చేపడుతున్న సిట్ పోలీస్ వర్గాలు నాడు బండి సంజయ్ చెప్పిందంతా నిజమేనని చెబుతున్నాయి. బీఆర్ఎస్ ప్రభుత్వం తన ప్రత్యర్థులతోపాటు జడ్జీల, సినీ తారల ఫోన్లను కూడా ట్యాప్ చేసిందని, చివరకు బీఆర్ఎస్ నేతల ఫోన్లు కూడా ట్యాప్ కు గురయ్యాయని పేర్కొన్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి హెూదాలో బండి సంజయ్ ను ఈనెల 24న సిట్ విచారించడంతోపాటు ఆయన స్టేట్ మెంట్ ను రికార్డ్ చేసేందుకు సిద్ధమైంది. మరోవైపు బండి సంజయ్ సైతం తన వద్ద ఉన్న సమాచారాన్ని సిట్ ముందుంచాలని భావిస్తున్నారు.

## పునరుత్పాదక ఇంధనాలపై సహకారం

రేవంత్‌రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి బహిరంగ లేఖ రాశారు. తెలంగాణలోని అధిక సౌర విద్యుదుత్పత్తి సామర్థం గల జోన్‌లను గుర్తించి ఆయా ప్రాంతాల్లో సౌర విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు- చేయాలన్నారు. గ్రిడ్ స్టెబిలిటీ-, ఎనర్జీ రిలయబిలిటీలను మరింత పెంచేలా అత్యాధునిక బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్‌ను అభివృద్ధి చేయాలని చెప్పారు. పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుల ఏర్పాటుకు సాధ్యాసాధ్యాలు అధ్యయనం చేయాలని తెలిపారు. ప్రాజెక్టులకు భూసేకరణ, భూకేటాయింపు కోసం ప్రభుత్వ మద్దతు అవసరమని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి లేఖ రాశారు. కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ పరిధిలోని ప్రభుత్వ రంగ సంస్థలు ప్రతిపాదించిన పునరుత్పాదక ఇంధన కార్యక్రమాలపై తెలంగాణ ప్రభుత్వ సహకారం కోరుతూ లేఖ రాశారు. బొగ్గు మంత్రిత్వ శాఖ పరిధిలోని కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలు, ముఖ్యంగా కోల్ ఇండియా లిమిటెడ్, నేవేలీ లిగ్నయిట్ కార్పొరేషన్ ఇండియా లిమిటెడ్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతో భాగస్వామ్యం కుదుర్చుకుని, సౌర, పవన విద్యుత్ ఎ÷-లాంట్లు-, పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులు , బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్ వంటి కీలకమైన పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులను అమలు చేసేందుకు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఈ ప్రాజెక్టులు వచ్చే మూడేళ్లలో దాదాపు రూ.10 వేల కోట్ల పెట్టుబడులను ఆకర్షించనున్నాయన్నారు. తెలంగాణలోని అధిక సౌరవిద్యుదుత్పత్తి సామర్థం గల జోన్‌లను గుర్తించి ఆయా ప్రాంతాల్లో సౌర విద్యుత్ ప్లాంట్లను అభివృద్ధి చేయడం గురించి ప్రస్తావించారు. గ్రిడ్ స్టెబిలిటీ-, ఎనర్జీ రిలయబిలిటీలను మరింత పెంచేలా అత్యాధునిక బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ ను అభివృద్ధి చేయడం ముఖ్యమని అన్నారు. ఈ ప్రతిపాదనలు, ప్రాజెక్టులకు భూసేకరణ, భూకేటాయింపు కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మద్దతు అవసరమని కేంద్రమంత్రి లేఖలో పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టులు విజయవంతంగా అమలుకావడానికి రాష్ట్ర ప్రభుత్వం, సీపీఎస్‌యూల మధ్య నిర్మాణాత్మక భాగస్వామ్యం, సరైన సమన్వయం అత్యంత అవసరమని వెల్లడించారు. ఇందుకోసం ముఖ్యమంత్రి ప్రత్యేకమైన చొరవతీసుకోవాలని కోరుతున్నామన్నారు. పునరుత్పాదక విద్యుదుత్పత్తిలో తెలంగాణ సామర్థ్యాన్ని గుర్తిస్తూ రాష్ట్రంలో హరితాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సంపూర్ణమైన చిత్తశుద్ధితో సహకారం అందిస్తోందని చెప్పారు. ఇది రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. భారతదేశ సుస్థిర విద్యుత్ వ్యవస్థలో తెలంగాణ పాత్ర కీలకం కానున్న సందర్భంలో ఈ ప్రాజెక్టుల ప్రాధాన్యత మరింత పెరగనుందన్నారు. పర్యావరణ పరిరక్షణతో పాటు-గా ఆత్మనిర్భరతతో కూడిన భవిష్యత్‌ను ఏర్పర్చుకునేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య నిర్మాణాత్మక సహకారం అవసరమని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి లేఖలో పేర్కొన్నారు.

## ఉపాధిహామీలో దక్షిణాదిలో ఎపి ఆదర్శం



విషయాన్ని ఆయన తన ఎక్స్ వేదికగా పంచుకున్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ- సీఎం పవన్ కళ్యాణ్ నేతృత్వంలోని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామీణ అభివృద్ధిని ప్రధాన లక్ష్యంగా తీసుకొని ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పించాలనే సంకల్పంతో ముందుకెళ్తున్నాయని వెల్లడించారు. ఇక, ఉపాధి ద్వారా చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా అమలవుతుండటంతో, రాష్ట్రంలోని గ్రామాల రూపురేఖలు మారుతున్నాయని డిప్యూటీ- సీఎం పవన్ కళ్యాణ్ చెప్పుకొచ్చారు. అధికారుల పని తీరును ఎప్పటికప్పుడు సోషల్ ఆడిట్ ద్వారా సమీక్షిస్తూ, నాణ్యతా తనిఖీలు, పారదర్శకత, జవాబుదారీతనాన్ని పాటించడం వల్ల ఇతర రాష్ట్రాల అధికారులు కూడా ఆంధ్రప్రదేశ్ పని తీరును మెచ్చుకుంటు-న్నారని పవన్ కళ్యాణ్ ఎక్స్ వేదికగా రాసుకొచ్చారు.

## హుస్నాబాద్ లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా మారుస్తాం







చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టీల్ బ్యాంక్ ను గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రారంభించారు. అంతకు ముందు వన మహెూత్సవంలో భాగంగా మొక్కలు నాటి ,కోహెడ నుండి వేములవాడ ఆర్టీసీ బస్సును ప్రారంభించారు. పొన్నం సత్తయ్య చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా మార్చడానికి మంత్రి పొన్నం ప్రభాకర్ చేస్తున్న సేవలను గవర్నర్ కొనియాడారు. నియోజకవర్గంలో 276 మండల సమైక్య మహిళా సంఘాల ఆధ్వర్యంలో స్టీల్ బ్యాంక్ నిర్వహణ బాధ్యతలు అప్పగించారు. ఇక నుండి పెళ్ళిళ్ళు శుభకార్యాల్లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను తగ్గించేలా చర్యలు తీసుకోనున్నారు. స్టీల్ సామాగ్రి వాడకం తప్పనిసరి చేయనున్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రజల ఆరోగ్య శ్రేయస్సు దృశ్య ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా మార్చడానికి వారి తండ్రి పొన్నం సత్తయ్య చారిటబుల్ ట్రస్ట్ పేరిట గ్రామగ్రామాన స్టీల్ బ్యాంక్ ఏర్పాటు చేస్తున్నారు. ఈరోజు కోహెడ మండలానికి సంబంధించి 38 మహిళా సంఘాలకు స్టీల్ బ్యాంక్ అప్పగించారు. దీంతో పాటు మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు 28.95 కోట్ల రూపాయల చెక్కులను గవర్నర్ అందించారు. ఈ స్టీల్ బ్యాంక్ లో టిఫిన్ ప్లేట్స్, లంచ్ ప్లేట్స్, వాటర్ మరియు టీ గ్లాసులు, కప్స్, డిష్ లు, బకెట్లో చెంచాలు వంటలకు అవసరమైన గిన్నెలు అందుబాటులో ఉండనున్నాయి. మొత్తం 276 మహిళా సంఖ్య సంఘాలకు 500, 400 ,300 కిట్ల చొప్పున స్టీల్ బ్యాంకులో అందిస్తున్నారు. గ్రామాల్లో ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మించి ఇలాంటి రోగాల బారిన పడకుండా క్యాన్సర్ ను నిర్మూలించే విధంగా ఈ స్టీల్ బ్యాంకులు ఉపయోగించుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. ఇటీవల రాజ్ భవన్ లో బోజన సమయంలో ప్లాస్టిక్ రహిత కార్యక్రమం పై మోదుగ ఆకుల ప్లేట్స్ పై గవర్నర్ ఆలోచన విధానం తనకు బాగా నచ్చిందని మంత్రి పొన్నం ప్రభాకర్ కొనియాడారు. తాను ఎమ్మెల్యే గా గెలిచే నాటికి ఈ జిల్లా ఆదర్శంగా ఉండేలా అప్పటి అధికారులు స్టీల్ బ్యాంక్ పంపిణీ కార్యక్రమం చేపట్టారనీ మంత్రి పొన్నం ప్రభాకర్ గుర్తు చేశారు. తన ఎవరు అనారోగ్యం బారిన పడకుండా ఉండాలని స్టీల్ బ్యాంక్ పంపిణీ కార్యక్రమం చేపట్టినట్టు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఇప్పటికే నియోజకవర్గంలో 340 హెూటల్ లలో 3400 స్టీల్ గ్లాస్ లు పంపిణీ చేశామన్నారు. వారు ప్లాస్టిక్ వాడకుండా నెలకు దాదాపు 2000 రూపాయలు ఆదా చేస్తున్నారని అభినందించారు. నియోజకవర్గంలో ఏర్పాటు చేస్తున్న స్టీల్ బ్యాంకుల ద్వారా ఒకేసారి 74 వేల మంది అన్నం తినేలా రైస్ ప్లేట్స్ సప్లై చేస్తున్నామన్నారు. నియోజకవర్గం ప్లాస్టిక్ రహితంగా ఉండేలా అధికారులను భాగస్వామ్యం చేస్తూ ప్లాస్టిక్ నిషేధించేలా స్టీల్ బ్యాంక్ పంపిణీ కార్యక్రమం చేపట్టామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ప్లాస్టిక్ దూరం పెడితే మీరు అనారోగ్యాలను దూరం పెట్టినట్టే అని చెప్పారు. దేశానికి ఆదర్శంగా ఉండేలా హుస్నాబాద్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మాట్లాడుతూ మంత్రి పొన్నం ప్రభాకర్ తన తండ్రి జ్ఞాపకార్థం పొన్నం సత్తయ్య గౌడ్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో బర్తన్ బ్యాంకు ఏర్పాటు చేయడం పట్ల గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అభినందించారు. మానవ సేవ చేసే అవకాశాలు జీవితంలో అరుదుగా వస్తాయనీ దానిని ఉపయోగించుకోవాలని గవర్నర్ పేర్కొన్నారు. తనకి రాజ్ భవన్ లో పొన్నం ప్రభాకర్ భర్తన్ బ్యాంకు గురించి చెప్పినపుడు చాలా నచ్చిందన్నారు. మహాత్మా గాంధీ గారు చెప్పినట్లు, సంపూర్ణ స్వాతంత్ర్యం - గ్రామ స్వరాజ్యం వచ్చినప్పుడే వస్తుందనీ పేర్కొన్నారు. గ్రామాలు ఆరోగ్యంగా ఉంటేనే, మనం దేశం ఆరోగ్యంగా ఉంటుందనీ, నేటికి అత్యధిక జనాభా గ్రామీణ ప్రాంతాలలోనే నివసిస్తున్నారన్నారు. భర్తన్ బ్యాంక్ ప్రభావం ఆటోమొబైల్, ఐటీ విప్లవం కంటే కూడా గొప్పదనీ కొనియాడారు. ప్లాస్టిక్ ఉంటే, మన పరిసరాలు పచ్చదనంగా ఉండదని ,సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ అంటే కేవలం ఒక చిన్న గ్రూప్ కాదు, అధిక విప్లవమన్నారు. భారత దేశ మహిళా శక్తి విప్లవం SHG ఉద్యమం, మహిళా సాధికారత ఉద్యమం అన్నారు. మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ప్రజలు ప్లాస్టిక్ ను దూరం పెట్టేలా పర్యావరణం కాపాడుకునే విధంగా అవగాహన పెంచుకోవాలని మంత్రి కొండ సురేఖ సూచించారు. ప్లాస్టిక్ ను దూరం పెట్టేలా మంత్రి పొన్నం ప్రభాకర్ స్టీల్ బ్యాంక్ పంపిణీ కార్యక్రమం చేపట్టాడం గొప్ప విషయమన్నారు. ప్లాస్టిక్ ద్వారా కాన్సర్ తో పాటు ఇతర వ్యాధులు వచ్చే అవకాశం ఉందనీ దానిని మన జీవితంలో నుండి దూరం చేయాలని సూచించారు. కరోనా తరువాత ఆరోగ్యం మీద చాలా అవగాహన వచ్చిందనీ అందరూ ఆరోగ్య నియమాలు పాటించాలని తెలిపారు. నా బాద్ నియోజకవర్గంలో ఒకే సారి 70 వేల మంది తినేలా ఈరోజు స్టీల్ బ్యాంక్ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారనీ దీన్ని అందరూ ఆదర్శంగా తీసుకొని దేశం మొత్తం ప్లాస్టిక్ ను దూరం చేసే విధంగా కార్యక్రమాలు చేపట్టాలని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.ఽఈ కార్యక్రమంలో సేర్ఫ్ సీఈవో దివ్య దేవరాజన్, దానా కిషోర్ మూడు జిల్లాల కలెక్టర్లు హైమావతి ,స్నేహ శబరిష్, పమేలా సత్పతి , ఇతర అధికారులు పాల్గొన్నారు

## భారతదేశ క్లీన్ ఎనర్జీ భవిష్యత్తును నడిపించడంలో కేంద్ర రాష్ట్రాల పరస్పర సహకారం అవసరం..

శ్రీధర్ బాబు పాల్గొన్నారు. కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో భారతదేశ ఇంధన భద్రత, సహకార విధానాలపై చర్చ జరిగింది. దేశంలోని 22 రాష్ట్రాల నుంచి మంత్రులు హాజరై తమతమ అభిప్రాయాలను పంచుకున్నారు. తెలంగాణ ప్రభుత్వ తరపున హాజరైన మంత్రి శ్రీధర్ బాబు ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు. భారతదేశ క్లీన్ ఎనర్జీ భవిష్యత్తును నడిపించడంలో కేంద్ర-రాష్ట్రాల పరస్పర సహకారం అవసరాన్ని నొక్కి చెప్పారు. తెలంగాణ నాయకత్వాన్ని హైలైట్ చేస్తూ.. రాష్ట్ర క్లీన్, గ్రీన్ ఎనర్జీ పాలసీ 2025 కింద తీసుకున్న కీలకమైన చర్యలను వివరించారు. బయో ఇంధనాలు, కంప్రెస్డ్ బయోగ్యాస్ (సీబీజీ), సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ (సీజీడీ) నెట్‌వర్క్‌లపై దృష్టి సారించి.. ద్వితీయ శ్రేణి నగరాలకు విస్తరిస్తున్నట్టు చెప్పారు.

తెలంగాణ ప్రభుత్వం తరఫున శ్రీధర్ బాబు ప్రతిపాదనలు..

**1.నగర గ్యాస్ పంపిణీ నెట్‌వర్క్‌ల విస్తరణ:**

హైదరాబాద్ నగరమే కాకుండా.. ద్వితీయ శ్రేణి పట్టణాలలో సీజీడీ నెట్‌వర్క్‌లను వేగవంతం చేయాలి. రాష్ట్రవ్యాప్తంగా సమానమైన ఇంధన లభ్యతను పెంచాలని మంత్రి శ్రీధర్ బాబు అభిప్రాయపడ్డారు.

**2.బీజీఎల్‌లో మరిన్ని సీజీఎన్జీ స్టేషన్లు, పెట్టుబడులు:**

సీఎన్జీ స్టేషన్ల సంఖ్యను పెంచాలి. భాగ్యనగర్ గ్యాస్ లిమిటెడ్‌లో పెట్టుబడులను పెంచాలి. తద్వారా తెలంగాణలో పట్టణ, సెమీ-అర్బన్ పైప్డ్ గ్యాస్ మౌలిక సదుపాయాల విస్తరణకు వీలు కల్పించాలని శ్రీధర్ బాబు కేంద్రాన్ని కోరారు.

**3.ఎల్ఎన్జీ, సీఎన్జీ టెర్మినల్స్‌కు నిధులు..**

పెరుగుతున్న పారిశ్రామిక, దేశీయ అవసరాలను తీర్చడానికి తెలంగాణలో సీఎన్జీ, ఎల్ఎన్జీ టెర్మినల్స్‌ను స్థాపించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సహ-నిధుల వినియోగాన్ని మంత్రి ప్రతిపాదించారు.

**4.తెలంగాణ వ్యవసాయ వ్యర్థాల సామర్థ్యాన్ని పెంచుకోవడం..**

తెలంగాణలో గణనీయమైన వ్యవసాయ వ్యర్థాల ఉత్పత్తిని ఉదహరిస్తూ.. రాష్ట్రంలో కంప్రెస్డ్ బయోగ్యాస్ (సీబీజీ) ఉత్పత్తి ఉపయోగించని సామర్థ్యాన్ని ఆయన వివరించారు. కేంద్ర ప్రభుత్వం వీటిలో పెట్టుబడి పెట్టాలని శ్రీధర్ బాబు అభిప్రాయపడ్డారు.

**5.సీబీజీ, వ్యర్థాల నుంచి శక్తి సాంకేతికతలు,**

వ్యవసాయ సంపన్న ప్రాంతాలలో కొత్త సీబీజీ యూనిట్లను ఏర్పాటు చేయాలని అభిప్రాయపడ్డారు.

**6.సాటాట్, నేషనల్ గ్రీన్ హైడ్రోజన్ మిషన్ వంటి పథకాల కింద..**

క్లీన్ ఇంధన సాంకేతిక పరిజ్ఞానాలను పెంపొందించడానికి ఎంఎస్ఎంఈలు, పరిశ్రమలకు ప్రోత్సాహకాలను అందించాలని మంత్రి వ్యాఖ్యానించారు.

**7.తూర్పు-పశ్చిమ పైప్‌లైన్ సినర్జీ..**

తూర్పు-పశ్చిమ గ్యాస్ పైప్‌లైన్ వెంబడి.. తెలంగాణ వ్యూహాత్మక స్థానాన్ని మంత్రి శ్రీధర్ బాబు హైలైట్ చేశారు. తక్కువ ఖర్చుతో గ్యాస్ ఆధారిత ఇంధన పారిశ్రామిక వినియోగాన్ని పెంచడానికి మౌలిక సదుపాయాలను విస్తరించడంలో కేంద్రం నేతృత్వంలోని మరిన్ని పెట్టుబడులను ప్రతిపాదించారు.

**8.ఇంధన భద్రతపై దృష్టి..**

ఇంధన రంగంలో దేశంలో కీలక భాగస్వామిగా తెలంగాణ స్థిరమైన, సమగ్ర ఇంధన అభివృద్ధికి జాతీయ నమూనాగా మారడానికి రాష్ట్ర ప్రభుత్వం నిబద్ధతతో పని చేస్తోందని శ్రీధర్ బాబు పునరుద్ఘాటించారు.

'ప్రోయాక్టివ్ విధానాలు, డిజిటల్ మౌలిక సదుపాయాలు, పారిశ్రామిక సంసిద్ధతతో, భారతదేశం క్లీన్ ఎనర్జీ పరివర్తనకు నాయకత్వం వహించడానికి తెలంగాణ సిద్ధంగా ఉంది' అని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబుతో పాటు,పరిశ్రమల శాఖ డైరెక్టర్ నిఖిల్ చక్రవర్తి పాల్గొన్నారు..

## ప్రజల ప్రాణాలతో కల్తీకల్లు చెలగాటం

వస్తుంది. ఒక్కో చెట్టు నుంచి గరిష్ఠంగా 12 లీటర్ల కల్లు తయారవుతుంది. వాస్తవానికి డిసెంబరు నుంచి కల్లు తీయడం మొదలు పెడతారు. జనవరి, ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ నెలల్లో కల్లు ఉత్పత్తి బాగా ఉంటుంది. మే, జూన్ నెలల్లో కల్లు ఉత్పత్తి తగ్గుతుంది. ఆగస్టు, సెప్టెంబరు, అక్టోబరు, నవంబరు నెలల్లో కల్లు ఉత్పత్తి ఉండదు. ఆ నాలుగు నెలల్లో గీత కార్మికులు తాటి, ఈత చెట్లను ఎక్కరు. కానీ.. నగరంలోని కల్లు డిపోల్లో మాత్రం అన్ని సీజన్‌లలోనూ నిరంతరాయంగా కల్లు అమ్మకాలు జరుగుతున్నాయి. సీజన్ లేనప్పుడు.. కల్లు ఉత్పత్తి కాకున్నా.. విక్రయాలు ఎలా సాధ్యమనేది ఎక్సైజ్ అధికారులకు తెలిసినా చెప్పడం లేదు. ఇటీవల కూకట్‌పల్లి ఘటనతో కల్లు దుకాణాలపై మళ్లీ ప్రజల్లో ఆందోళన వస్తోంది. వీటిని ఎత్తేయాలని కోరుకుంటున్నారు. ప్రజల ప్రాణాలు తీస్తున్న కల్లు దుకాణాలను నగరాల నుంచి ఎత్తేయాలని అంటున్నారు. రాష్ట్రంలో 77.78 లక్షల ఈత, తాటి చెట్లు- ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. అత్యధిక చెట్లు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఉన్నాయి. ఉమ్మడి మెదక్ జిల్లా రెండో స్థానంలో ఉంది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అత్యధికంగా ఈత చెట్లు-న్నాయి. ఇక్కడ తాటిచెట్ల సంఖ్య తక్కువే. రాష్ట్రంలో 4,064 తాడి సహకార సంఘాలు ఉన్నాయి. వాటి పరిధిలో 4,697 కల్లు తయారీ కేంద్రాలున్నాయి. వీటిలో 1,95,391 మంది సభ్యులున్నారు. తాటిచెట్టు ఎక్కి కల్లు తీసి.. ఆ చెట్టుకిందనే విక్రయించుకోవడానికి ప్రభుత్వం ట్రీ ఫర్ ట్రేడ్‌లైసెన్స్‌లు ఇస్తుంది. ఇలాంటి లైసెన్స్‌లు పొందిన వాళ్లు రాష్ట్రంలో 29,272 మంది ఉండగా.. వాళ్లు 3,541 దుకాణాలను నడుపుతున్నారు. అధికారికంగా ఎక్సైజ్‌శాఖ ఈ లెక్కలు చెబుతున్నా.. అనుమతుల్లేని కల్లు దుకాణాలు అంతకు రెండింతలు ఉంటాయని అంచనా. రెండ్రోజులుగా జరుగుతున్న దాడుల్లోనూ హైదరాబాద్‌లో అనుమతి లేని కల్లు దుకాణాలు వెలుగులోకి వస్తున్నాయి. కల్తీకల్లు తయారీదారులు ఎక్సైజ్ సిబ్బందిని మామూళ్ల మత్తులో దింపుతున్నారు. దీంతో క్లోరల్ హైడ్రేడ్ మత్తులో కల్తీకల్లును తయారు చేసి ప్రజలను ముంచేస్తున్నారనే ఆరోపణలున్నాయి. గతంతో పోలిస్తే.. రాష్ట్ర వ్యాప్తంగా తాటి చెట్టు ఎక్కి.. కల్లు గీసే గీత కార్మికులు తగ్గిపోతున్నారు. 2023-24లో గీత కార్మికులకు 53 లక్షల తాటి, ఈత చెట్లు కేటాయించగా.. 2024-25లో కేటాయింపుల సంఖ్య 50 లక్షలకు పడిపోయింది. అంటే.. నిజాయితీగా కల్లు విక్రయించే వాళ్లకు పెద్దగా లాభాలు లేకపోవడంతో గీతకార్మికులు ప్రత్యామ్నాయాల వైపు దృష్టిసారిస్తున్నారు. కానీ, చెట్లే లేని చోట విచ్చలవిడిగా కల్లు కాంపౌండ్లు కొనసాగుతూ.. రూ.కోట్లలో వ్యాపారం సాగుతుండడాన్ని బట్టి.. కల్తీకల్లు ఏ స్థాయిలో విజృంభిస్తోందో అర్థం చేసుకోవచ్చు. అందుకు హైదరాబాద్ కల్లు దుకాణలే నిదర్శనం. వీటిని ఎత్తేస్తే తప్ప ప్రజల ప్రాణాలకు భరోసా లేదు.

## బిఆర్ఎస్ హయాంలో వేల ఫోన్ల ట్యాపింగ్

**- సిట్ ముందు వాంజ్మూలం ఇచ్చిన తీన్మార్ మల్లన**

**హైదరాబాద్,జూలై17( వెలుతురు):**

బీఆర్ఎస్ పాలనలో వేల ఫోన్లు ట్యాప్ చేసి ప్రజాస్వామ్యాన్ని కేసీఆర్ ఖూనీ చేసిందని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న విమర్శించారు. గురువారం ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణకు ఆయన హాజరయ్యారు. ఈ కేసులో సాక్షిగా తీన్మార్ మల్లన్న స్టేట్‌మెంట్‌ను సిట్ అధికారులు రికార్డ్ చేశారు. విచారణ అనంతరం మల్లన్న మీడియాతో మాట్లాడుతూ.. మావోయిస్టు సానుభూతిపరులనే ఆరోపణలతో మా ఫోన్లు ట్యాపింగ్ చేశారన్నారు. బీఆర్ఎస్ హయాంలో తన రెండు ఫోన్లు ట్యాపింగ్ అయ్యాయని తెలిపారు. అప్పటి ప్రభుత్వ నిర్ణయాలకు వ్యతిరేకంగా, ప్రజల అభీష్టానికి మద్దతుగా పోరాడుతున్నాననే నా ఫోన్ ట్యాప్ చేశారన్నారు. నాతో పాటు నా అనుచరుల ఫోన్లు కూడా ట్యాప్ చేశారని.. మా కదలికలు తెలుసుకోవడానికి ట్యాపింగ్‌కు పాల్పడ్డారని పేర్కొన్నారు. ప్రజల ఫోన్లు ట్యాప్ చేయాల్సిన అవసరం అప్పటి ప్రభుత్వానికి ఏమి వచ్చిందని ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ తీవ్రమైన నేరమని.. ట్యాపింగ్‌కి పాల్పడిన వారందరినీ కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ట్యాపింగ్ విషయంలో నా అభిప్రాయాన్ని సిట్ అధికారులకు చెప్పానని.. అవసరమైతే మళ్ళీ పిలుస్తామని అధికారులు చెప్పారని తెలిపారు.

## నర్స్ నిమిష ప్రియ కేసు సున్నితాంశం

ప్రయత్నాలు చేస్తోందని, ఆమెను రక్షించే అవకాశాలను పరిశీలిస్తున్నామని, అయితే ఇది సున్నితమైన అంశమని తాజాగా విదేశాంగశాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ స్పందించారు. ఈ కేసులో అన్ని రకాలుగా సాధ్యమైన సహకారాన్ని ప్రభుత్వం అందిస్తోంది. ఆమె కుటుంబం కోసం ఒక న్యాయవాదిని నియమించాం. కేసు పురోగతి వంటి వివరాలు తెలుసుకునేందుకు దౌత్యపరంగా సహకరిస్తున్నాం. అలాగే ఈ సమస్యను పరిష్కారం చూపేలా స్థానిక అధికారులు, కుటుంబ సభ్యులతో తరచూ సంప్రదింపులు చేస్తున్నాం అని జైస్వాల్ వెల్లడించారు. ఈ ప్రయత్నాల ఫలితంగా ఇటీవల మరణశిక్ష వాయిదాపడిన అంశాన్ని ప్రస్తావించారు. ఇక కేసు విషయమై కొన్ని మిత్రదేశాలతో టచ్‌లో ఉన్నామని చెప్పారు. యెమెన్ జాతీయుడి హత్యకేసులో నిమిషకు మరణశిక్ష పడిన సంగతి తెలిసిందే. అది జులై 16న అమలు కావాల్సిఉండగా.. భారత ప్రభుత్వ ప్రయత్నాలతో తాత్కాలికంగా వాయిదాపడింది. నిమిష, బాధిత కుటుంబాలు పరస్పర అంగీకారానికి వచ్చి కేసును పరిష్కరించు కునేందుకు మరింత సమయం ఇవ్వాలని గత కొన్ని రోజులుగా యెమెన్ ప్రభుత్వాన్ని భారత్ కోరుతోంది. ఈ విషయంలో స్థానిక జైలు అధికారులు, ప్రాసిక్యూటర్‌తో నిరంతరం జరిపిన సంప్రదింపులు ఫలించాయని ఇటీవల మన ప్రభుత్వం వెల్లడించిన సంగతి తెలిసిందే. ఇదిలాఉంటే.. బాధిత కుటుంబానికి ఒక మిలియన్ డాలర్ల (దాదాపు రూ.8.6కో) క్షమాధనాన్ని ఇచ్చేందుకు నిమిష ప్రియ కుటుంబం సిద్ధమైంది. ఇందుకు వారు అంగీకరిస్తే.. నిమిష ప్రియకు మరణశిక్ష తప్పే అవకాశం ఉంది. ఈ క్షమాధనాన్ని తీసుకునేలా బాధిత కుటుంబాన్ని ఒప్పించేందుకు మత గురువు కాంతాపురం ఏపీ అబూబకర్ ముస్లియార్ సంప్రదింపులు జరుపుతున్నారు. మరోపక్క.. మృతుడు తలాల్ అదిబ్ మెహది కుటుంబం మాత్రం ఆమెకు శిక్ష పడాల్సిందేనని పట్టు-బడుతోంది. మధ్యవర్తిత్వం, సయోధ్య కోసం ప్రస్తుతం జరుగుతోన్న ప్రయత్నాలు కొత్తవేమీ కావు. మాకు ఎలాంటి ఆశ్చర్యాన్ని కలిగించడం లేదు. డబ్బుతో మనిషి ప్రాణానికి వెలకట్టలేం. మాకు న్యాయం దక్కాల్సిందేననని అర్థం వచ్చేలా పోస్టులో మెహది సోదరుడు స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆ చర్చలు ఎలాంటి ఫలితాన్ని ఇస్తాయోనన్న ఉత్కంఠ నెలకొంది.

వెలుతురు

# సైకిల్ పంపిణీ ఆలోచనకు కారణమిదే...






**హుజూరాబాద్ వెలుతురు జూలై 17:**
ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థినీ, విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేయాలనే ఆలోచనకు కారణం ప్రజా సంగ్రామ యాత్రేనని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. ప్రజా సంగ్రామ యాత్రలో కాళ్లకు చెప్పులు కూడా లేకుండా ఎంతో మంది పిల్లలు ఎండలో నడుస్తూ ప్రభుత్వ పాఠశాలలకు వెళుతున్న బాధాకరమైన దృశ్యాలను కళ్లారా చూశానని చెప్పారు. దీనిని దృష్టిలో ఉంచుకునే కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి చదువుకునే విద్యార్థులందరికీ ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. గురువారం రోజున హుజూరాబాద్ ప్రభుత్వ హైస్కూల్ గ్రౌండ్ లో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే టెన్త్ విద్యార్థినీ, విద్యార్థులకు కేంద్ర మంత్రి బండి సంజయ్ తన చేతుల మీదుగా

- ప్రజాసంగ్రామ యాత్రలో పేదల కన్నీళ్లను చూసిన
- విద్యార్థుల మొట్ట మొదటి ఆస్తి
- తొలి ఆస్తిని నేను మీకు అందజేస్తున్నా
- సద్వినియోగం చేసుకుని బాగా చదువుకోండి
- అంబేద్కర్, మోదీ స్ఫూర్తిగా రాణించండి
- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యలు
- హుజూరాబాద్ లో టెన్త్ విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేసిన కేంద్ర మంత్రి
- సైకిళ్లు అందుకున్న విద్యార్థుల్లో అవధుల్లేని ఆనందం
- బండి సంజయ్ ప్రసంగిస్తున్నంత సేపు విజిల్స్, నినాదాలతో కేరింతలు కొట్టిన విద్యార్థులు







సైకిళ్లను అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి నిర్వహించిన సైకిల్ ర్యాలీలో బండి సంజయ్ పాల్గొని కాసేపు సైకిల్ తొక్కారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి బండి సంజయ్ తోపాటు జిల్లా అదనపు కలెక్టర్ తోపాటు విద్యాశాఖ అధికారులు, బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతున్నంతసేపు సైకిళ్లు అందుకున్న బాలబాలికల ఆనందానికి అవధుల్లేవు. విజిల్స్, చప్పట్లు కొడుతూ నినాదాలు చేస్తూ తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బండి సంజయ్ చేసిన ప్రసంగంలో ఏమన్నారంటే...

విద్యార్థుల మొట్ట మొదటి ఇష్టమై ఆస్తి సైకిల్. ఆ ఆస్తిని నేను మీకు అందజేస్తున్నా. ఇది ప్రియతమ ప్రధాని నరేంద్రమోదీ ఇస్తున్న గిఫ్ట్. సక్రమంగా వినియోగించుకోండి. ఓట్లేసి గెలిపించిన ప్రజల కోసం గొప్ప కార్యాన్ని చేయాలని ప్రధాని మోదీ పదేపదే స్ఫూర్తిదాయకమైన సందేశం ఇస్తుంటారు. అందులో భాగంగానే ఈరోజు 'మోదీ గిఫ్ట్' పేరుతో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలోని ప్రభుత్వ స్కూళ్లలో టెన్త్ చదివే విద్యార్థులందరికీ ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేస్తున్నాం. ఇప్పటికే కరీంనగర్, సిరిసిల్లలో సైకిళ్లను పంపిణీ చేశాం. ఈరోజు హుజూరాబాద్ లో పంపిణీ చేస్తున్నం. ఈ మూడు ప్రాంతాల్లో ప్రతి ఒక్క విద్యార్థికి సైకిల్ అందిన తరువాతే ఇతర నియోజకవర్గాల్లో పంపిణీ చేస్తాం. దాదాదాపు 20 వేలకుపైగా సైకిళ్లను పంపిణీ చేస్తున్నాం. ఇది నా సొంత ఆస్తి కాదు. ప్రభుత్వ నిధులు కాదు. కొన్ని సంస్థలు, దయార్థ్ర హృదయులు ఇచ్చిన సీఎస్సార్ ఫండ్ తో ఈ సైకిళ్లను కొనుగోలు చేసి పేద విద్యార్థులకు పంపిణీ చేస్తున్నా.

### సైకిల్ ఇవ్వాలనే ఆలోచన ఎందుకు వచ్చిందంటే....

నేను పేదరికం నుండి వచ్చిన. నాకు చిన్నప్పుడు సైకిల్ తొక్కాలనే కోరిక ఉండేది కాదు. కొనే స్థోమత లేకుండే. మా నాన్న పదేపదే అడిగితే 15 పైసలు ఇచ్చేవారు. ఆ పైసలతో గంట సేపు కిరాయికి సైకిల్ తీసుకుని తొక్కేవాడిని.

నేను ప్రజా సంగ్రామ యాత్ర చేస్తున్న సమయంలో 1650 కి.మీల దూరం పాదయాత్ర చేసిన. పాలమూరులో యాత్ర చేస్తున్న సమయంలో ఓ ఊరికి వెళ్లి కూలీలను కలిసిన. ఆ పక్కనే ఉన్న గుడిసెను చూపి ఇది కూలిపోయే గుడిసె. ఆ ఇంట్లో ముసలమ్మ, ఓ మానసిక వికలాంగుడైన బాలుడు ఉన్నాడు. స్కూల్ కు వెళ్లడం లేదని అతనిని పిచ్చోడిగా ముద్ర వేశారు. కానీ ఆ బాబును చూస్తే చాలా యాక్టివ్ గా కన్పించిండు. అతనిని పిలిచి నువ్వు స్కూల్ కు పోవాలంటే ఏం చేయాలి? నీ ఫ్రెండ్స్ ఎవరు? అని అడిగిన. అప్పుడు సార్... నా ఫ్రెండ్స్ అందరి దగ్గర సైకిళ్లున్నాయి. నేను సైకిల్ తొక్కాలని వెళితే దగ్గరకు రానీయడం లేదు. అందుకే నాకు స్కూల్ కు వెళ్లాలన్పించడం లేదు. అని అంటే సైకిల్ ఇప్పిస్తే స్కూల్ కు వెళతావా? అని అడిగితే ఎగిరి గంతేసి వెళతానని చెప్పారు. నేను వెంటనే సైకిల్ షాపుకు తీసుకుని సైకిల్ ఇప్పించా. అప్పటి నుండి ఆ అబ్బాయి రెగ్యులర్ గా స్కూల్ కు వెళుతున్నాడు. నా పాదయాత్రలో వేలాది మంది పిల్లలకు చెప్పులు కూడా లేకుండా ఎండలో తిరిగిన దృశ్యాలు కన్పించినయ్. కొన్ని వేల మందికి చెప్పులు కొనించిన. ఇయాళ నేను ఎంపీగా గెలిచానంటే 50 శాతం పిల్లలే కారణం. వాళ్లే నాకు ఓట్లేయించి గెలిపించారు.

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులు స్కూల్ కు వెళ్లాలంటే ఇంటి నుండి చాలా దూరం నడిచి వెళుతున్నారు. ఆటోలు, బస్సుల్లో వెళదామంటే పైసలుండవు. సొంతంగా బండి కొనే స్థోమత ఉండదు. ముఖ్యంగా టెన్త్ క్లాస్ పిల్లలకు స్పెషల్ క్లాస్ లు ఉంటాయి. దీంతో చాలా ఇబ్బంది పడుతున్న విషయాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ సైకిళ్ల పంపిణీని చేపట్టినం. ఈ సైకిళ్ల పంపిణీ సక్సెస్ ఫుల్ గా జరుగుతోంది. దేశవ్యాప్తంగా సానుకూల చర్చ జరుగుతోంది.

విద్యపట్ల మోదీ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని వివరించాలి. యూపీఏ హయాంలో (2014 15 బడ్జెట్‌లో) విద్యా రంగానికి కేంద్రం 68 వేల 728 కోట్లు మాత్రమే కేటాయిస్తే... ఈ ఒక్క ఏడాదే(2025 26) 1 లక్షా 28 వేల 650 కోట్ల రూపాయలు కేటాయించింది. మోదీ 11 ఏళ్ల పాలనలో ఒక్క విద్యా రంగానికే దాదాపు 8 లక్షల కోట్ల రూపాయలకుపైగా ఖర్చు చేశారు. మోదీ ప్రభుత్వం వచ్చాక విద్యా రంగంలో వచ్చిన మార్పులను ఒక్కసారి గమనించండి. భేటీ బచావో భేటీ పడావో, సమగ్ర శిక్షా అభియాన్ సహా



కేంద్రం విద్య కోసం అమలు చేస్తున్న కార్యక్రమాలను, నవోదయ, ఏకలవ్య, సైనిక్ స్కూళ్లను ఏర్పాటు చేస్తున్నారు. మీరంతా కష్టపడి తలదించుకుని చదవండి. తల ఎత్తుకునేలా ఉన్నత స్థానానికి చేరుకోండి. పట్టుదల, క్రమశిక్షణ, లక్ష్యం ఉంటేనే సక్సెస్ అవుతారనే విషయాన్ని గుర్తుంచుకోండి. దీనికి బాబాసాహెబ్ అంబేద్కరే పెద్ద ఉదాహరణ. తినడానికి తిండిలేక పేదరికంలో ఉంటూ అంటరానివాడి అని హేళన చేసినా పట్టించుకోలే. అన్నీ దిగమింగుకుంటూ ఉన్నత చదువులు చదివి గొప్ప రాజ్యాంగాన్ని అందించి ఈ దేశ తలరాతనే మార్చేశారు. నరేంద్రమోదీ కూడా అంతే. పేదరికం నుండి వచ్చి చాయ్ అమ్ముకుంటూ ఎదిగిన నాయకుడు. ఈరోజు ప్రధాని అయ్యాక భారత్ ను ప్రపంచంలోనే నెంబర్ వన్ గా తీర్చిదిద్దేందుకు క్రుషి చేస్తున్నారు. త్వరలోనే ప్రభుత్వ పాఠశాలల్లో ఎల్ కేజీ నుండి 6వ తరగతి వరకు 'మోదీ కిట్స్' ను పంపిణీ చేస్తాం. ఒక స్కూల్ బ్యాగ్ తోపాటు వాటర్ బాటిల్, పెన్ను, పెన్సిళ్లు, నోట్ పుస్తకాలు, రబ్బర్ ను 'మోదీ కిట్స్' పేరుతో అందిస్తా. తప్పనిసరిగా వినియోగించుకుని బాగా చదువుకుని రాణించాలని విద్యార్థులను కోరుతున్నా.

## కేసీఆర్ చేసిన లుచ్చా పనుల ఫలితమే ఈ లవ్ లెటర్

- బండి సంజయ్



**కరీంనగర్ వెలుతురు జూలై 17:**
బీఆర్ఎస్ పాలనలో నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన లుచ్చా పనుల ఫలితంగానే ఈరోజు ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో పోలీసుల నుండి ఈ లవ్ లెటర్ (నోటీసులు) అందుకోవాల్సి వచ్చింది. నాతోపాటు నా కుటుంబ సభ్యుల, వ్యక్తిగత సిబ్బంది ఫోన్లను కూడా ట్యాప్ చేసిన నీచుడు కేసీఆర్. భార్యాభర్తలు పడక గదిలో మాట్లాడుకునే మాటలను కూడా ట్యాప్ చేసి ఎంతో మంది జీవితాలను నాశనం చేసిన దుర్మార్గ కుటుంబం కేసీఆర్ దే. సిట్ పోలీసుల విచారణకు పూర్తిగా సహకరిస్తా. నాకు తెలిసిన, నా దగ్గరున్న సమాచారాన్ని పోలీసులకు అందజేస్తా.

## దేశవ్యాప్త సంపూర్ణ ఆర్థిక సమ్మిళితత్వ కార్యక్రమంలో విశేష పురోగతి

- జూలై 1 నుంచి దేశవ్యాప్తంగా వివిధ జిల్లాల్లో మొత్తం 43,447 శిబిరాలు
- కొత్తగా 1.4 లక్షల పీఎం జన్ ధన్ యోజన ఖాతాలు, మూడు జన సురక్ష పథకాల కింద 5.4 లక్షలకు పైగా నమోదులు



**పిఐబీ ఢిల్లీ వెలుతురు 17 జూలై 2025:**
ప్రధానమంత్రి జన్ ధన్ యోజన (పీఎంజేడీవై), ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన (పీఎంజేజేబీవై), ప్రధానమంత్రి సురక్షా బీమా యోజన (పీఎంఎస్‌బీవై), అటల్ పెన్షన్ యోజన (ఏపీవై) వంటి ప్రతిష్ఠాత్మక పథకాలను మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లాలన్న సంకల్పంతో.. ఆర్థిక మంత్రిత్వ శాఖ పరిధిలోని ఆర్థిక సేవల విభాగం (డీఎఫ్ఎస్) దేశవ్యాప్త కార్యక్రమాన్ని చేపట్టింది. జూలై 1 నుంచి సెప్టెంబర్ 30 వరకు మూడు నెలల పాటు అన్ని గ్రామ పంచాయతీలు, పట్టణ స్థానిక సంస్థల్లోనూ సమగ్రంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ విప్లవాత్మక పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రజలందరికీ అందేలా చూడడం దీని లక్ష్యం. జూలై 1న కార్యక్రమం ప్రారంభించినప్పటి నుంచి రెండు వారాల్లో వివిధ జిల్లాల్లో మొత్తం 43,447 శిబిరాలు నిర్వహించి, కీలక పథకాల కింద లబ్ధిదారులను నమోదు చేయడంతోపాటు ఆర్థిక అంశాల్లో అవగాహన కల్పించారు. ఇప్పటివరకు 31,305 శిబిరాలకు సంబంధించి పురోగతిని పేర్కొంటూ నివేదికలు రూపొందించారు.

# సెమీ కండక్టర్ ప్రాజెక్టులకు ఆమోదం తెలపండి....

- నూతన రైలు మార్గాలు మంజూరు చేయండి..
- కాజీపేట రైల్వే డివిజన్ ఏర్పాటు చేయండి...
- కేంద్ర ఐటీ, రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు సీఎం ఎ.రేవంత్ రెడ్డి విజ్ఞప్తి



**ఢిల్లీ వెలుతురు జూలై 17:**
తెలంగాణలో సెమీకండక్టర్ ప్రాజెక్టులకు త్వరగా ఆమోదం తెలపాలని కేంద్ర ఐటీ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, నూతన ఆవిష్కరణలకు అనుకూలమైన వాతావరణం, ప్రపంచ స్థాయి పరిశోధన, అభివృద్ధి కేంద్రాల తెలంగాణలో ఉన్నందున ప్రతిపాదిత అడ్వాన్స్‌డ్ సిస్టమ్ ఇన్ ప్యాకేజీ టెక్నాలజీస్ (%కూూఖ్రూ%) ప్రాజెక్ట్, మైక్రో %యాజుణ% డిస్ప్లే ఫ్యాబ్ ప్రాజెక్ట్ క్రిస్టల్ మ్యాట్రిక్స్ కు ఆమోదం తెలపాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. కేంద్ర ఐటీ, రైల్వే శాఖ మంత్రి



అశ్వినీ వైష్ణవ్‌తో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు, రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రైల్ భవన్‌లో గురువారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా ముచ్చెర్లలో హైటెక్ ఎలక్ట్రానిక్స్ పార్క్ ఏర్పాటుకు %జువీజ% 2.0 పథకం కింద తెలంగాణ వినతిని కేంద్ర మంత్రి దృష్టికి సీఎం తీసుకెళ్లారు. రీజినల్ రింగు రోడ్డు సమీపంలో నూతన ఎలక్ట్రానిక్ మాన్యుఫ్యాక్చరింగ్ పార్క్‌ను ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి విజ్ఞప్తులకు కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారు.

### రీజినల్ రింగ్ రైలు.. డ్రైపోర్ట్-బందరు ఓడ రేవు అనుసంధాన మార్గాలు

తెలంగాణలో రైల్వే అనుసంధానత పెంపు కోసం నూతన ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వాలని రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ రీజినల్ రింగు రోడ్డుకు సమాంతరంగా రీజినల్ రింగ్ రైలు ప్రాజెక్టును ప్రతిపాదించామని... ఇందుకు రైల్వే బోర్డు ఇప్పటికే ఫైనల్ లొకేషన్ సర్వేకు అనుమతి ఇచ్చిందని సీఎం తెలిపారు. రూ.8 వేల కోట్ల విలువైన ఈ రీజినల్ రింగ్ రైలు ప్రాజెక్ట్ కు త్వరగా అనుమతులు ఇవ్వాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. రీజినల్ రింగ్ రైలుతో గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య అనుసంధానత పెరగడంతో పాటు హైదరాబాద్ నగరంలోని ప్రధాన స్టేషన్లలో ట్రాఫిక్ రద్దీ తగ్గుతుందని కేంద్ర మంత్రికి సీఎం వివరించారు. రీజినల్ రింగు రైలు ప్రాజెక్టుతో గ్రామీణ పేదరికం తగ్గడంతో పాటు పట్టణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని సీఎం తెలిపారు. హైదరాబాద్ డ్రైపోర్ట్ నుంచి బందరు ఓడ రేవుకు అనుసంధానంగా రైలుమార్గం మంజూరు చేయాలని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను సీఎం రేవంత్ రెడ్డి కోరారు. ఔషధాలు, ఎలక్ట్రానిక్ పరికరాలు, ఫుడ్ ప్రాసెసింగ్ ఉత్పత్తుల ఎగుమతులకు ఈ మార్గం దోహదపడుతుందని సీఎం కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. తెలంగాణ రాష్ట్రంలో రైల్వే ఆపరేషన్స్ ను మరింత సమర్థంగా నిర్వహించేందుకు కాజీపేట రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రి సీఎం అశ్వినీ వైష్ణవ్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ప్రయాణికులకు భద్రత, వేగవంతమైన సేవలు అందించేందుకు కాజీపేట రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. తెలంగాణలో వివిధ ప్రాంతాల అనుసంధానత, పారిశ్రామిక, వ్యవసాయక ఎగుమతులు, దిగుమతుల కోసం వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి నూతన రైలు మార్గాలు మంజూరు చేయాలని రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఇందులో భాగంగా వికారాబాద్-కృష్ణా (122 కి.మీ.- అంచనా వ్యయం రూ.2,677 కోట్లు, కల్వకుర్తి-మాచర్ల (100 కి.మీ.-అంచనా వ్యయం రూ.2 వేల కోట్లు, డోర్నకల్-గద్వాల (296 కి.మీ.-అంచనా వ్యయం రూ.6,512 కోట్లు), డోర్నకల్-మిర్యాలగూడ (97 కి.మీ.-అంచనా వ్యయం 2,184 కోట్లు) మార్గాలను వంద శాతం రైల్వే శాఖ వ్యయంతో మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. సమావేశంలో ఎంపీలు పోరిక బలరాం నాయక్, చామల కిరణ్ కుమార్ రెడ్డి, కుందూరు రఘువీర్ రెడ్డి, రామసహాయం రఘురాంరెడ్డి, సురేశ్ షెట్కార్, రాష్ట్ర పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సంజయ్ కుమార్, ఆర్ అండ్ బీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, కేంద్ర ప్రభుత్వ పథకాల సమన్వయ కార్యదర్శి డాక్టర్ గౌరవ్ ఉప్పల్ తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యాక్షన్‌తో సర్వస్వం కోల్పోయిన కుటుంబం

**(మొదటి పేజీ తరువాయి..)**
బలి అయ్యింది. ప్రత్యర్థుల చేతుల్లో బోయ నరసింహులు సహా ముగ్గురు కిరాతకంగా హత్యకు గురయ్యారు. ఈ క్రమంలో బోయ నరసింహులు కుటుంబాన్ని మంత్రి లోకేష్.. ఉండవల్లి నివాసానికి పిలుపించుకుని మాట్లాడారు. కుటుంబానికి అండగా ఉంటానని, అన్ని విధాలుగా ఆదుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. రాయలసీమలో ఫ్యాక్షన్ బారిన పడి నష్టపోయిన కుటు-ంబాలను ఉండవల్లి నివాసానికి పిలుపించుకుని మాట్లాడారు మంత్రి. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లా ధర్మవరం నియోజకవర్గం కామిరెడ్డిపల్లికి చెందిన దాసరి నరసింహులు టీ-డీపీలో మొదటి నుంచి క్రియాశీలకంగా పనిచేస్తున్నారు. దీంతో ప్రత్యర్థులు దారి కాచి 2011లో ద్విచక్రవాహనంపై వెళ్తున్న బోయ నరసింహులు సహా అతని కుమారుడు, కుమార్తెను దారుణంగా హత్య చేయడం సంచలనం సృష్టించింది. ఫ్యాక్షన్ బారిన పడి బోయ నరసింహులు కుటుంబం ఎంతో నష్టపోయింది. అప్పట్లో పార్టీ అధినేత చంద్రబాబు ఆ కుటు-ంబానికి అండగా నిలిచారు. ఇప్పుడు మృతుడి కుటు-ంబ సభ్యులను మంత్రి లోకేష్ ఉండవల్లి



నివాసానికి ఆహ్వానించారు. అన్ని విధాల అండగా ఉంటానని హామీ ఇచ్చారు. నాటి ఫ్యాక్షన్ హత్యా ఘటనలో రెండు నిలల చిన్నారి మృత్యుంజయుడిగా బయటపడ్డాడు. సదరు బాలుడిని మంత్రి ఆప్యాయంగా పలకరించారు. బాలుడి చదువు వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాగా చదువుకుని ఉన్నతస్థాయికి వెళ్లాలని, తాను కుటు-ంబానికి అన్ని విధాల అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఉండవల్లి నివాసానికి పిలుపించుకుని తమ యోగక్షేమాలు వాకబు చేయడం పట్ల మంత్రి నారా లోకేష్‌కు బోయ నరసింహులు కుటు-ంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# సంపాదకీయం..

# హద్దుమీరుతున్న నేతల రాజకీయ భాష !


రాజకీయ నాయకుల విమర్శల్లో భాష హద్దు దాటుతోంది. హుందాగా ఉండాల్సిన వారు బజారు భాష మాట్లాడుతున్నారు. విమర్శల కోసం ఏదిపడితే అది మాట్లాడుతున్నారు. ముఖ్యంగా పదేళ్లు అధికారం వెలగబెట్టిన బిఆర్ఎస్ నేతలు, ఐదేళ్లు అధికారం వెలగబెట్టిన వైకాపా నేతలు ఇష్టానుసారంగా విమర్శలు చేస్తున్నారు. పత్రికలు, ఛానళ్లు కూడా వీటిని యదాతథంగా ప్రసారం చేస్తున్నాయి. నాయకుల విమర్శలు చేసే సమయంలో మాట్లాడే భాషపై ఆంక్షలు విధించాలి. లేకుంటే రానురాను అది పరిధి దాటి పోగలదు. మంత్రులుగా చేసిన వారు, ముఖ్యమంత్రులుగా చేసిన వారు సైతం భాషను పరిధి దాటి వినియోగిస్తు న్నారు. సన్నాసి, లుచ్ఛా లఫంగా, ఏం పీకుతావ్, రఫారఫా,సిగ్గులేదు... ఇలా అనేక రకాల పదాలు వాడుతున్నారు. కావాలనే అన్ని పదాలను ఇక్కడ ప్రస్తావించడం లేదు. తెలంగాణలో దాదాపు పదేళ్లు పాలన చేసిన కెసిఆర్ తెలంగాణ ఉద్యమంలో భాషను సాధనంగా చేసుకున్నారు. అధికారంలోకి వచ్చిన తరవాత మార్పు కనిపించింది. మధ్యలో కొంతకాలం మళ్లీ ఎదురుదాడి చేసే సమయంలో దుర్భాషను వాడారు. ఇప్పుడు బిఆర్ఎస్ నేతలు కెటిఆర్, హరీష్ రావులతో పాటు ఇతర నేతలు కూడా హద్దుమీరి మాట్లాడుతున్నారు. ఓ రకంగా చెప్పాలంటే కాంగ్రెస్ నేతలే కొంత సంయమనం పాటిస్తున్నారు. ఎపిలో జగన్ ఆయన అనుచరులు కూడా ఇలాగే తెగించారు. ఇలాంటి భాష మాట్లాడితే ప్రజలు మెచ్చి అధికారం కట్టబెడతారని వారు భావిస్తున్నట్లుగా ఉంది. తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తర్వాత కల్వకుంట్ల కుటుంబ సభ్యులంతా అధికారం అనుభవించారు. వారి చుట్టాలు, పక్కాలు, కులమైతే చాలన్నట్లుగా పదవులను చేపట్టారు. సంతోష్‌తో పాటు సమీప బంధువులు కూడా మంత్రి పదవుల నుంచి ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అనేక ఉన్నతస్థాయి నామినేటెడ్ పదవులు పొందారు. ఉద్యమం చేసి ప్రాణత్యాగాలు చేసిన 1400 మంది కుటుంబాలను, ఇతరులను ఉద్యమ నాయకుడు కెసిఆర్ గడ్డిపరకల్లా తీసి అవతల పడేశారు. ప్రొఫెసర్ కోదండరామ్ లాంటి వారిని కూడా మర్చిపోయారు. జర్నలిస్టులను గంజిలో ఈగల్లాగా విసిరి పడేశారు. ఇప్పుడు అధికారం పోయేసరికి వారికి పిచ్చెక్కినట్లుగా ఉంది. అందుకే ఏడాదిన్నరకే నిత్యం రంకెలు వేస్తున్నారు. కాంగ్రెస్ మొత్తం ఏదో తప్పిదం చేసిందన్న భావనలో ఉచ్చనీచాలు మరచి విమర్శలు చేస్తున్నారు. ముఖ్యంగా కెటిఆర్ వాడుతున్న భాష జుగప్సాకరంగా ఉంది. ప్రత్యేక తెలంగాణ ఆవిర్భవించా క అధికారం చేబూనిన కల్వకుంట్ల కుటుంబం అసలు ప్రజలను మనుషులగా చూడలేదు. తెలంగాణను  తమ సొంత జాగీరుగా భావించారు. ఆడిందే ఆటగా పాలన సాగించారు. అధికారంలో ఉండి లక్షలాది మంది ఉద్యమకారుల త్యాగాలను, ఆశయాలను తుంగలో తొక్కారు. అధికారాన్ని అడ్డంపెట్టుకుని తమ సామాజిక వర్గపు వారి సంక్షేమానికే ప్రాధాన్యం ఇచ్చారు. పోలీసులు,ఇతర అవినీతి అధికారుల అండదండలతో ప్రజాధనాన్ని, హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న వేలాది ఎకరాల భూములను కుటుంబ సభ్యులు, సమీప బంధువులు, కుటుంబానికి వత్తాసు పలికిన నాయకులకు పంచిపెట్టడం జరిగింది. కాళేశ్వరం మొదలు అనేక విషయాల్లో జరిగిన అవినీతి చూస్తుంటే ఎంతగా తెగించారా అని అర్థం అవుతోంది. ఎసిబి దాడులు, ఇడి విచారణలు, కొనసాగుతున్న దర్యాప్తులతో కళ్లు చెదిరిపోతున్నాయి. వందలకోట్లు అధికారులే వెనకేసుకుంటే ఇక అసలు నాయకులు ఎంత వెనకేసుకున్నారో ఊహించుకోవచ్చు. అంతెందుకు ఫార్ములా కేసులో డబ్బులు నేరుగా దాటించిన కెటిఆర్ బరితెగించి మాట్లాడుతున్నారు. లొట్టపీసు కేసు అని అంటున్నారు. అంటే ఎంతగా డబ్బు మదం ఉంటే ఇలా మాట్లాడగలరో అర్థం చేసుకోవాలి. ఇలా లొట్టపీసు కేసు..ఏం పీక్కుంటారో పీక్కోండి అని అనడం ఎంతవరకు సబబో చెప్పాలి. ఎపిలో జగన్ కూడా ఇలాగే నా వెంట్రుక  కూడా పీకలేరు అని అనడం చూశాం. ఇలా మంత్రులుగా, సిఎంగా చేసిన వ్యక్తులు మాట్లాడాల్సిన భాషేనా అని ప్రజలు నిలదీసే రోజులు తప్పకుండా వస్తాయి. రావాలి కూడా.  అనేక ప్రభుత్వ శాఖలలో కుటుంబ సభ్యులు చేసిన అక్రమాలను ఒక్కొక్కటిగా వెలికితీస్తున్న అనేక దర్యాప్తుల విషయాలను సోషల్ మీడియా ప్రజలకు తెలియజేయడం తప్పు ఎలా అవుతుంది.?  తాము  అధికారంలో ఉన్నప్పుడు  ప్రజలపై మీడియా సంస్థలపై ప్రతిపక్షాలపై  నిఘా, నియంత్రణ, అణచివేత కొనసాగిన విషయం కేటీఆర్ మర్చి పోయి ఉంటాడు. అందుకే అసహనంతో విమర్శలు చేసే క్రమంలో ఉచ్చనీచాలు మరచి మాట్లాడుతున్నారు. అధికారం ఉన్నప్పుడు తెలంగాణ నీళ్లు పంపిణీ చేసి రాయలసీమను రతనాల సీమను చేస్తామని ప్రకటించారు. ఇప్పుడేమో సిఎం రేవంత్ రెడ్డి బాబుకు నీళ్లు దానం చేశారని విమర్శలు చేస్తున్నారు. మేడిగడ్డమీద చర్చ పెడతామంటారు. సవాళ్లు విసరుతారు. నిజానికి ప్రభుత్వాలు, ప్రతిపక్షాలు ఉన్నవి సవాళ్లు విసరడానికా లేక పాలన సాగించడానికా అన్నది ప్రజలు చర్చించాలి. ఆనాటి ముఖ్యమంత్రి జగన్ రెడ్డిని కాళేశ్వరం ప్రారంభోత్సవానికి పిలవడం చూశాం.

ఆయన ప్రమాణస్వీకారానికి అమరావతి వెళ్లి  సంబురాలు చేసుకోవడం చూశాం. మంత్రి రోజా ఆహ్వానాన్ని అందుకొని నగరి సందర్శించి ఆతిథ్యం పుచ్చుకోవడం కూడా చూశాం. ఇవన్నీ మరచిపోయిన కెటిఆర్, హరీష్ రావులు ఇప్పుడు ఇష్టానుసరాంగా వ్యంగ్యాలు పలుకుతున్నారు. కేవలం ఒక కుటుంబం అధికారానికి, అక్రమాస్తుల కోసం, అహంకారానికి మాత్రమే తెలంగాణ సాధించామా అన్న  బాధ  కలుగుతోంది. ఇకనైనా తెలంగాణ ప్రజల భాషను, నిజాయితీ, సంస్కృతి, మంచితనం పాటిస్తే మంచిది. జగన్ కూడా తనతండ్రి వైఎస్ లాగా హుందాగా ఉండడం నేర్చుకోవాలి. భాషను తిట్టడానికి ఉపయోగించరాదు. ఇరుపార్టీల నేతలు హుందాగా ప్రతిపక్ష బాధ్యతలు నెరవేర్చాలి. ప్రభుత్వ తప్పులను ఎత్తి చూపాలి. ప్రజలకు మేలుచేసేలా చర్యలు ఉండాలి. ప్రతిపక్ష పాత్రను క్రమశిక్షణతో,బాధ్యతగా  నిర్వహించినప్పుడే ప్రజలు ఆదరిస్తారని గుర్తించి మసలుకుంటే మంచిది.

(ఆధ్యాత్మిక చింతన )

## మనసును అదుపుతోనే విజయం సాధ్యం !

మనిషి బలం, బలహీనత... రెండూ మనసే. మనిషిని దైవత్వానికి చేరువ చేసేది మనసే. రాక్షసుడిగా దిగజార్చేది మనసే. బలహీనమైన మనసు ప్రతి అల్ప విషయానికీ ఉద్విగ్న భరితమవుతుంది. ప్రశంసిస్తే ఆకాశంలో విహరిస్తుంది. విమర్శిస్తే పాతాళానికి కుంగిపోతుంది. తాళం చెవి ఎడమవైపు తిప్పితే గడియ పడుతుంది, కుడిపక్కకు తిప్పితే గడియ తెరుచుకుంటుంది. మనసూ ఎటు తిప్పితే అటు తిరుగుతుంది. భౌతిక సుఖాలకు వ్యతిరేకంగా తిప్పితే ఆధ్యాత్మికత వైపు తిరుగుతుంది. మనసులోని వ్యతిరేక భావనలను తొలగించి సానుకూలమైన ఆహ్లాదకరమైన ఆలోచనలతో నింపితే శారీరక రుగ్మతలూ దగ్గరకు రావు. నేటి శాస్త్రవేత్తలు కూడా చాలా రోగాలకు కారణం మనసే అని,మనసు హాయిగా ఉంచుకున్నవారికి రోగాలు దరిచేరవని ధృవీకరిస్తున్నారు.ధర్మబద్ధమైన కర్మలను నిష్కామంగా ఆచరిస్తూ బుద్ధికి మనసును అప్పజెప్పి జీవనయానాన్ని కొనసాగించాలి. ఎప్పటికప్పుడు ఆత్మావలోకనం చేసుకుంటూ మనసులో చెలరేగే ఆలోచనలు ప్రలోభాలు సంఘటనలను అవగాహన చేసుకుని, విచక్షణతో వాటి ప్రభావాన్ని కొద్దికొద్దిగా తగ్గించు కోవాలి. అప్పుడు కర్మేంద్రియాలు, జ్ఞానేంద్రియాలు దారి తప్పకుండా ఉంటాయి.



## నగరంలోని పలు ప్రాంతాల్లో వర్షం

**హైదరాబాద్,జూలై17( వెలుతురు):** నగరంలోని పలు ప్రాంతాల్లో వర్షం కురిసింది. దీంతో రోడ్లన్నీ జలమయమయ్యాయి. సాయంత్రం ప్రాంతంలో పలుచోట్ల వర్షం పడడంతో నగర ప్రజలు ఊరట చెందారు. కూకట్‌పల్లి, హైదర్‌నగర్, ఆల్విన్ కాలనీ, ప్రగతి నగర్, కాప్రా, ఈసీఐఎల్, సైనిక్‌పురి, మల్కాజ్‌గిరి, సికింద్రాబాద్, తిరుమలగిరి, బొల్లారం, బోయిన్‌పల్లి, మారేడ్‌పల్లి, చిలకలగూడ, బేగంపేట, అల్వాల్ ప్రాంతాల్లో వర్షం పడింది. పలుచోట్ల రోడ్లపై నీరు నిలిచిపోవడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. ప్రభుత్వ, ప్రైవేటు- కార్యాలయాల నుంచి వచ్చే ఉద్యోగులు అసౌకర్యానికి గురయ్యారు.



## బిసి ఉద్యమం = కుల ఉద్యమం అంతరాలు సమగ్ర అబివృద్ధి పై సమలోచన




బిసి మరియు కుల ఉద్యమాలు రెండు సమన్వయంతో పనిచేయాలి  ఇదే సమయంలో రెండు సమంతరంగా ప్రయనించాలి. కులంలోనే వర్గం ఉంది.  కులాల మధ్య తరగతి ఉంది. ఈ దేశంలో బిసి కులాల మధ్య అనేక సామాజిక ఆర్థిక సాంస్కృతిక  రాజకీయ మొదలైన నిచ్చెనమెట్ల అంతరాలు ఉన్నవి.  అందుకే బిసిలను ఇతర అనేక వర్గాలను వర్గీకరణ చేసారు.  వర్గీకరణ తరగతులకు ఓ తరగతికి మరో తరగతి మధ్య అంతరాల గోడ ఉంటుంది.  పై తరగతి అబివృద్ధి చెందిన విదంగా కింది తరగతి అబివృద్ధి చెందలేదు.  దాని చైతన్యం అందుకోలేదు కాబట్టి కింది తరగతిలో ఉన్న వారు తమ సమగ్ర అబివృద్ధి కోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకోవాలి. అందు కోసం  బిసి యంబిసి సంచార జాతుల సంపూర్ణ అబివృద్ధి కోసం ఆయా కులాలలో అబివృద్ధి చెందిన విద్య వంతులు మేధావులు  ఆయా సామాజిక కులాల  సమగ్ర అభివృద్ధి కోసం  ఓ విజన్ తో పనిచేయాలి. ఈ  దేశంలో కులమే గుర్తింపు పొందిన అంశం ఇప్పటికి ఈ దేశంలో కులంపైన దాని ఉనికిపైన సంపూర్ణ అధ్యయనం జరగలేదు.  ఈ దేశంలో కులమే శాస్త్రియమైనదని కొందరి వాదన మరి కొందరు కుల నిర్మూలన జరగాలని అంటున్నారు.  కులం అబివృద్ధి చెందాలన్న  అంతరించాలన్న  దానిపైన ఓ అధ్యాయనం జరగాలి.  ఉదాహరణ కు బిసి సంచార జాతులు చాల వరకు ఊరు చేరలేదు వారికి సామాజిక వెనుకుబాటు తనం ఉంది.  యంబిసి కులాలు ఇప్పటికి విద్య ఆర్థిక సామాజిక రాజకీయ సాంస్కృతిక వివక్ష ఎదుర్కొంటున్నారు.  అబివృద్ధి చెందిన బిసిలలోని పది కులాల మధ్య సమంతరమైన అబివృద్ధి లేదు.  ఇందులో కొన్నీ ఆర్థికంగా అబివృద్ధి చెందితే కొందరు రాజకీయంగా మరి కొందరు ఆర్థికంగా అబివృద్ధి చెందారు.  అందు కోసం ఉమ్మడి బిసి ఉద్యమ ఎజెండలో  ఈ సమగ్రమైన అంశాల పైన సమన్వయంతో పని చేస్తునే ఏ కులం అబివృద్ధి కోసం ఆ కులం సింగిల్ ఎజెండతో  పని చేయాలి. వేలాది సంవత్సరాలుగా వస్తున్న ఈ సామాజిక విభజన పై ఓ శాస్త్రియ పరిశీలనతో  ఆలోచనాత్మకమైన పని విదానంతో ఈ వర్గాల అబివృద్ధి కోసం పని చేద్దాం



అంబాల నారాయణ గౌడ్

# బిసి ఆర్డినెన్స్‌పై కవిత సంచలన వ్యాఖ్యలు

- ఇది ముమ్మాటికీ ఆమోదయోగ్యమేనని ప్రకటన
- న్యాయనిపుణలుతో చర్చించే వ్యాఖ్యానిస్తున్నట్లు వెల్లడి
- బిఆర్ఎస్ వాళ్లు బిసి ఆర్డినెన్స్‌పై మొహం చాటేశారని విమర్శలు
- తీన్మార్ మల్లన్న విమర్శలను ఖండించకపోవడంపై ఆగ్రహం

**హైదరాబాద్,జూలై17( వెలుతురు):** బీఆర్ఎస్ పార్టీకి ఎమ్మెల్సీ కవిత ఊహించని షాక్ ఇచ్చారు. ఇంటిపార్టీపై కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. బీసీ రిజర్వేషన్ల కోసం ప్రభుత్వం తీసుకొచ్చిన ఆర్డినెన్స్ కరెక్టే అని.. బీఆర్ఎస్ వాళు ౣ ఆర్డినెన్స్ వద్దని చెప్తున్నారు.. అది తప్పు అని కీలక వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ వాళ్ళు మెల్లగా తన దారికి రావాల్సిందే అని చెప్పారు. తాను న్యాయపరంగా అందరినీ సంప్రదించే కాంగ్రెస్ తెచ్చిన ఆర్డినెన్స్‌ను సమర్థిస్తున్నానని చెప్పుకొచ్చారు. ఇందుకోసం వారు నాలుగు రోజులు టైం తీసుకుంటారేమో అంతే అంటూ ఘాటుగా వ్యాఖ్యానించారు. 2018 చట్ట సవరణ చేసి ఆర్డినెన్స్ తేవడం సబబే అని రేవంత్ సర్కార్ కు బహిరంగ మద్దతును ప్రకటించారు. న్యాయనిపుణులతో చర్చించిన తర్వాతే ఆర్డినెన్స్‌కు తాను మద్దతు ఇస్తునట్లు చెప్పారు. తనపై తీన్మార్ మల్లన్న చేసిన కామెంట్స్ కు బీఆర్ఎస్ పార్టీ రియాక్ట్ కాలేదని.. దానిని వాళ్ల విజ్ఞతకే వదిలేస్తున్నానని అన్నారు. హైదరాబాద్ లోని తన నివాసంలో మీడియా చిట్ చాట్ లో ఎమ్మెల్సీ కవిత ఈ వ్యాఖ్యలు చేశారు. ఇప్పటికే ఎమ్మెల్సీ కవిత, కేటీఆర్ మధ్య దూరం పెరుగుతున్నట్లు కనిపిస్తోంది. అన్నాచెల్లాల మధ్య గ్యాప్ రావడానికి కారణాలు ఏంటి అనేది ఇప్పటికి ఇంకా తెలియరాలేదు. ఇదిలా ఉంటే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్న కేటీఆర్.. కవితకు షాక్ ఇచ్చారు. తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం ఇంఛార్జ్‌గా ఉన్న కవిత స్థానంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ నియమించారు. కేటీఆర్ తీసుకున్న ఈ నిర్ణయం గులాబీ పార్టీలో, రాజకీయవర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. కవితకు పార్టీలో, అనుబంధ సంఘాల్లోనూ ప్రాధాన్యం తగ్గుతోందంటూ సామాజిక మాధ్యమాల్లో విస్తృత ప్రచారం జరుగుతోంది. తాజాగా ఎమ్మెల్సీ కవిత.. బీఆర్ఎస్ పార్టీపై చేసిన ఆరోపణలతో ఆ పార్టీకి, ఆమెకు దూరం పెరిగినట్లు కనిపిస్తోంది. అన్నపై ఉన్న కోపంతో కవిత ఈ వ్యాఖ్యలు



చేశారనే చర్చ రాష్ట్ర రాజకీయాల్లో జోరందుకుంది. తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలపై బిఆర్ఎస్ నేతలు స్పందించకపోవడమనేది దారుణమని ఎంఎల్‌సి కవిత మండిపడ్డారు. ఈ విషయం బిఆర్ఎస్ నేతల విజ్ఞతకే వదిలివేస్తున్నానని, తన దారికి భారత రాష్ట్ర సమితి నేతలు రావాల్సిందేనని స్పష్టం చేశారు. న్యాయ నిపుణులతో చర్చించిన తరువాతనే బిసి రిజర్వేషన్ ఆర్డినెన్స్ ఒక నిర్ణయానికి వచ్చామన్నారు. రెండు బిల్లులు పెట్టాలని తొలుత డిమాండ్ చేసింది కూడా తానేనని తెలియజేశారు. బనకచర్లపై చర్చకు వెళ్లనని సిఎం రేవంత్ రెడ్డి మేకపోతు గాంభీర్యం ప్రదర్శించారని, బుధవారం ఢిల్లీ సమావేశంలో ఎజెండాలో మొదటి అంశమే బనకచర్ల అని పేర్కొన్నారు. బనకచర్లపై చర్చే జరగలేదని రేవంత్ రెడ్డి బుకాయించడం మంచి పద్ధతి కాదని హితువు పలికారు. ఎపి, తెలంగాణ ముఖ్యమంత్రుల మధ్య బనకచర్ల ప్రాజెక్టుపై చర్చలు జరిపారని తెలియజేశారు. బనకచర్ల ప్రాజెక్టు నిర్మిస్తే గోదావరి జలాలు హక్కులు తెలంగాణ రాష్ట్రం కోల్పోతుంద న్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలు గోదావరి జలాలను ఎపి సిఎం చంద్రబాబు నాయుడు చేతిలో పెట్టారని దుయ్యబట్టారు. బనకచర్లతో తెలంగాణకు జరుగుతున్న నష్టం గురించి చెప్పడం లేదని కవిత చురకలంటించారు. బనకచర్ల ప్రాజెక్టు నిర్మిస్తే తెలంగాణ ఏడారిగా మారే అవకాశం ఉందన్నారు. తెలంగాణ హక్కులను చంద్రబాబు నాయుడు కాళ్ల దగ్గర తాకట్టు పెట్టారని, దీంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పరిపాలించే హక్కులేదని, తక్షణమే రాజీనామా చేయాలని కవిత డిమాండ్ చేశారు. గోదావరి రివర్ మెనేజ్‌మెంట్ బోర్డు హైదరాబాద్‌లో ఉంటే కృష్ణా రివర్ మెనేజ్‌మెంట్ విజయవాడలో ఉంటుందని విభజన చట్టంలో ఉందని చెప్పారు. రెండు నదులకు సంబంధించిన బోర్డు విషయంలో రేవంత్ రెడ్డి చేసిందేమీ లేదని చురకలంటించారు. మన భూభాగంలో ఉన్న నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ రిపేర్లు తెలంగాణ ప్రభుత్వం చేయాలని, ఎపి భూభాగంలో ఉన్న శ్రీశైలం ప్రాజెక్ట్ రిపేర్లు చంద్రబాబు ప్రభుత్వం చేయాలని విభజన చట్టంలో ఉందన్నారు. నదులు అనుసంధానం విషయంలో కమిటీలు ఉన్నాయని, ఇప్పుడు కొత్తగా తీసుకొచ్చింది ఏమీ లేదని కవిత మండిపడ్డారు.

# ప్రపంచ జనాభా దినోత్సవం వేడుకలు నీర్వహించిన డాక్టరు బి. వెంకటేశ్వర్ రావు రంగారెడ్డి జిల్లా వైద్యాధికారి





**రంగారెడ్డి జిల్లా వెలుతురు జూలై 17:**
గురువారం రోజున రంగారెడ్డి జిల్లా వైద్యాధికారి బి. వెంకటేశ్వర్ రావు ఆధ్వర్యంలో కామినేని ఆస్పత్రి ఆడిటోరియం లో ప్రపంచ జనాభా దినోత్సవం వేడుకలు నీర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ బి. వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ ఈ ప్రపంచ జనాభా దినోత్సవం మొట్టమొదట 1989 సంవత్సరం లో 11న నిర్వహించడం జరిగింది అని, అప్పటి నుండి ఇప్పటి వరకూ ప్రతి సంవత్సరం జూలై 11న ప్రపంచ జనాభా దినోత్సవం జరుపుకుంటున్నాం అని, ఈ సంవత్సరం థీమ్ " ప్రణాళిక బద్ధమైన మాతృత్వం కోసం గర్భధారణల మధ్య ఆరోగ్యకరమైన సమయం మరియు అంతరం" అనే థీమ్ తో ముందు కు వెళ్లాలని డాక్టరు బి. వెంకటేశ్వర్ రావు చెప్పారు. ప్రతి సంవత్సరం జనాభా పెరుగుతుం ది కానీ, భూమి పెరగడం లేదు అందువలన జనాభా ను నియంత్రణలో పెట్టాలని చెప్పారు. ప్రపంచంలో యువతకు నాణ్యమైన విద్య, వైద్యం, మరియు మంచి కుటుంబాలను సృష్టించే0దుకు సాధికారత కల్పించాలని డాక్టరు బి. వెంకటేశ్వర్ రావు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు మరియు డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ లు ప్రపంచ జనాభా దినోత్సవం గురించి మాట్లాడారు. తదుపరి రంగారెడ్డి జిల్లా వైద్యాధికారి డాక్టర్ బి. వెంకటేశ్వర్ రావు చేతుల మీదుగా అన్ని డివిజన్ లలో బాగా పని చేసి , ఎన్నిక అయిన వైద్య అధికారులకు, హెల్త్ ఎడ్యుకేటర్ లకు, హెల్త్ సూపర్ వైజర్లకు, స్టాఫ్ నర్స్ లకు, ఫార్మసిస్ట్ లకు, ల్యాబ్ టెక్నీషియన్ లకు, ఎ.ఎన్.ఎమ్ లకు మరియు ఆశాలకు అవార్డు లను డాక్టరు బి.వెంకటేశ్వర్ రావు గారు అందచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు డాక్టర్ పాపారావు, డాక్టరు షిభా, డాక్టర్ పూనమ్, డాక్టర్ రాధిక, జిల్లా ఉప వైద్య అధికారులు డాక్టర్ పూర్ణిమ, డాక్టర్ వి. విజయలక్ష్మి, డాక్టర్ గీతా, డాక్టర్ నాగేంద్ర బాబు, ఆనంద్ బాబు, జిల్లా మాస్ మీడియా అధికారి కె. శ్రీనివాసులు, జిల్లా ప్రోగ్రామ్ అధికారి అక్రమ్,హెల్త్ ఎడ్యుకేటర్ రాజేశ్వర్ రెడ్డి, హెల్త్ సూపర్ వైజర్ రవీందర్ రెడ్డి , అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య అధికారులు, ఎం. ఎల్. హెచ్. పి. వైద్య అధికారులు, హెల్త్ సూపర్ వైజరులు, ఎ.ఎన్.ఎమ్.లు మరియు ఆశాలు పాల్గొన్నారు.



## తెలంగాణ సంస్కృతికి ప్రతీక బోనాలు..

**- టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం..**



**కూకట్ పల్లి జూలై 17 వెలుతురు:**
బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయానికి ప్రతీక అని టిపిసిసి అధికార ప్రతినిధి డాక్టర్ సత్యం శ్రీరంగం అన్నారు. ఆషాడమాస బోనాల ఉత్సవాలు పురస్కరించుకొని మూసాపేట్ లోని శ్రీశ్రీశ్రీ నల్లపోచమ్మ, పోచమ్మ తల్లి, రేణుక ఎల్లమ్మ తల్లి దేవస్థానం కమిటీల ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా ఆయన హాజరై ఆలయ చైర్మన్ ఆర్కె ఎల్లేష్ యాదవ్ తో కలిసి అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ గ్రామ దేవతలకు బోనాలు సమర్పించడం దేశంలోనే మనదైన ప్రత్యేకత అన్నారు. బోనాలు సమర్పించి అమ్మవారి ఆశీస్సులు పొందడం వందల ఏండ్ల నుండి వస్తున్న సంస్కృతిక సంప్రదాయ పరంపర భవిష్యత్తు తరాలకు అందించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. అమ్మవారి చల్లని దీవెనలతో రాష్టంలో సమృద్ధిగా వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, ప్రజలు సంతోషంగా ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, గాజుల మహేష్ గౌడ్, డివిజన్ మహిళా అధ్యక్షురాలు జోజోమ్మ, ఐఎన్ టియూసి అధ్యక్షులు నరసింహ యాదవ్, తూము మనోజ్, తూము శైలేష్, రాము, టీంకు, తోట రాజు, సప్పిడి భాస్కర్, మల్లేష్ యాదవ్, సప్పిడి వినీత్, కర్రేమ్మ, సప్పిడి జగన్, వినోద్, సంతోష్, అఖిలేష్, శ్రీను, ఆలయకమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలి..

- కార్పొరేటర్ రోజా దేవి రంగారావు..



**కూకట్ పల్లి జూలై 17 వెలుతురు:**
అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు అన్నారు. ఆషాడ మాసం బోనాల సందర్భంగా గురువారం కూకట్ పల్లి గ్రామంలోని శ్రీ సప్తమాత్రిక సహిత శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ తల్లి దేవాలయంలో నిర్వహించిన బోనాల మహోత్సవంలో మాధవరం రోజా దేవి రంగారావు దంపతులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో రామాలయం మాజీ చైర్మన్ తులసి రావు, అశోక్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యాషన్ స్టోర్ ను ప్రారంభించిన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్..



**కూకట్ పల్లి జూలై 17 వెలుతురు:**
ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మ బండ మెయిన్ రోడ్డు లో నూతనంగా ఏర్పాటు చేసిన సాండీ ఫ్యాషన్స్ మెన్స్ వేర్, స్పోర్ట్స్ షాప్ ను ముఖ్య అతిథిగా డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజరై జగద్గిరిగుట్ట సిఐ నరసింహ తో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ స్టోర్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఫ్యాషన్ స్టోర్ తో అధికంగా వ్యాపారంలో రాణించి దినదిన అభివృద్ధి చెందుతూ నిర్వాహకులు ఉన్నత స్థానాలకు చేరుకోవాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, అనీల్ రెడ్డి, వెంకట్ నాయక్, గోపాల్, లింగం, సుధాకర్, సత్తయ్య, ఆదర్శ్, శ్రీకాంత్, జయంత్, చిన్న, జోయల్ వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నల్లపోచమ్మ దేవాలయం సింహ ద్వారం ప్రారంభం..



**కూకట్ పల్లి జూలై 17 వెలుతురు:**
కూకట్ పల్లి నియోజకవర్గం సంగీత్ నగర్ దాతలు దివంగత మాధవరం సుదర్శన్ రావు జ్ఞాపకార్థం శ్రీ శ్రీ నల్ల పోచమ్మ దేవి ఆలయం సింహ ద్వారం నిర్మించారు. గురువారం మాధవరం అభిలాష్ రావు పాల్గొని నల్లపోచమ్మ దేవాలయం సింహ ద్వారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త కొమ్ము సత్తయ్య, ఆలయ అధ్యక్షులు కొమ్ము రాజు, రాజ్ కుమార్, శివశంకర్, చావ రవి, దేవేందర్, నారాయణ, చందు కిష్టయ్య, గోవిందు, శంకర్ రెడ్డి ఆలయ కమిటీ సభ్యులు, బస్తివాసులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ బాలికల వసతి గృహంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు

**- ప్రతీ విద్యార్థి క్రమశిక్షణతో, పెద్దలను గౌరవిస్తూ, చక్కగా చదువుకోవాలి..**

**- చదువుతోపాటు సాధారణ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి...**

**- సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ జి. కవిత దేవి..**



**జహీరాబాద్ వెలుతురు జూలై 17:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండల లీగల్ సర్వీసెస్ కమిటీ వారి ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ బాలికల వసతి గృహంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సును సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ జి. కవిత దేవి నిర్వహించి విద్యార్థులకు సాధారణ అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్బంగా న్యాయమూర్తి మాట్లాడు తూ ప్రతీ విద్యార్థి క్రమశిక్షణతో, పెద్దలను గౌరవిస్తూ, చక్కగా చదువుకోవాలని, చదువుతోపాటు సాధారణ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. విద్యార్థులు నిత్యజీవితంలో చిన్న చిన్న సమస్యలు ఎదురుకాకుండా ఉండడానికి, ఒకవేళ సమస్యలు ఎదురైతే వాటిని అధిగమించడానికి చట్టాలు తొడ్పాడుతా యని సూచించారు. కార్యక్రమంలో బాలకార్మిక నిర్మూలన చట్టం, బాల్య వివాహ నిరోధక చట్టం, జువైనెల్ జస్టిస్ యాక్ట్, ఉచిత న్యాయసేవా సహాయంపై విద్యార్థులకు తెలియజేసారు. విద్యార్థులందరూ చట్టాల ను గౌరవిస్తూ, అవసరమైతే తోటివారికి తెలియజె ప్పాలని సూచించారు. మీ చుట్టు బాల్య వివాహ బాధితు లు, బాల కార్మికులు ఎక్కడైనా ఉన్నట్లు గుర్తిస్తే స్థానిక తహసీల్దార్ లేదా స్థానిక పోలీస్ అధికారికి లేదా మండల లీగల్ సర్వీసెస్ కార్యాలయంలో గాని లేదా 1098 కి ఫోన్ ద్వారా తెలుపవచ్చని సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలియజేసారు. ఏ సమాచారం గురించి తెలుసుకోవాలనుకున్న మండల లీగల్ సర్వీసెస్ కమిటీ కార్యాలయంను సంప్రదించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో న్యాయవాదులు శ్రీనివాస్ ఖన్నా, బుజ్జమ్మ, లీగల్ సర్వీసెస్ సిబ్బంది, పారాలీగల్ వాలంటీర్, వసతి గృహ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు హుస్సేన్ నాయక్ కి ఘన స్వాగతం

**- పలికిన బీజేపీ మండల అధ్యక్షులు దశరథ్,పట్టణ అధ్యక్షులు రాజగౌడ్**



**వెలుతురు నారాయణఖేడ్ జూలై 17 :**
నారాయణఖేడ్ నియోజకవర్గంలోని గైరాన్ తండాలో రోడ్ సమస్యపైన జాతీయ ఎస్టీ కమిషన్ కి దరఖాస్తు ఇవ్వడం ద్వారా గైరాన్ తండా, నారాయణఖేడ్ ట్రైబల్ గురుకుల పాఠశాల సందర్శనకు విచ్చేసిన జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ కి బీజేపీ నారాయణఖేడ్ మండల అధ్యక్షులు సిందోల్ దశరథ్, నారాయణఖేడ్ పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్, బీజేవైఎం నియోజకవర్గం కన్వీనర్ పట్నం మాణిక్, పట్టణ ఎస్సీ మోర్చా అధ్యక్షులు ఎకనాథ్, లోకేష్, ప్రధాన కార్యదర్శి వెంకట్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు మహేందర్ రెడ్డి, జ్ఞానేశ్వర్, పండరి తదితరులు ఘనస్వాగతం పలికారు.

## ఏసీబీ వలలో పంచాయతీరాజ్ ఈఎన్సీ

**హైదరాబాద్ వెలుతురు జూలై 17:**
పంచాయతీరాజ్ శాఖలో ఏసీబీ సోదాలు జరిపింది. ఇంజనీరింగ్ ఇన్ చీఫ్ కనక రత్నం ను ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. పెద్ద మొత్తంలో లంచం తీసుకుంటూ ఏసీబీకి కనక రత్నం చిక్కాడు. అయన కొన్ని రోజుల క్రితమే పదవి విరమణ చేసారు. ఏడాది పాటు ఈ ఎం సి పోస్టును లో పోస్టింగ్ ఇస్తూ ప్రభుత్వం పొడిగించింది. 50 వేల రూపాయల లంచం తీసుకుంటూ ఈఎన్సి కనకరత్నం ఏసీబీకి చిక్కాడు.

## వాగులు, వంకల అక్రమ కబ్జాలు అవుతున్న పట్టించుకోని అధికారులు

**- ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మెన్ వై.నరోత్తం..**

**జహీరాబాద్ వెలుతురు జూలై 18:**



సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పరిసర ప్రాంతంలో వాగులు, వంకలు అక్రమ కబ్జాలు అవుతున్న అదికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మెన్ వై.నరోత్తం ప్రశ్నించారు. ఈ సందర్భంగా వారు గురువారం ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. వారు తెలిపిన పూర్తి వివరాలు...ప్రస్తుతం ఇది వర్షాకాలం వర్షపు నీటి ప్రవాహం ఇప్పుడున్న వాగులు వంకల ద్వారా పోవడం చాలా కష్టంగా మారిందని, ఆనీరంత ఇండ్లలోకి చేరే అవకాశం ఉందని ఎందుకంటే నీరు ప్రవహించే వాగులు వంకల విస్తిర్ణాన్ని చాలా చోట్ల కబ్జాలకు గురి అయింది ఇది అధికారుల నిర్లక్ష్యమే వర్షపు నీరు ప్రవాహామై పోతున్నప్పుడు వాటిని ఆపడం గాని దారి మళ్లించడం గాని చట్టరిత్య నేరం కానీ అధికారులు నిబంధనలను తుంగలో తొక్కి లంచాలకు మరిగి వర్షపు నీటి ప్రవాహాన్ని కుదించి మరలిస్తున్నారు. లంచాలు తీసుకొని NOC లు ఇస్తున్నారని ఆరోపించారు. దీనికి ఉదాహరణగా దోబీ నాలా వాగు ఈ వాగు జహీరాబాద్ మండలంలోని గోవింద్ పూర్ గ్రామం నుండి జహీరాబాద్ మండలం, పట్టణ ప్రాంతాల నుండి పోయి చివరకు నారింజలో కలుస్తుంది దీని ప్రవాహం చాలా ఉధృతంగా ఉంటుంది ఈ వాగు పట్టణ శివారులో చాలా చోట్ల కుదించి కబ్జాలకు గురి అయింది డ్రీమ్ వ్యాల్యు కాలనీ దగ్గర కుదించారు వర్షాలు ఉధృతం అయినప్పుడు నీళ్ళన్ని కాలనిలోకి వస్తున్నాయి. ఆతర్వాత ముందుకెళ్లే వాగునే దారి మళ్లించారు, ఇంద్రప్రస్త కాలనీ వద్ద నీటి ప్రవాహాన్ని దారి మళ్లించారు ఇంకా ముందుకెళ్తే వాగు విస్తీర్ణాన్నే తగ్గించారు, అధికార పార్టీ నాయకులు ప్రజలకు మంచి చేయాల్సింది పోయి వారే కబ్జాలకు పూనుకొంటున్నారు అధికారులపై వత్తిడులు తేచ్చి మామూళ్లు ఇచ్చి NOC లు తీసుకుంటున్నట్లు తెల్సింది అధికారులకు ఎన్ని సార్లు విన్నవించిన పట్టించుకోవడం లేదు, ఈ వాగు ప్రవాహం వల్ల గతంలో డ్రీమ్ ల్యాండ్ కాలనీ,ఇంద్రప్రస్థ బై పాస్ ప్రక్కన గల కాలనీలు మొత్తం జలమయం అయ్యాయి, పట్టణ ప్రాంతం మరియు చుట్టు ప్రక్కల ప్రాంతాల భూముల ధరలు బాగా పెరిగినందువల్ల ఏక్కడో బయటి నుండి వచ్చిన రియల్ వ్యాపారులు నీటి ప్రవాహం గల వాగులు వంకలను కుదించి మూసివేస్తూ అధికార పార్టీ అండదండలతో అధికారులను లోబర్చుకొని వ్యాపారులు కోట్లు గడించాలన్న ఆలోచనతో సామాన్య ప్రజలకు నీటిలో మునిగే ప్లాట్లను విక్రయించి మోసగిస్తున్నారు. దీనికి అధికారులు వంత పాడుతున్నట్లు అనిపిస్తున్నది అధికారులు గుర్తించుకోవాలి వారికిచ్చే జీతం ప్రజల సొమ్ము నిబంధనలను పాటించి నాళాలను కాపాడి జహీరాబాద్ జలమయం కాకుండా కాపాడాల్సిన బాధ్యత వారిపైన ఉన్నది లేని ఎడల ప్రజల ఆగ్రహానికి గురి కావాల్సి వస్తుందని వారు సంబదిత అధికారులకు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శంకర్, నాయకులు శివకుమార్ లు ఉన్నారు.

## జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా పి.చంద్రయ్య బాధ్యతల స్వీకరణ

వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 17
జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా పి.చంద్రయ్య గురువారం బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతల స్వీకరణ అనంతరం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్లో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ను మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. పి.చంద్రయ్య గతంలో వికారాబాద్ జిల్లా రెవెన్యూ అధికారిగా పని చేశారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) ను జిల్లా పౌరసంబంధాల అధికారి యం.కృష్ణమూర్తి మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.





# తెలంగాణ ప్రభుత్వం మహిళా సాధికారతే లక్ష్యంగా ఇందిరా మహిళా శక్తి సంబరాలు

**వెలుతురు న్యూస్, అచ్చంపేట/అమ్రాబాద్ జూన్17:**
అమ్రాబాద్ మండలం దోమల పెంట గ్రామంలో ఇందిర మహిళ విజయోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి సంబరాలపై మహిళా సంఘాల సభ్యులతో ఈనెల 21వ తేదీన అచ్చంపేట పట్టణంలో నిర్వహించే ఇందిరా మహిళా శక్తి సంబరాలు రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి మహిళా సంఘాల సభ్యులు మహిళలు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ప్రభుత్వం మహిళా సంఘాలకు ఇస్తున్న వడ్డీలేని రుణాలతోపాటు మహిళలకు ప్రమాద బీమా, కుట్టు మిషన్ కేంద్రాలు, సోలార్ ప్లాంట్స్, పెట్రోల్ పంపులు, ఆర్టీసీ బస్సులు, మార్కెట్ సెంటర్లు, 15 సంవత్సరాలుపైబడిన వారితోపాటు వికలాంగులను మహిళా సంఘాలలో చేర్చుటకు






ప్రభుత్వం ప్రణాళిక రూపొందిస్తునామని ఈ తరుణంలో వారిని సంఘ సభ్యులుగా చేర్పించడంపై మహిళా శక్తి ప్రత్యేక కృషి చేస్తుందని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిబిఎం ట్రస్ట్ చైర్పర్సన్ డాక్టర్ చిక్కుడు అనురాధ, మండల పార్టీ అధ్యక్షులు హరి నారాయణ గౌడ్, తాజా మాజీ ఎంపీటీసీ బెజ్జం మల్లికార్జున్, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు సరస్వతి, స్థానిక నాయకులు మొయిజ్, గురువయ్య మాజీసర్పంచ్ శత్రు నాయక్, రేణైయ్య , అంబ నారాయణ, స్థానిక నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం కార్యకర్తలు క్షేత్రస్థాయిలో పనిచేయాలి

**- రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచి ప్రజా గొంతు కావాలి.**

**- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య**

**రామన్నపేట వెలుతురు న్యూస్ జూలై 17**
మండలంలో గ్రామాల్లో నెలకొన్న ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం కార్యకర్తలు నిరంతరం కృషి చేయాలని, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య పిలుపునిచ్చారు. స్థానిక సిపిఎం మండల కార్యాలయంలో గ్రామ శాఖ కార్యదర్శుల సమావేశం ఆనగంటి నగేష్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికిజల్లెల పెంటయ్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల పట్ల గ్రామాల్లో పేదలు అనేక ఇబ్బందులు పడుతున్నారని వారు ఎదుర్కొంటున్న సమస్యల్ని అధ్యయనం చేసి వారికి అండగా పోరాటం చేయాలని అన్నారు. ఎన్నికల ముందు మాయ మాటలు చెప్పి ప్రజలను ఓటు సరుకుగా మార్చుకొని గద్దెనెక్కి ప్రభుత్వాలు ప్రజల్ని మోసగిస్తున్నాయని అన్నారు. పెరుగుతున్న ధరల భారంతో మోయలేని ఖర్చులతో, చేసిన పనికి కనీస కూలీ అందక ప్రజల జీవనం ప్రశ్నార్థకంగా




మారుతుందాన్నారు. నిరంతరం ప్రజల పక్షాన పోరాటం చేస్తూ నిబద్ధతగా నిజాయితీగా పోరాడే సిపిఎం పార్టీ మాత్రమే ప్రజలకు ప్రత్యామ్నాయమని తెలిపారు. గత కాలం నుండి సిపిఎం అనేక పోరాటాలు నిర్వహించి విజయాలు సాధించిందని ప్రతి సమస్యకు పోరాటమే మార్గం తప్ప వేరేది కాదని తెలిపారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రజల మధ్య వైశాల్యాలు పెంచుతూ మత ఉన్మాద ధోరణితో గ్రామీణ ప్రాంతాల్లో ముందుకొస్తుందని బిజెపి విష బీజాన్ని నిలువరించేందుకు సిపిఎం కార్యకర్తలు మరింత కృషి చేయాలని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం గెలుపు కోసం కార్యదీక్షతో పనిచేయాలని, ప్రజల్లో సిపిఎం పట్ల అమితమైన నమ్మకం ఉందని ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, జిల్లా కమిటీ సభ్యులు బల్గూరి అంజయ్య మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూరెళ్ళ నరసింహ చారి, కందుల హనుమంతు, కల్లూరి నాగేష్, మండల కమిటీ సభ్యులు గన్నెబోయిన విజయభాస్కర్, వేముల సైదులు, మూషం నరహరి, పట్టణ కార్యదర్శి మునికుంట్ల లెనిన్, గ్రామాల శాఖా కార్యదర్శులు కొమ్ము అంజమ్మ,జోగుల ధనలక్ష్మి, గంటెపాక శివకుమార్, కునూరు మల్లేశం,గోగు లింగస్వామి, గుండాల ప్రసాద్, శానకొండ వెంకటేశ్వర్లు, పావిరాల మత్స్యగిరి,గంగాదేవి మల్లేష్, దోమలపల్లి నరసింహ, ఆముద ఆంజనేయులు, గుణగంటి మల్లేశం, కంబాలపల్లి మచ్చగిరి తదితరులు పాల్గొన్నారు.

# మాజీ కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్ ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ....




**కరీంనగర్ వెలుతురు జూలై 17:**
కేంద్ర హెూంశాఖ సహాయక మంత్రి వర్యులు , కరీంనగర్ పార్లమెంటు సభ్యులు జన్మదినాన్ని పురస్కరించుకొని మోడీ గిఫ్ట్ పేరు తో అందించిన సైకిలను గురువారం రోజున 1వ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొలగాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో తీగల గుట్టపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు పంపిణీ చేశారు. పదవ తరగతి చదువుతున్న 35 మంది విద్యార్థిని విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్ మాట్లాడుతూ పదవ తరగతి నిరుపేద విద్యార్థినీ విద్యార్థుల ప్రయాణ కష్టాలను తీర్చడానికి కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ సైకిలను అందించడం గొప్ప విషయం అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల తరపున కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. ఇట్టి కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు, బిజెపి నాయకులు వోడ్నాల కోటేష్, గాండ్ల శ్రీనివాస్, కైలాస నవీన్, గాండ్ల నరేష్ , కవ్వంపల్లి రవీందర్, గడప భాస్కర్, సురేందర్ రెడ్డి,మూల కిరణ్ కుమార్ , జనుకుటి సుధాకర్, గంగాధర్, కన్నం శేఖర్, వంశీ , విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బోయిని దివాకర్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి...

**- బిజెపి రాష్ట్ర నాయకులు సొల్లు అజయ్ వర్మ...**



**తిమ్మాపూర్ వెలుతురు జూలై 17:**
తిమ్మాపూర్ మండలం రేణిగుంట గ్రామంలో గుండెపోటుతో మృత్యువాత పడ్డ నిరుపేద బోయిని దివాకర్ కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని బిజెపి రాష్ట్ర నాయకులు తెలంగాణ యువజన సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షులు సొల్లు అజయ్ వర్మ డిమాండ్ చేశారు. బోయిని అకాల మరణం బాధాకరమని , వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని , సంతాపాన్ని వ్యక్తం చేస్తున్నట్టు చెప్పారు. ఇట్టి బీజేవైఎం మండల అధ్యక్షుడు అరుణ్, బిజెపి నాయకులు రాజు, పుల్లెల రాము ,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆంజనేయులు, గుడి చైర్మన్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# కక్కిరేణి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు టై, బెల్టులు బహుకరణ

**రామన్నపేట వెలుతురు న్యూస్ జూలై 17**
మండలంలోని కక్కిరేణి గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఈ రోజు గ్రామ వాస్తవ్యులు కీ,,శే,, కారంపూడి అనసూయమ్మ సీతారామానుజ చార్యులు జ్ఞాపకార్ధంగా వారి కుమారుడు,కోడలు కారంపూడి గాయత్రీ కృష్ణమాచార్యులు సహకారంతో 110 మంది విద్యార్థులకు టై , బెల్టులు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యా యులు బి.ఉపేందర్ జి. అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధి లో భాగంగా ఉడుత భక్తిగా నాకు తోచిన సహాయాన్ని నిరంతరం గ్రామంలో చేస్తూ పుట్టిన ఊరులో చదువుకున్నా మన ఊరి బడిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత, అని నాతోటి మిత్రుల సహాయంతో కూడ పాఠశాలలో ఉన్న వరండలకి గ్రిల్స్ ఏర్పాటు చేయుటకు తనవంతు కృషి చేస్తానని తెలిపారు. అలాగే పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. ఉపేందర్ జి.మాట్లాడుతూ పాఠశాలకు అనునిత్యం సహాయ సహకారాలు అందించిన దాతకు ఉపాధ్యాయ బృందం గ్రామ పెద్దలు కలిసి చిరు సత్కారం తీయడం



జరిగింది. పాఠశాలకు సహకరిస్తున్న దాతలకు మరొక సారి కృతజ్ఞతలు తెలుపుతూ ఇంకా కొన్ని మౌలిక సమస్యలు తీర్చుకొనుటకు గ్రామంలోని దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ పిట్ట కృష్ణారెడ్డి , సింగిల్ విండో డైరెక్టర్ పిట్ట రాం రెడ్డి , పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ చిల్ల ప్రేమలతమురళీకృష్ణ,ఉపాధ్యాయులు జి గణేష్, పి.గోపాల్ రెడ్డి, స్వర్ణలత , ప్రశాంతి ,సామాజిక కార్యకర్త వేముల సైదులు , కన్నెబోయిన యాదయ్య , అంకిరెడ్డి నరసింహ,తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్‌కు 25శాతం రిజర్వేషన్ కల్పించాలి

## యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు పట్లోళ్ల.నాగిరెడ్డి...

**జహీరాబాద్ వెలుతురు జూలై 17 :**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని అల్గోల్ రోడ్డు కూడలిలోని స్థానిక కార్యాలయంలో గురువారం రోజున యూత్ కాంగ్రెస్ సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమానికీ అధ్యక్షత అసెంబ్లీ అధ్యక్షుడు పట్లోళ్ళ నాగిరెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తున్న యూత్ కాంగ్రెస్ కు త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో 25శాతం రిజర్వేషన్ కల్పించేలా అధిష్టానం కృషి చెయ్యాలని అన్నారు. యువతకు యూత్ కాంగ్రెస్ బలమైన మద్దతుగా నిలుస్తుందని చెప్పారు. ప్రజల సమస్యలపై పోరాడే ధైర్యం, సమాజానికి సేవ చేయాలనే తపన యూత్ కాంగ్రెస్ లోని ప్రతి కార్యకర్తకు ఉండాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కావడంలో యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్యూఐ పాత్ర మరువలేనిదని చెప్పారు. బిఆర్ఎస్,బిజెపి పార్టీలపై గత పది సంవత్సరాలుగా యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్యూఐ నిర్వహించిన పోరాటాల స్ఫూర్తితో నేడు ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను క్షేత్ర స్థాయిలో తీసుకెళ్లేందుకు కృషి చేయాలన్నారు. ప్రస్తుతం ఉన్న సాంకేతికను అందిపుచ్చుకోని ప్రభుత్వం చేపడుతున్న మంచిపనులను సామాజీక మాధ్యమాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. స్థానిక సంస్థల్లో ప్రతి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి భారీ మెజార్టీతో విజయం సాధించేలా యువజన కాంగ్రెస్, ఎన్ఎస్యూఐ పూర్తి బాధ్యత తీసుకోవాలన్నారు. యువజన కాంగ్రెస్ పార్టీలో కష్టపడిన ప్రతి ఒక్కరికి తగిన సమయంలో తప్పకుండా గుర్తింపు లభిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి హర్షవర్ధన్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షుడు నరేష్ బబ్లూ,జిల్లా ప్రధాన కార్యదర్శులు జగదీశ్వర్ రెడ్డి,గోవర్ధన్ రెడ్డి,జహీరాబాద్ అసెంబ్లీ ఎన్ఎస్యూఐ అధ్యక్షుడు విష్ణు, జహీరాబాద్ నియోజకవర్గ అన్ని మండలాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జి.కిరణ్ కుమార్ గౌడ్, సుభాష్ యాదవ్, సునీల్, రాఘవేంద్ర ముదిరాజ్, సీనియర్ యూత్ కాంగ్రెస్ నాయకులు నల్లా ప్రతాప్ రెడ్డి, రాజు నాయక్, నందకిశోర్, మాణిక్ తదితరులు పాల్గొన్నారు.



# మందకృష్ణ మాదిగను కలిసిన అడ్వకేట్ నక్క ప్రమోద్...



**కరీంనగర్ వెలుతురు జూలై 17:**
పద్మ శ్రీ అవార్డు గ్రహీత , ఎంఆర్పీఎస్ , వికలాంగుల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ ని కరీంనగర్ లో అడ్వకేట్ నక్క ప్రమోద్ మర్యాద పూర్వకంగా కలిసి , సత్కరించారు. ఈ సందర్భంగా దివ్యాంగులు పాఠశాలల, కళాశాలలలో ఎదుర్కొంటున్న సమస్యలను నక్క ప్రమోద్ ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ దృష్టికి తీసుకువెళ్లారు . మౌలిక వసతులు, ప్రత్యేక టాయిలెట్లు, రాంపులు, లిఫ్టల తో పాటు, అందుబాటులో బస్సులు వంటి సౌకర్యాల ఏర్పాటు కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని ఆయన కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో 15 శాతం ఎస్సీ రిజర్వేషన్, మాదిగ వర్గీకరణ శాతం అమలు జరిగేలా చూడాలని మందకృష్ణ మాదిగ ను కోరారు.

# ఈ నెల 21 నుంచి జరిగే పార్లమెంట్ సమావేశాల్లో బీసీ బిల్లు పెట్టాలి

**- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్**




**మిర్యాలగూడ వెలుతురు జూలై 17:**
ఈ నెల 21 నుంచి జరిగే పార్లమెంట్ సమావేశాల్లో బీసీ బిల్లు పెట్టాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎన్ఎస్పీ అతిథి గృహంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లపై చేసిన బిల్లును కేంద్ర ప్రభుత్వం యధావిధిగా ఆమోదించి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే విధంగా కృషి చేయాలన్నారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల పేరుతో అగ్రకులాలకు రాత్రికి రాత్రే 10 శాతం రిజర్వేషన్లు కల్పించారని బీసీ రిజర్వేషన్ విషయంలో ఎందుకు నాన్చివేత ధోరణి అవలంబిస్తున్నారని కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీశారు. తెలంగాణ ప్రాంత బీజేపీ యంపిలు కేంద్రం ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకొచ్చి బీసీ రిజర్వేషన్ బిల్లును ఆమోధించి తొమ్మిదవ షెడ్యూల్ లో చేర్చే విదంగా భాధ్యత తీసుకోవాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు,గుండెబోయిన నాగేశ్వరరావు యాదవ్,ఎర్రవెల్లి దుర్గయ్య, ఊరిబండి శ్రీనివాస్ యాదవ్,నక్క నాగరాజు,దోనేటి శేఖర్,సైదులు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# జనంపల్లి గురుకుల పాఠశాల ఆకస్మిక సందర్శన చేసిన లీగల్ టీమ్ సభ్యులు బత్తుల గణేష్



**రామన్నపేట వెలుతురు న్యూస్ జూలై 17**
మండలంలోని తెలంగాణ గురుకుల బాలికల పాఠశాల ను జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశాలనుసారం ఏర్పాటు చేసిన లీగల్ ఎయిడ్ క్లినిక్ లో భాగంగా లీగల్ టీమ్ సభ్యులు బత్తుల గణేష్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ కె.రాజు సమక్షంలో విద్యార్థులకి కల్పించే భోజన సదుపాయాన్ని ప్రిన్సిపాల్ సమక్షంలో పరిశీలించి, విద్యార్థులతో,ముఖాముఖిగా మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం పాఠశాల ప్రాంగణంలో పరిసరాల పరిశుభ్రత, వంట గది, మరుగుదొడ్లు, ఇతర వసతులు పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి న్యాయ సేవా అధికార సంస్థ ఉపయోగం, వినియోగం, సమస్యలు ఉంటే లీగల్ టీమ్ దృష్టికి తీసుకురావాలని తెలిపారు.

# రామన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల భీమ్ సింగ్ సందర్శన




**ఇంటర్మీడియట్ బోర్డ్ ప్రత్యేక అధికారి భీమ్ సింగ్.**

రామన్నపేట వెలుతురు న్యూస్ జూలై 17 ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంటర్మీడియట్ బోర్డు ప్రత్యేక అధికారి భీమ్ సింగ్ రామన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల సందర్శించడం జరిగినది. కమిషనర్ సూచనల మేరకు అధ్యాపక బృందానికి, మరియు విద్యార్థిని విద్యార్థులకు తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో భీమ్ సింగ్ ప్రభుత్వం కళాశాలలను ఏ విధంగా బలోపేతం చేయాలి, ప్రవేశాల సంఖ్యను పెంచాలి అని వివరించారు. తర్వాత అధ్యాపకులకు మరియు విద్యార్థులకు ఉన్నటువంటి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు కొన్ని గ్రామాల నుండి రామన్నపేట పట్టణానికి బస్సులు లేవని వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రిన్సిపల్ ప్రసూనాదేవి, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# వైదిక పాఠశాలల అభివృద్ధే మా లక్ష్యం

- మహామండలేశ్వర్ సిద్దేశ్వరానందగిరి
- శిక్షణ పూర్తిచేసిన విద్యార్థులకు సన్మానం
- ఆరేళ్ల శిక్షణ అనంతరం ఘన సన్మానం
- శ్రీ దత్తగిరి ఆశ్రమ పీఠాధిపతి, మహామండలేశ్వర్ సిద్దేశ్వరానందగిరి మహారాజ్ వెల్లడి..



**జహీరాబాద్ వెలుతురు జూలై 17:**
హిందూ దేవాలయాల పరిరక్షణతో పాటు ధార్మిక సేవలు, వైదిక విద్యా అభివృద్ధి కోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నట్లు ఝరాసంగం మండల పరిధిలోని బర్దిపూర్ శ్రీ దత్తగిరి ఆశ్రమ పీఠాధిపతి, మహామండలేశ్వర్ సిద్దేశ్వరానందగిరి మహారాజ్ వెల్లడించారు. అన్ని వర్గాల వారికి వేద విద్య అందించాలన్న లక్ష్యంతో ఆశ్రమ పరిధిలో వైదిక పాఠశాలలను విస్తరిస్తున్నామని పేర్కొన్నారు.గురువారం ఆశ్రమంలో గత ఆరు సంవత్సరాలుగా వేద శిక్షణ పొందిన విద్యార్థులను ఘనంగా సన్మానించారు. వారికి బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు. అలాగే ఈ ఏడాది నూతనంగా చేరిన 40 మంది విద్యార్థులకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ అల్లాడి వీరేశం మాట్లాడుతూ, వేద విద్య అనేది సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తుందన్నారు. యువతలో ధార్మిక చైతన్యం పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో మాతృశ్రీ అనసూయ మాత, నందినిగిరి మాత, ఉత్సవ కమిటీ సభ్యులు రమేష్ పాటిల్, కోట శ్రీనివాస్, బి. కృష్ణ, నాగన్న పాటిల్, ఓంకార్, బసవరాజ్ పాటిల్, ఎల్లన్న, వైదిక పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా యువజన నాయకులు కేతవత్ జన్మదిన వేడుకలు

- బంజారా సేవ సంఘం ఆధ్వర్యంలో మోహన్ రాథోడ్ కు ఘన సన్మానం





**జహీరాబాద్ వెలుతురు జూలై 17:**
జహీరాబాద్ నియోజకవర్గ యువజన నాయకులు, గిరిజన ముద్దుబిడ్డ, శేకపూర్ తాండవాసి కేతవత్ మోహన్ రాథోడ్ జన్మదిన వేడుకలు గురువారం నాడు పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనిలో బంజారా సేవ సంఘ్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. స్థానిక కోర్టు పబ్లిక్ ప్రదిక్యూటర్ సుభాష్ రాథోడ్ ముఖ్య అతిథిగా హాజరై పూలమాల శాలువకప్పి ఘనంగా సన్మానించి బీఎస్సెస్ బృందంతో స్వీయ చిత్ర పటాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా స్థానిక కోర్టు పిపి సుభాష్ రాథోడ్ మాట్లాడుతూ జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న మోహన్ రాథోడ్ శేష జీవితం ఆయుష్షు ఆరోగ్యాలతో ఉండి జీవితంలో ఎంతో ఎత్తుకు ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మాజీ సిడిసి చైర్మన్ కిషన్ రావు పవార్, టిబెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ తులసి రామ్ రాథోడ్, మాజీ కౌన్సెలర్ మోతి రామ్ రాథోడ్, పార్లమెంట్ కాంగ్రెస్ ఎస్టీ ఇంచార్జ్ భానోత్ రాజు నాయక్, , అల్ ఇండియా బంజారా సేవ సంఘం సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్, మాజీ ఎంపీటీసీ ప్రేమసింగ్ బానోత్, మాజీ సర్పంచులు కేసు సింగ్ రాథోడ్,గోపాల్ బానోత్, నారాయణ్ జాదవ్, రాంశెట్టి, శేఖర్, గోవింద్ రాథోడ్, బంజారా సేవా సంఘం నాయకులు బానోత్ రాజు నాయక్, విజయ్ రాథోడ్, భీంరావ్ రాథోడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బానోత్ వాసు నాయక్, జైసింగ్ రాథోడ్, రఘు నాథ్, మాజీ ఆర్మీ రాంసింగ్ రాథోడ్, సికిందర్ రాథోడ్, తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ న్యాయ దినోత్సవం సందర్భంగా ఎంపీ న్యాయవాది రఘునందన్ రావు కు ఘన సన్మానం.



**మెదక్ తూప్రాన్, జూలై 17 న్యూస్ :**
అంతర్జాతీయ న్యాయ దినోత్సవం సందర్భంగా గురువారం నాడు సీనియర్ జర్నలిస్టు లయన్ డాక్టర్ సీఆర్.జానకిరాం అధ్వర్యంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు ను క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శు భాకాంక్షలు తెలుపుతూ ఘనంగా శాలువాతో సన్మానించి సత్కరించారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ గడ్డం ప్రశాంత్ కుమారు పటేల్ భారతీయ జనతా పార్టీ సోషల్ మీడియా ఇంచార్జి వడ్ల వెంకటేష్ చారి,కమ్మరి శ్రీనివాస్ చారి, తదితరులు పాల్గొన్నారు.

## టాస్క్ ద్వారా నిరుద్యోగ యువతకు శిక్షణ

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 17**
టాస్క్ ద్వారా జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు వివిధ ప్రాధాన్యత రంగాలలో నైపుణ్య శిక్షణ అందించి ఉపాధి, ఉ ద్యోగ అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని టాస్క్ కేంద్రాన్ని జిల్లా ఉపాధి కల్పన అధికారి రవికృష్ణ, టాస్క్ రీజనల్ సెంటర్ మేనేజర్ జి.సాయికుమార్ లతో కలిసి ప్రపంచ యూత్ స్కిల్ డే పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ టాస్క్ కేంద్రం ద్వారా జిల్లాలోని నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ ఉచితంగా అందించి వివిధ ఉపాధి, ఉద్యోగాలలో రాణించేలా ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 15వ తేదీన ప్రపంచ యూత్ స్కిల్ డే సందర్భంగా చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ పోటీలలో గెలుపొందిన మేఘన- చిత్రలేఖనం, అంజలియాదవ్-వ్యాసరచన లకు బహుమతులు అందించడం జరిగిందని తెలిపారు. టాస్క్ ద్వారా అందిస్తున్న ఉచిత నైపుణ్య శిక్షణను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# బడుగు బలహీన వర్గాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

- జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామి
- ఇందిరమ్మ రాజ్యం, ప్రజా పాలనలో రాష్టం బ్రహ్మాండమైన అభివృద్ధి కొనసాగుతుంది
- బ్యాంకు లింకేజీ 391 మహిళా సంఘాలకు 35 కోట్ల 13 లక్షలు
- వడ్డీ లేని రుణాలు 4 కోట్ల 37 లక్షలు
- ప్రమాద బీమా 04 మెంబర్స్ 40 లక్షలు
- లోన్ బీమా 24 లక్షల 60 వేలు
- మెదక్ జిల్లా వ్యాప్తంగా నూతన రేషన్ కార్డులు 9,964 జారీ , 34,730 అదనంగా పేర్లు నమోదు
- కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ప్రజా పాలనలో ప్రజల సమస్యలకోసం కంకణ బద్ధులై పనిచేస్తున్నా.
- మహిళలు ఆర్థిక స్వాలంబన సాధించాలని ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం పావలా వడ్డీ, వడ్డీ లేని రుణాలు ఇచ్చే కార్యక్రమం చేపట్టింది
- తెలంగాణ ప్రభుత్వ కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగారాలు మరియు గనులు & భూగర్భ శాస్త్ర మరియు మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు డాక్టర్ జి. వివేక్ వెంకటస్వామి
- మహిళా సంఘ సభ్యులకు చెక్కులు, రేషన్ కార్డ్స్ పంపిణీ చేసిన జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామి



**మెదక్ వెలుతురు జూలై 17:**
మెదక్ కలెక్టరేట్ లో నిర్వహించిన ఇందిర మహిళ శక్తి సంబరాలలో కార్మిక, ఉపాధి, గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి,మెదక్ ఎంపీ రఘునందన్ రావు మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డి,జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్ పర్సన్ సుహాసిని రెడ్డి కలెక్టర్ రాహుల్ రాజ్ పాల్గొన్నారు.. ముందుగా ఇందిరా మహిళా శక్తి సంబరాలను మంత్రివర్యులు జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ మహిళల ఆర్థిక స్వాలంబన కోసం ఇచ్చిన ఆరు గ్యారెంటీ ల కోసం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు ఉచిత మహిళ బస్సు, గ్యాస్. సబ్సిడీ. తదితర సంక్షేమ కార్యక్రమాలు ఉన్నాయన్నారు. మహిళలకు మహిళ క్యాంటీన్లో ఎలక్ట్రిక్ బస్సులు పెట్రోల్ పంపులు ఇస్తున్నామన్నారు. మహిళలు పట్టుదలతో పని చేస్తారు అనుకున్నది సాధిస్తారు బ్యాంకులు అందుకే ముందుకు రావడం జరిగిందని వివరించారు.వడ్డీ లేని రుణాలు మహిళలకే వెళ్లినప్పుడు కుటుంబం బాగుపడుతుంది తదనంతరం రాష్ట్రం బాగుపడుతుంది దేశం బాగుపడుతుందని చెప్పారు. 6 గ్యారంటీలు సరిగా అమలు చేస్తున్నారా లేదా అనేది రివ్యూ చేయాలని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారని పేర్కొన్నారు.ఇందిరాగాంధీ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు మహిళలకు మేలు చేయాలనే గరీబి హటావో స్కీం తీసుకొచ్చిందన్నారు. కేంద్రం నుంచి మాట్లాడి తెలంగాణకు నిధులు తీసుకురావాలని మెదక్ ఎంపీ ని కోరారు....మన రాష్ట్రం నుంచి టాక్స్ కేంద్రాన్ని కడుతున్నాం..ముఖ్యమంత్రి మాట ప్రకారం ఇందిర మా ఇల్లు ఇవ్వడం జరిగిందన్నారు. 10 సంవత్సరాలు గత ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ లు ఇవ్వలేదు.కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మెదక్ జిల్లా వ్యాప్తంగా 9 వేల ఇవ్వడం జరిగింది..60 వేల కోట్ల అప్పులు ఉన్న రాష్ట్రాన్ని బి అర్ ఎస్ ప్రభుత్వం ఎనిమిది లక్షల కోట్లకు తీసుకెళ్లిందనీ ఖజానా మొత్తం ఖాళీ చేసిందని వివరించారు.కార్మిక, ఉపాధి, గనుల శాఖమంత్రి వివేక్ వెంకటస్వామి ఖజానా ఖాళీ.అయినా .కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఖజానా చూస్తే అప్పులే ఉన్నాయన్నారు..ఖజానా ఖాళీ ఉన్నప్పుడు ఇందిరమ్మ ఇండ్లు ఎలా ఇస్తారని ప్రతిపక్షాలు ప్రశ్నించిన ముఖ్యమంత్రి ఇచ్చిన మాట ప్రకారం ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరిగిందని తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ మహిళలు కోటీశ్వరులు కావాలని బ్యాంకు లింకేజ్ కల్పించడం జరిగిందన్నారు మహిళా సంక్షేమానికి గత సంవత్సర కాలంలో .జిల్లా వ్యాప్తంగా 100 కోట్లు రుణాలు ఇవ్వడం జరిగింది.. వడ్డీ లేని రుణాలు మెదక్ నియోజకవర్గంలో4కోట్లు పై బడి రిలీజ్ చేయడం జరుగుతుందని,ప్రమాద బీమా నలుగురికి ఇవ్వబోతున్నాం అని చెప్పారు.మూడు నెలల రేషన్ బియ్యం పంపిణీ చేయడం జరిగిందన్నారు. కొత్త రేషన్ కార్డులు 4390 మందికి ఇవ్వబోతున్నాం.. అని వివరించారు. రేషన్ కార్డు లో మార్పులు చేర్పులు చేస్తున్నాం... జిల్లా వ్యాప్తంగా 9964. మందికి కొత్త రేషన్ కార్డు ఇవ్వబోయితున్నాం.. అని అన్నారు. అలాగే రెండు లక్షల 16 వేల మంది రేషన్ బియ్యం ఇచ్చామన్నారు. ఈ సందర్భంగా మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావ్ మాట్లాడుతూ మహిళా పురోభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని.బ్యాంక్ లింకేజ్ ద్వారా 35 కోట్లు మెదక్ నియోజకవర్గంలో వడ్డీ లేని రుణాలు నాలుగు కోట్ల ఇవ్వడం జరుగుతుంది అన్నారు. మెదక్ ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ. సునీత విలియమ్స మల్హోత్రా పూర్ణను ఆదర్శంగా తీసుకోవాలని స్వయం సహాయక సంఘాల



మహిళలు ఇంటికి పరిమితం కావద్దన్నారు స్వయం సంఘాల మహిళలు రాజకీయాలకు రావాలని హితవు.. పలికారుఅన్నిరంగాలలో మహిళలు మగవారికి దీటుగా ముందుకు వెళుతున్నారు...33 శాతం రిజర్వేషన్ మహిళలు ఉపయోగించుకోవాలని తెలిపారు కేంద్రము రాష్ట్రమిచ్చిన రుణాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి..బెల్ట్ షాపు నుండి గ్రామాలను రక్షించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు ఇవ్వడం జరుగుతుంది..లబ్ధిదారులకు తగ్గట్టుగా కొత్త రేషన్ దుకాణాలను ఏర్పాటు చేయాలని ఎంపీ కోరారు. గ్రంధాలయ చైర్మన్ చిలుమల సుహాసిని రెడ్డి మాట్లాడుతూ మహిళా సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్వయం సహాయక సంఘాలు ఆర్థిక పరిపుష్టిని సాధించాలని , అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తుంది అన్నారు. ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడుతూ మహిళా సంఘాలు ప్రభుత్వం అందిస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకొని లబ్ధి పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్ ,డిఆర్డిఓ పిడి శ్రీనివాసరావు, అడిషనల్ పిడి సరస్వతి,మెదక్ ఆర్ డి ఓ రమాదేవి, మెదక్ తాసిల్దార్ లక్ష్మణ్ బాబు, హవేలీఘన్పూర్ తాసిల్దార్ సింధూ రేణుక,స్వయం సహాయక సంఘ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# తాటి చెట్లు కనపడిన చోటల్లా నరికివేస్తున్నారు కాకులు గుడ్లు పెట్టే ఆవాసం తాటి చెట్లు

కాకులు లేకపోతె వేప చెట్లు లేవు, వేప చెట్లు లేకపోతే మిగిలిన పక్షి

జాతికి ఆవాసం ఉండదు, ఎత్తయిన చెట్ల కొమ్మల మీదే తేనెటీగలు తుట్టు కడతాయి, నూటికి తొంబయి శాతం పక్షుల విసర్జన నుండే చెట్లు మొలకెత్తాయి.

చెట్లు లేకపోతే వర్షాలు పడవు, చెట్ల గాలి యొక్క రసాయనిక చర్య వలనే మేఘ మధనం జరిగి వర్షాలు పడతాయి, వర్షాలు లేకపోతే చిత్తడి నేల వుండదు, చిత్తడి నేల లేకపోతే గొంగళి పురుగు సీతా కొక చిలుక గా రూపాంతరం చెందదు

సీత కొక చిలుక పువ్వుల మకరందం గ్రోలుతూ రాల్చే పుప్పొడి వలనే మరొక మొక్క మొలకేత్తుతుంది. సీతాకోక చిలుకలు లేని భూమిని మనం ఊహించలేమని శాస్త్రవేత్తలు చెబుతున్నారు

ఆలోచిస్తుంటే ఆందోళనగా బెంగగా ఉంది రాను రాను ఈ భూగోళం ఎంకానుంది మన భవిష్యత్తు తరాలకు మనం ఏం ఇవ్వబోతున్నాము అని

దయచేసి అందరికీ ఒక్కటే విన్నపం ఉన్న చెట్లని భాద్యతగా సంరక్షించుదాం, కొత్తగా కనీసం ఇంటికి రెండు మొక్కలనైన పెంచుదాం అని ఈరోజే ప్రతిజ్ఞ తీసుకొనే ఆచరణలో పెడుదాం...

భవిష్యత్ తరాలకి ఒక ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందిద్దాం.



# మంత్రిని కలిసిన జేఏసీ చైర్మన్



**మెదక్ వెలుతురు జూలై 17:**
మెదక్ జిల్లాను రాజన్న జోన్ నుంచి తొలగించి చార్మినార్ జోన్ లో కలపాలని ఉద్యోగుల జేఏసీ చైర్మన్ దొంత నరేందర్, కో చైర్మన్లు మహేందర్ గౌడ్, మినీకే రాజ్ కుమార్లు, స్థానిక శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ తో కలిసి జిల్లా ఇన్చార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకట్ స్వామి కి వినతి పత్రం అందజేశారు. మెదక్ జిల్లా రాజన్న జోన్లో ఉండడం వలన జిల్లా లోని విద్యార్థులు నిరుద్యోగులు ప్రభుత్వం చేపట్టే నియమకాలలో ఉద్యోగులు పదోన్నతులలో తీవ్రంగా నష్టపోతున్నారని, జరిగిన సాధారణ ఎన్నికల మునుపు నర్సాపూర్ ప్రచార సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని గుర్తు చేశారు. జిల్లాలోని ప్రజలు ఏ విధంగా నష్టపోతున్నరో మంత్రికి వివరించారు. జిల్లా ప్రజల ఆకాంక్షల మేరకు జిల్లాను చార్మినార్ జోన్లో కలపాలని తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో టీఎన్జీవో జిల్లా సహా అధ్యక్షులు ఎండి ఇక్బాల్ పాషా, ఉపాధ్యక్షులు ఎండి ఫజులుద్దీన్, మెదక్ యూనిట్ అధ్యక్షులు ఆరేళ్ల రామా గౌడ్, ట్రేస నాయకులు లక్ష్మణ్, పంచాయతీ కార్యదర్శుల ఫోరం నాయకులు కాయితి సంతోష్, ప్రభాకర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ-ఉపాధి కార్యక్రమం

**- జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ అధికారి నీరటి రాజేశ్వరి**

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 17**

జిల్లాలోని నిరుద్యోగ యువతకు మైనార్టీ సంక్షేమశాఖ - తెలంగాణ మైనార్టీస్ స్టడీ సర్కిల్-హైదరాబాద్ ద్వారా ఉచిత శిక్షణ-ఉపాధి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ అధికారి నీరటి రాజేశ్వరి ఒక ప్రకటనలో తెలిపారు. బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ఇన్సూరెన్స్ రంగాలలో శిక్షణ ఉపాధి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అర్హులైన నిరుద్యోగ మైనార్టీ (ముస్లిం, క్రైస్తవ, సిక్కు, జైన్, పార్సీ, బౌద్ధ) యువత ఈ నెల 18వ తేదీ నుండి ఆగస్టు 18వ తేదీ వరకు అవసరమైన డాక్యుమెంట్లతో జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ కార్యాలయం / హైదరాబాద్ లోని టి.జి.ఎం.ఎస్.సి. కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు. అభ్యర్థులు గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుండి పూర్తి కాలం గ్రాడ్యుయేషన్ / పోస్ట్ గ్రాడ్యుయేషన్ (డిస్టెన్స్ విద్య అంగీకరించబడదు) చేసి ఉండాలని, గ్రాడ్యుయేషన్లో కనీసం 50 శాతం మార్కులు కలిగి ఉండాలని, 26 సం?ల లోపు వయస్సు, తల్లిదండ్రుల వార్షిక ఆదాయం 5 లక్షల రూపాయల లోపు ఉండాలని తెలిపారు. అభ్యర్థులు గూగుల్ ఫామ్ https://forms.gle/oAa8kToUSz3XvDvcA లో / జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ కార్యాలయంలో నమోదు చేసుకోవచ్చని, వివరాలకు 040-23236112, ఈ-మెయిల్ directormscccte-langana@gmail.com లో కార్యాలయ పని వేళలు ఉదయం 10.30 గం॥ల నుండి సాయంత్రం 5 గం॥ల వరకు సంప్రదించవచ్చని తెలిపారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## ఆరోగ్యశ్రీ పథకంతో అనాథ పిల్లలకు రక్షణ

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 17**

అనాథ పిల్లల రక్షణ, ఆరోగ్య సంరక్షణ కొరకు ఆరోగ్య పథకం వర్తింపజేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్ జిల్లా మహిళ, శిశు, వయోవృద్ధులు, దివ్యాంగులు, ట్రాన్స్‌జెండర్ల సంక్షేమశాఖ అధికారి రౌ?ఖాన్, బాలల సంరక్షణ సమితి అధికారి ఆనంద్ లతో కలిసి అనాథ పిల్లలకు ఆరోగ్యశ్రీ కార్డులను అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని బాలల పరిరక్షణ సమితి పరిధిలోని బాలల సంరక్షణ కేంద్రాలలో ఆశ్రయం పొందుతూ సంరక్షణ, రక్షణ అవసరం ఉన్న అనాథ పిల్లలందరికీ ఆరోగ్య సేవలు ఉచితంగా అందాలనే ఉద్దేశ్యంతో ఆరోగ్యశ్రీ కార్డులు అందించడం జరిగిందని తెలిపారు. ఆరోగ్యశ్రీ ట్రస్ట్ సి.ఈ.ఓ., వైద్యశాఖ సహకారంతో జిల్లా బాలల పరిరక్షణ విభాగం, జిల్లా సంక్షేమశాఖ సమన్వయంతో జిల్లాలోని 6 సంరక్షణ కేంద్రాలలో ఆశ్రయం పొందుతున్న 85 మంది అనాథ పిల్లలకు ఆరోగ్యశ్రీ కార్డులను అందించామని తెలిపారు. ఈ కార్డు ద్వారా బాలలు రాష్ట్రంలో ఎక్కడైనా 10 లక్షల రూపాయల వరకు ఉచితంగా కార్పొరేట్ వైద్యం పొందేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆరోగ్యశ్రీ సమన్వయకర్త డా? రాధిక, సిబ్బంది పాల్గొన్నారు.

## ఒప్పంద పద్ధతిన పోస్టుల భర్తీకి చర్యలు

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 17**

తెలంగాణ వైద్య విధాన పరిషత్ - జిల్లా ఆసుపత్రుల ప్రధాన కార్యాలయం పరిధిలోని ఆసుపత్రులలో ఒప్పంద సేవల పద్ధతిలో పోస్టులు భర్తీ చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. 9 సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్టులు (జనరల్ మెడిసిన్-2, గైనకాలజిస్ట్-2, అనస్తీషియాలజీ-2, జనరల్ సర్జరీ-1, పిడియాట్రిక్స్-2) పోస్టులు భర్తీ చేయడం జరుగుతుందని, ఎం.బి.బి.ఎస్. తో పాటు సంబంధిత స్పెషాలిటీలో డిగ్రీ / డిప్లొమా కలిగి ఉండి, మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాలో నమోదు కాబడి ఉండాలని తెలిపారు. అభ్యర్థులు ఈ నెల 19వ తేదీ ఉదయం 10.30 గం?లకు జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని ఎఫ్-24లో గల జిల్లా ఆసుపత్రుల పర్యవేక్షకులు, ప్రధాన కార్యాలయంలో నిర్వహించనున్న వాక్-ఇన్-ఇంటర్వ్యూకు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లు, నకలు ప్రతులతో హాజరు కావాలని, వివరాలకు www.mancherial.telangana.gov.in వెబ్సైట్లో సంప్రదించాలని తెలిపారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## గిరిజన సంక్షేమశాఖలో సి.ఆర్.టి.ల నియామకానికి దరఖాస్తుల స్వీకరణ సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ-ఉట్నూర్ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 17**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని గిరిజన సంక్షేమశాఖలో సి.ఆర్.టి.ల నియామకానికి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ-ఉట్నూర్ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా ఒక ప్రకటనలో తెలిపారు. 1వ తరగతి నుండి 7వ తరగతి వరకు (వరుసగా 4 సంవత్సరాలు) ఏ జిల్లా నందు చదివిన అభ్యర్థులు ఆ జిల్లా స్థానిక అభ్యర్థులుగా పరిగణించబడతారని, ఇంటర్మీడియట్, డి.ఈడి., టి.ఈ.టి. పేపర్-1 తప్పనిసరిగా ఉత్తీర్ణులై ఉండాలని, అభ్యర్థులను వ్రాత పరీక్ష, మౌఖిక పరీక్ష ద్వారా ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. స్థానిక గిరిజన అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందని, బాలికల పాఠశాలలలో మహిళ అభ్యర్థులను నియమించడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులు ఈ నెల 18వ తేదీ నుండి 23వ తేదీ సాయంత్రం 5గం॥ల లోపు జిల్లా గిరిజన సంక్షేమశాఖ శాఖ కార్యాలయంలో దరఖాస్తుతో సరైన ధృవపత్రాలు జతపరిచి సమర్పించాలని, ఈ నెల 25వ తేదీన వ్రాత పరీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# వన మహోత్సవం లక్ష్యాలను పూర్తిగా సాధించాలి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 17**

భావి తరాలకు సమతుల్య వాతావరణాన్ని అందించేందుకు ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవం-2025 కార్యక్రమంలో భాగంగా జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను పూర్తిగా సాధించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని భీమారం మండల కేంద్రంతో పాటు అర్కెపెల్లి గ్రామంలోని మండల పరిషత్ ఆంగ్ల మాధ్యమ ప్రాథమిక పాఠశాల ఆవరణలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి మధుసూదన్ లతో కలిసి 2వేల మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించడం బాధ్యతగా తీసుకోవాలని, జిల్లాకు కేటాయించిన వన మహోత్సవ లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాధించాలని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థల ఆవరణలలో, ఖాళీ ప్రదేశాలలో మొక్కలు నాటాలని తెలిపారు. పాఠశాలలోని తరగతి గదులు, వంటశాల, పరిసరాలను పరిశీలించి విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. పాఠశాలలో విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు గల ఆహారాన్ని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, నాణ్యమైన విద్యాబోధన అందించాలని తెలిపారు. విద్యార్థుల హాజరు శాతం పెంపొందించడంతో పాటు విద్యార్థుల సంఖ్య పెంచేందుకు ఉపాధ్యాయులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మండల కేంద్రంలో నిర్మితమవుతున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి మూత్రశాలల నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలు, భోజనం నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి మధ్యాహ్న భోజనం మెనూ, విద్యాబోధన అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల, వసతిగృహాలను సందర్శించి భోజనశాల, 8వ తరగతి గదులను సందర్శించి మరమ్మత్తులకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్యను పెంపొందించాలని, బడి బయట ఉన్న పిల్లలు, మధ్యలో బడి మానివేసిన పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులకు విద్య ఆవశ్యకతను వివరించి పిల్లలు తిరిగి పాఠశాలకు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని, ఆహారం తయారీ సమయంలో తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యావసర సరుకులు వినియోగించాలని, వంట చేసే వారు శుభ్రత నిబంధనలు పాటించాలని, విద్యార్థులకు శుద్ధమైన త్రాగునీటిని అందించాలని తెలిపారు. ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు సకల సౌకర్యాలను కల్పించడం జరిగిందని తెలిపారు. ప్రతి పాఠశాలలో త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, ప్రహరీగోడ, వంటశాల ఇతర అన్ని మౌళిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. వర్షాకాలం కావడంతో పాఠశాలలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బంధీగా చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# బనకచర్లపై తలోమాట చెప్పడం సరికాదు

**● ఎజెండాలోని ఇతర అంశాలపై కేంద్రం నిపుణుల కమిటీని నియమించింది, ● గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏపీతో కుమ్మక్కై క్రిష్ణా నీటిని తాకట్టు పెట్టింది, ● జల వివాదాలపై ఇరు రాష్ట్రాల సీఎంల మీటింగ్ కేంద్ర తొలి విజయం, ● ఏళ్ల తరబడి నెలకొన్న జలవివాదాలను సామరస్యంగా పరిష్కరించుకోవాలన్నదే కేంద్ర అభిమతం, ● కేంద్రానికి ఇరు రాష్ట్రాలు సమానమే, ● బీజేపీలో గ్రూపుల్లేవ్ ఉన్నదల్లా మోదీ గ్రూపే, ● పార్టీ కోసం కష్టపడే వారందరికీ నిధులిస్తున్నా, ● గ్రూపుల పేరుతో రాజకీయాలు చేస్తే టిక్కెట్లు ఇచ్చే ప్రసక్తే లేదు, ● పార్టీ కోసం పనిచేయకుండా బండి సంజయ్ వర్గమని మాట్లాడినా టిక్కెట్లు రావు, ● ఫోన్ ట్యాపింగ్ కేసులో 24న సిట్ ముందు విచారణకు హాజరవుతున్నా, ● కాళేశ్వరంలో ఏ స్థాయిలో అవినీతి జరిగిందో అధికారుల అక్రమాస్తులే నిదర్శనం, ● కాళేశ్వరంలో కేసీఆర్ కుటుంబం భారీ ఎత్తున దోచుకుంది, ● సైకిళ్ల పంపిణీ చాలా మంచి కార్యక్రమం, ● టెన్త్ చదివే వాళ్లందరికీ సైకిళ్లను పంపిణీ చేస్తా, ● హుజూరాబాద్ లో గ్రూపు తగదాలు, కాళేశ్వరం, బనకచర్లపై కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హాట్ కామెంట్స్**



**హుజూరాబాద్ వెలుతురు జూలై 17:**

బనకచర్ల విషయంలో ఇరు రాష్ట్రాలు తలో మాట చెప్పడం ఏ మాత్రం సరికాదని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇరు రాష్ట్రాల మధ్య ఏళ్ల తరబడి నెలకొన్న జల వివాదాలను సామరస్య పూర్వకంగా పరిష్కరించుకోవాలనే ఉద్దేశంతోనే కేంద్రం ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సమావేశం నిర్వహించిందన్నారు. ఇరు రాష్ట్రాలు వేర్వేరు ఎజెండాలతో సమావేశానికి హాజరయ్యానని, అయినప్పటికీ ఆయా ఎజెండాలలోని అంశాలపై నిపుణులు, ఉన్నతాధికారులతో ఎక్స్ పర్ట్ కమిటీని నియమించిందన్నారు. కేంద్రం సాధించిన తొలి విజయమిది అని పేర్కొన్నారు. గురువారం రోజున హుజూరాబాద్ లో సైకిళ్ల పంపిణీ కార్యక్రమానికి హాజరైన బండి సంజయ్ స్థానికంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, స్థానిక నేతలతో కలిసి మాట్లాడారు. ఏమన్నారంటే......

సంతోషదాయకం. కేంద్రం ఈ విషయంలో పెద్దన్న పాత్ర పోషిస్తుందని సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను పూర్తిగా స్వాగతిస్తున్నా. ఏళ్ల తరబడి రెండు రాష్ట్రాల మధ్య జల వివాదాలున్నాయి. దీనిన బూచిగా చూపి కొన్ని రాజకీయ పార్టీలు రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్నాయి. అందుకే ఈ వివాదాల పరిష్కారం కోసం కేంద్రం ఫెసిలిటేటర్ పాత్రను పోషించింది. నిన్న మీటింగ్ తరువాత రెండు రాష్ట్రాల సీఎం, మంత్రులు బనకచర్లపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేయడం ఆశ్చర్యమేసింది. లోపల ఏం జరిగిందో ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు స్పష్టం చేయాలి. నిన్న కేంద్ర ప్రభుత్వం ఒక ప్రకటన విడుదల చేసింది. వాస్తవానికి రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు వేర్వేరుగా సొంత ఎజెండాతో మీటింగ్ కు వెళ్లారు. కేంద్రానికి ఇరు రాష్ట్రాలూ సమానమే. సమస్యను సామరస్యంగా పరిష్కరించుకోవాలనే ఉద్దేశంతోనే ఇరు రాష్ట్రాల సీఎంతో మీటింగ్ పెట్టింది. ఇది కేంద్రం సాధించిన విజయం. కేంద్రానికి సొంత ఎజెండా లేదు. ఇరు రాష్ట్రాల మధ్య నెలకొన్న సమస్యలను పరిష్కరించుకోవాలన్నదే కేంద్ర ఉద్దేశం. ఇరు రాష్ట్రాల ఎజెండాలను పరిశీలించిన కేంద్ర ప్రభుత్వం ఏ రాష్ట్రానికి అన్యాయం జరగకూడదనే ఉద్దేశంతో ఆయా ఎజెండాలలోని అంశాలపై ఉన్నతాధికారులు, నిపుణులతో కూడిన కమిటీని నియమించింది. ఇరు రాష్ట్రాల ప్రభుత్వాలు వెంటనే ఆ కమిటీ ముందు హాజరై ఆయా అంశాలపై అభ్యంతరాలను వ్యక్తం చేయాలని కోరుతున్నా. కేంద్రం ఇంత మంచి నిర్ణయం తీసుకున్నా కనీసం ఇరు రాష్ట్రాల సీఎంలు కనీసం క్రుతజత తెలపకపోవడం వారి విజతకే వదిలేస్తున్నా. జల వివాదాలపై బీఆర్ఎస్ చేస్తున్న ఆరోపణలు విడ్డూరం. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏపీలో నాటి ప్రభుత్వంతో కుమ్మక్కై క్రిష్ణా జలాలను ఏపీకి తాకట్టు పెట్టారు. ఈ ప్రభుత్వం కూడా అదే పంథాలో ఉన్నట్లుంది. అందుకే రెండు పార్టీలు కలిసి బనకచర్లపై లేనిపోని వివాదాలు సృష్టిస్తూ రాజకీయ లబ్ది పొందాలనుకుంటున్నాయి. ఈ రెండు పార్టీల పాలనవల్ల తెలంగాణ ప్రజలకు ఒనగూరిందేమీలేదు. బీసీల రిజర్వేషన్ల విషయంలో బీజేపీ స్టాండ్ చాలా క్లియర్ గా ఉంది. 42 శాతం రిజర్వేషన్లను పూర్తిగా బీసీలకే అందజేస్తానంటే కేంద్రాన్ని ఒప్పించి బిల్లును ఆమోదించే బాధ్యతను మేం తీసుకుంటాం. అట్లా కాకుండా 42 శాతం రిజర్వేషన్లలో 10 శాతం రిజర్వేషన్లు ముస్లింలకు ఇస్తానంటే ఒప్పుకునే ప్రసక్తే లేదు. బీసీల ముసుగులో తెలంగాణలో ముస్లింలందరికీ నూటికి నూరుశాతం రిజర్వేషన్లు అందించే కుట్ర జరుగుతోంది. రాష్ట్రంలో 51 శాతం బీసీ జనాభా ఉంది. అందులో 32 శాతం మాత్రమే రిజర్వేషన్లు ఇస్తాననడం ఎంత వరకు కరెక్ట్? అందులోనూ మోదీ ప్రభుత్వం ఇప్పటికే 27 శాతం రిజర్వేషన్లను బీసీలకు అమలు చేస్తోంది. ఇక కాంగ్రెస్ బీసీలకు ఒనగూరిస్తోంది ఏమిటి? కొండను తవ్వి ఎలుకను పట్టినట్లుంది. గతంలో ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తేనే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీసీ స్థానాల్లో ముస్లింలు పోటీ చేసి బీసీల పొట్ట కొట్టారు. ఇక 10 శాతం రిజర్వేషన్లను ముస్లింలకు అమలు చేస్తే ఇక స్థానిక సంస్థల్లో బీసీలకు తీవ్రమైన అన్యాయం జరగబోతోంది. బీసీ సంఘాలు వీటిని గమనించాలని కోరుతున్నా. కాళేశ్వరం ప్రాజెక్టులో ఇరిగేషన్ అధికారుల అవినీతిని చూస్తే కళ్లు బైర్లు కమ్ముతున్నాయి. ఏసీబీ దాడుల్లో వందల కోట్లు పట్టుపడుతున్నాయి. కాళేశ్వరంలో అంచనాల పెంచి ఏ విధంగా బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతికి పాల్పడిందో వీళ్లను చూస్తే అర్ధమైతోంది. ఇవిగాకాకుండా డ్రగ్స్, ఫోన్ ట్యాపింగ్, ఫార్ములా ఈ రేస్ సహా కేసీఆర్ కుటుంబంపై ఎన్నో అవినీతి కేసులున్నా... గత 19 నెలలుగా ఒక్కటంటే ఒక్క కేసు విషయంలోనూ కేసీఆర్ కుటుంబాన్ని దోషులుగా తేల్చలేకపోయింది. ఎందుకంటే కాంగ్రెస్, బీఆర్ఎస్ ఆడుతున్న డ్రామాలకు ఇది నిదర్శనం. రెండు పార్టీలు కుమక్కయ్యాయి. తక్షణమే కాళేశ్వరంసహా బీఆర్ఎస్ అవినీతి స్కాంలపై సీబీఐ విచారణ కోరితే జరిపేందుకు కేంద్రం సిద్ధంగా ఉంది. ఫోన్ ట్యాపింగ్ విషయంలో ఈనెల 24న విచారణకు రావాలని సిట్ పోలీసుల నుండి సమాచారం వచ్చింది. ఈనెల 24న విచారణకు హాజరవుతా. ఫోన్ ట్యాపింగ్ విషయంలో నాకు తెలిసిన వాస్తవాలన్నీ సిట్ ముందుంచుతా. భారతీయ జనతా పార్టీలో ఏ గ్రూపు లేదు. ఉన్నదల్లా మోదీ గ్రూప్. బీజేపీ గ్రూప్. బీజేపీలో ఈ వర్గం ఆ వర్గమంటూ ఉండదు. జెండా కోసం, పార్టీ కోసం పనిచేయాలి. అంతే తప్ప వ్యక్తి కోసం పనిచేస్తే ప్రోత్సహించే ప్రసక్తే లేదు. బండి సంజయ్ వర్గమైనా సరే... ఇంకే వర్గమైనా సరే. ఉపేక్షించే ప్రసక్తే లేదు. టిక్కెట్లు ఇచ్చే ప్రసక్తే లేదు. అసలు బీజేపీలో వర్గాల ఊసే లేదు. ఎక్కడా లేనిదే ఇక్కడే ఫలానా వర్గమనే వాదనలు ఎందుకొస్తున్నయ్. ఇక్కడ నా పక్కన కూర్చున్న వాళ్లలో ఇంతకుముందు ఎవరితో ఉన్నారో మీకు తెలుసు? ఇప్పుడు వీళ్లంతా పార్టీలోనే ఉన్నారు కదా? అంతెందుకు ప్రతి గ్రామంలో ఏ వర్గం వాళ్లు వచ్చినా సంబంధం లేకుండా పార్టీ కోసం కష్టపడుతున్న వాళ్లను గుర్తించి వాళ్లకు ఎంపీ లాడ్స్, ఈజీఎస్ నిధులను అందిస్తున్నా. పార్టీ కోసం కష్టపడే వారిని గెలిపించే బాధ్యత మాపై ఉంది. అందుకే తెలంగాణలో అత్యధికంగా 219 కోట్ల రూపాయల సీఆర్ఐఎఫ్ నిధులను కరీంనగర్ పార్లమెంట్ కు తీసుకొచ్చి రోడ్లు వేయిస్తున్నా. ఈసారి మరో రూ.150 కోట్లదాకా సీఆర్ఐఎఫ్ నిధులు తీసుకురాబోతున్నా. అట్లాగే అడిగిన వాళ్లందరికీ బోర్లు వేయిస్తున్నా. అయితే కొందరు కావాలనే గిరిగీసుకుని ఫలానా వర్గమని మాట్లాడితే మాత్రం వాళ్లకు టిక్కెట్లు ఇచ్చే ప్రసక్తే లేదు. అది బండి సంజయ్ వర్గమైనా సరే. ఇకనైనా అట్లాంటి వర్గాలను పక్కనపెట్టి అందరూ కలిసి ఒకేతాటిపైకి రావాలి. మీకు ఇంకో విషయం చెప్పాలే. పార్లమెంట్ ఎన్నికల్లో నేను 2.25 లక్షల మెజారిటీతో గెలిచానంటే దానికి కారణం కార్యకర్తలు పడ్డ కష్టమే. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వాళ్లకు టిక్కెట్లు ఇచ్చి గెలిపించుకునే బాధ్యత నేను తీసుకుంటా. అంతెందుకు జిల్లా అధ్యక్షుడు గంగాడి క్రిష్ణారెడ్డి ఒకప్పుడు నాకు వ్యతిరేకంగా పనిచేశారు. కానీ విద్యార్థి దశ నుండే ఆయన కమిట్ మెంట్ ఏమిటో నాకు తెలిసి. అందుకే అధ్యక్ష పదవి ఇచ్చినం. దయచేసి ఇట్లాంటి వాటిని మీడియా కూడా ప్రోత్సహించొద్దని కోరుతున్నా.

## స్వచ్ఛ షహర్ గా హైదరాబాద్ ఎంపిక

**- కేంద్రమంత్రి నుంచి అవార్డు స్వీకరణ**

**న్యూఢిల్లీ,జూలై17( వెలుతురు):**

తెలంగాణలోనే స్వచ్ఛ షహర్ గా హైదరాబాద్ ఎంపికయ్యింది. ఈ నేపథ్యంలో గురువారం న్యూఢిల్లీ లోనీ విజ్ఞాన్ భవన్ లో గృహనిర్మాణ , పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ నిర్వహించిన జాతీయ కార్యక్రమంలో కేంద్ర మంత్రి మనోహర్ లాల్ చేతుల మీదుగా స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డును పురపాలక పట్టణాభివృద్ధి కార్యదర్శి డా కె ఇలాంబరితి, కమిషనర్ ఆర్ వి కర్ణన్ లు స్వీకరించారు.



## ఫారెస్ట్ కమిటీల ఏర్పాటు...




**హైదరాబాద్, జూలై 17, ( వెలుతురు)**

తెలంగాణలో అటవీ విస్తీర్ణం ఏటా తగ్గుతూ వస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 27,688 చ.కి.మీ. అటవీ విస్తీర్ణమే ఉందని ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి. ఇది రాష్ట్ర భౌగోళిక విస్తీర్ణంలో 24.69 శాతం మాత్రమే. ఇటీవల విడుదలైన ఫారెస్ట్ సర్వే రిపోర్ట్‌లో 2021 2023 మధ్య దాదాపు 100.42 చ.కి.మీ. అటవీ భూమి తగ్గినట్టు వెల్లడైంది. దీంతో అప్రమత్తమైన రాష్ట్ర ప్రభుత్వం అటవీ విస్తీర్ణం పెంచాలని నిర్ణయించింది.ఓ వైపు వన మహోత్సవంలో భాగంగా చెట్ల పెంపకం చేపడుతూనే.. వాటి సంరక్షణకు కావాల్సిన చర్యల పై ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు ఒక కమిటీని కూడా నియమిందింది. దేశవ్యాప్తంగా అటవీ భూముల పరిరక్షణ కోసం సుప్రీంకోర్టు ఇదివరకే పలు మార్గదర్శకాలను జారీ చేసింది. అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలు భూముల గుర్తింపు కోసం కమిటీలు ఏర్పాటు చేయాలని ఆదేశించింది. ఈనేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర అటవీ సంరక్షణ ప్రధాన అధికారి (పీసీసీఎఫ్) డాక్టర్ సీ సువర్ణ చైరపర్సన్ గా ఆరుగురు సభ్యులతో తాజాగా కమిటీని ఏర్పాటు చేసింది.ఈ కమిటీలో వైల్డ్‌లైఫ్ ఎక్స్‌పర్ట్స్, రిటైర్డ్ డిప్యూటీ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ శంకరన్, నేషనల్ రిమోట్ సెన్సింగ్ ఏజెన్సీ (ఎన్ఆర్ఎస్ఏ) చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్టేషన్ ప్రతినిధి, డిప్యూటీ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ మాధవరావు, ఖమ్మం, రాజన్న జిల్లా అటవీశాఖ అధికారులను సభ్యులుగా నియమించింది. ఈ కమిటీ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అటవీ, అటవియేతర ప్రభుత్వ భూములను గుర్తించనుంది. ఒకవేళ ప్రభుత్వ భూము ల్లో చెట్లు, పొదలు ఉంటే దాన్ని డీమ్డ్ ఫారెస్ట్‌గా పేర్కొనుంది.అటవీ భూములను గుర్తించి, వాటిని డాక్యుమెంట్ చేయనుంది. రెవెన్యూ, అటవీ శాఖల అధికారుల సమన్వయంతో జాయింట్ సర్వేలు చేపట్టనుంది. అటవీ భూముల అక్రమణలను గుర్తించి, చట్టపరమైన చర్యలు తీసుకోకున్నారు. అటవీ భూములను రియల్ ఎస్టేట్, మైనింగ్, ఇతర కార్యకలాపాల కోసం దుర్వినియోగం చేయకుండా, పోరంబోకు, రెవెన్యూ, దేవాదాయం, ఇతర ప్రభుత్వ భూములకు రక్షణగా ఈ కమిటీ రిపోర్ట్ నిలుస్తుందని సంబందిత అధికారులు పేర్కొంటున్నారు.అటవీ ప్రాంతంగా పరిగణించిన భూములు, అటవీ లక్షణాలు కలిగిన ప్రాంతం, అటవీ బయట ఉన్న భూములను గుర్తించడానికి ప్రభు త్వం ప్రత్యేక కార్యచరణ రూపొందించింది. ఇలాంటి భూమి ఎవరి ఆధీనంలో ఉన్నా.. వాటిని అటవీ భూముల జాబితాలో చేర్చాలని ప్రభుత్వం భావిస్తోంది.అధికారికం గా అడవులుగా వర్గీకరించని ప్రాంతాలతో పాటు అడవు లుగా అర్హత ఉన్న భూములను గుర్తించి డ్యాక్యుమెంట్ చేయనుం ది. చట్టబద్ధంగా అటవీ ప్రాంతంగా ప్రకటించకపోయినా, వర్గీకరించకపోయినా అటవీ ప్రాంత లక్షణా లుంటే కమిటీ ఫీల్డ్ సర్వే చేసి డీమ్డ్ ఫారెస్ట్‌గా గుర్తించనున్నది. ప్రభుత్వ భూమి లో దట్టమైన చెట్లు, పొదలు పెరిగితే వాటిని కూడా అడవుల జాబితాలో చేర్చాలని ప్రభుత్వం భావిస్తోంది.ద

## మురళీధరరావు ఆస్తుల చిట్టా...
## చాంతాడంతా...

**హైదరాబాద్, జూలై 17, ( వెలుతురు)**

నీటిపారుదల శాఖలో రిటైర్డ్ ఇంజినీర్ ఇన్ చీఫ్ మురళీధరరావును అవినీతి నిరోధక శాఖ అధికారులు అరెస్టు చేశారు. నిన్న ఏసీబీ అధికారులు పదిచోట్ల ఏకకాలంలో సోదాలు జరిపారు. ఆదాయానికి మించిన ఆస్తులున్నాయన్న ఆరోపణల నేపథ్యంలో



హైదరాబాద్, కరీంనగర్, జహీరాబాద్ ప్రాంతాల్లో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఆసక్తికరమైన విషయాలు వెలుగు చూశాయి. కోట్లాది రూపాయల అక్రమార్జన బయటపడిందని ఏసీబీ అధికారులు చెబుతున్నారు. మురళీధరరావును అరెస్ట్ చేసి న్యాయమూర్తి ఎదుట హాజరు పర్చి జైలుకు పంపారు. ఆయనను కస్టడీలోకి తీసుకుని మరింత విచారించే అవకాశముందని ఏసీబీ అధికారులు చెబుతున్నారు. మురళీధరరావు ఆస్తులు చూస్తే కళ్లు తిరగాల్సిందే. ఆయన ఆస్తుల విలువ నాలుగు వందల కోట్ల రూపాయలకు పైగానే ఉంటుందని అంచనా వేస్తున్నారు. హైదరాబాద్ లో విలువైన భూములు, ఇంటి స్థలాలలతో పాటు పవర్ ప్రాజెక్టు, ఖరీదైన ఫ్లాట్లు, ఇంటి స్థలాలు, విల్లాతో పాటు బంగారం, వెండి ఆభరణాలను ఉన్నట్లు కనుగొన్నారు. ఇక బ్యాంకు లాకర్లను కూడా తెరవాల్సి ఉంది. అది తెరిస్తే ఇంకా ఎన్ని ఆస్తులు బయటపడతాయోనంటున్నారు. హైదరాబాద్ లోని మోకిలాలో 6,500 చదరపు గజం స్థలం ఉంది. అలాగే హైదరాబాద్ శివార్లలో పదకొండు ఎకరాల సాగు భూమి కూడా ఉంది. జహీరాబాద్ లో టూ కేవీ సోలార్ పవర్ ప్రాజెక్టును కూడా మనోడు నిర్వహిస్తున్నాడు.. దీంతో పాటు బంజారాహిల్స్, యూసఫ్ గూడ, కోకపేట, బేగంపేట్లో నాలుగు ఫ్లాట్లు, నాలుగు ఇళ్లస్థలాలను ఉన్నట్లు సోదాల్లో ఏసీబీ అధికారులు కనుగొన్నారు.వరంగల్, కోదాడా ప్రాంతంలోనూ అపార్ట్ మెంట్లతో పాటు కొండాపూర్ లోని ఖరీదైన విల్లా ఉంది. అయితే లాకర్ ఓపెన్ చేస్తే మరిన్ని ఆస్తులు బయటపడే అవకాశముందని భావిస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో పనిచేసిన మురళీధరరావు ఈఎన్సీగా చేసి రిటైర్ అయ్యారు. పదమూడేళ్ల పాటు నీటిపారుదల శాఖలో పనిచేసిన మురళీధరరావు ఆస్తులు మరెన్ని బయటపడతాయన్నది చూడాల్సి ఉంది. ఈ దాడుల్లో కీలక పత్రాలను కూడా ఏసీబీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. మురళీధరరావు అన్ని ఆస్తులు అక్రమార్జనతో కొనుగోలు చేసినట్లు ఏసీబీ డీజీ విజయకుమార్ తెలిపారు. అరెస్ట్ చేసినట్లు ప్రకటించారు.

## పెళ్లైన నాలుగు నెలలకే దంపతుల ఆత్మహత్య

**హైదరాబాద్ జూలై 17, ( వెలుతురు)**

హైదరాబాద్‌లో అంబర్‌పేట పీఎస్ పరిధిలో విషాద ఘటన చోటు చేసుకుంది. గోల్నాకలోని లక్ష్మీనగర్‌లో పవన్ కుమావత్, ఆసియా హసింఖాన్ 4 నెలల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా గతకొద్ది రోజులుగా వీరి మధ్య గొడవలు జరుగుతున్నాయి. ఈ కారణంగానే బుధవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో వారు సీలింగ్ ఫ్యాన్‌కు ఉరేసుకుని చనిపోయినట్లు సమాచారం. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు.

## భారత్ నేతృత్వంలో ఏఐ-ఆధారిత ఆవిష్కరణలతో గ్లోబల్ క్రియేటివ్ ఎకానమీ

- **సమాచార-ప్రసార శాఖ కార్యదర్శి శ్రీ సంజయ్ జాజు**
- **వేవెక్స్ స్టార్టప్ యాక్సిలరేటర్ వేదికగా కళా సేతు, భాషా సేతు పోటీల్లో పాల్గొనండి**
- **దేశంలోని ప్రముఖ ఏఐ అంకుర సంస్థలకు శ్రీ జాజు ఆహ్వానం**

**హైదరాబాద్ వెలుతురు 17 జులై, 2025:**




దేశవ్యాప్తంగా ప్రతి భాషలో ప్రతి ఒక్కరికీ సమగ్ర సమాచారాన్నిఅందించడానికి భాషాపరమైన అంతరాలను తగ్గించే ఏఐ-ఆధారిత పరిష్కారాలను అమలు చేసే దిశగా సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ చర్యలు తీసుకుంటోంది. దేశవ్యాప్తంగా ఏఐ/ఎమ్ఎల్-ఆధారిత సాంకేతిక పరిష్కారాల కోసం కృషిచేస్తున్న ఇంక్యుబేటర్లు, అంకుర సంస్థలతో సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ సంజయ్ జాజు గురువారం రోజున హైదరాబాద్‌లోని టి-హబ్ లో ఒక సమావేశాన్ని నిర్వహించారు. ఇందులో టి-హబ్ సీఈఓతో పాటు, టి-హబ్‌లో వివిధ కార్యకలాపాల్లో నిమగ్నమై ఉన్న అంకుర సంస్థలు, ఐఐటీ హైదరాబాద్, ఎన్ఐటీల ఎక్సలెన్స్ సెంటర్ల ప్రతినిధులు, ఇంజినీరింగ్ విద్యాసంస్థలలో క్రియాశీల ఆవిష్కరణ విభాగాల ప్రతినిధులు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ జాజు మాట్లాడుతూ.. దేశంలోని క్రియేటివ్ ఎకానమీని ప్రోత్సహించాలనే గౌరవ ప్రధానమంత్రి దార్శనికతకు అనుగుణంగా సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ వేవెక్స్ స్టార్టప్ యాక్సిలరేటర్ వేదికను ఏర్పాటు చేసిందన్నారు. భవిష్యత్తుకు సన్నద్ధంగా ఉండే అత్యాధునిక డిజిటల్ వ్యవస్థ నిర్మాణంలో కీలకమైన ‘కళా సేతు’, ‘భాషా సేతు’ పోటీలను ఈ వేదిక ద్వారా ప్రారంభించామని తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొని.. దేశంలోని భాషాపరమైన, సాంస్కృతిక వైవిధ్యాన్ని ప్రతిబింబించే పరిష్కారాలను దేశీయంగాను, పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగాను అభివృద్ధి చేయాలని ప్రముఖ ఏఐ అంకుర సంస్థలను శ్రీ జాజు ఆహ్వానించారు. https://wavex.wavesbazaar.com లోని వేవెక్స్ పోర్టల్ ద్వారా ‘కళా సేతు’, ‘భాషా సేతు’ పోటీల కోసం అంకురసంస్థలు నమోదు చేసుకుని, దరఖాస్తు చేసుకోవచ్చు. పోటీలకు సంబంధించిన సాంకేతిక, ఇతర వివరాలు వేవెక్స్ పోర్టల్‌లో అందుబాటులో ఉన్నాయి.. ఎంపికైన బృందాలు తమ పరిష్కారాలను న్యూఢిల్లీలో జాతీయ స్థాయి జ్యూరీ ఎదుట ప్రదర్శించాల్సి ఉంటుంది. పోటీల్లో విజేతగా నిలిచిన అంకుర సంస్థ తమ పరిష్కారాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయడానికి అనువుగా ఎంఓయూ అందజేస్తారు. అలాగే .. ప్రయోగాత్మక దశలో ఏఐఆర్, డీడీ, పీఐబీల సహకారంతో పాటు వేవ్ఎక్స్ ఇన్నోవేషన్ ప్లాట్‌ఫామ్ కింద ఇంక్యుబేషన్ అవకాశాలు లభిస్తాయి. వేవ్స్ కార్యక్రమంలో భాగంగా సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ వేవెక్స్ పేరుతో స్టార్టప్ యాక్సిలరేటర్ విభాగాన్ని ప్రారంభించింది. ఇది మీడియా, వినోదం, భాషా సాంకేతికత రంగాల్లో ఆవిష్కరణలను పెంపొందించే లక్ష్యంతో పనిచేస్తుంది. గత మే నెలలో ముంబయిలో నిర్వహించిన వేవ్స్ సదస్సులో భాగంగా.. ప్రభుత్వ సంస్థలు, పెట్టుబడిదారులు, పరిశ్రమ ప్రముఖులతో ప్రత్యక్షంగా సంభాషించేందుకు వీలు కల్పించడం



ద్వారా 30కి పైగా సమర్థ అంకుర సంస్థలకు నిధులు పొందే అవకాశాలను వేవెక్స్ కల్పించింది. హ్యాకథాన్‌లు, ఇంక్యుబేషన్, మెంటార్‌షిప్, జాతీయ స్థాయి వేదికలతో కలిసిపనిచేయడం వంటి కార్యకలాపాల ద్వారా వేవెక్స్ విప్లవాత్మక ఆవిష్కరణలకు సహకారం అందిస్తోంది.

## కెసిఆర్ కుటుంబం కడుపునిండా విషమే

కేంద్ర మంత్రులతో చర్చించామని తెలిపారు. ఇండియా, పాకిస్తాన్ మధ్యే నీటి పంపిణీపై చర్చలు జరుగుతుంటే, నేను పక్క రాష్ట్రం సీఎంతో మాట్లాడితే తప్పేంటని ఆయన ప్రశ్నించారు. తుమ్మిడిహట్టి ప్రాజెక్టు కోసం మహారాష్ట్రలో పర్యటిస్తానని సీఎం తెలిపారు. రెండున్నరేళ్లలో లక్ష ఉద్యోగాలు ఇచ్చి తీరుతామన్నారు. బతుకమ్మ చీరలు, కేసీఆర్ కిట్ తప్ప పాత పథకాలన్నీ అమల్లోనే ఉన్నాయని చెప్పారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి లేఖలు రాయడం కాదని.. ప్రణాళికతో ముందుకు రావాలని సూచించారు. ఆయనతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు రేవంత్ తెలిపారు. నదుల అనుసంధానం కోసం కేంద్రం ప్రయత్నిస్తోంది. ఇచ్చంపల్లి నుంచి కావేరికి అనుసంధా నించాలనే ప్రతిపాదన ఉంది. ప్రతిపక్షనేత పదవి ఇవ్వాలని కేసీఆర్‌ను కేటీఆర్ అడుగుతున్నారు. దానికి కేసీఆర్ అంగీకరించడం లేదు. సొంత వివాదాలతోనే ఆ కుటుంబానికి సరిపోతోంది. కేటీఆర్ నాయకత్వాన్ని కవిత ఒప్పుకోవడం లేదు. కేంద్రం పిలిచినప్పుడు వెళ్లకుండా.. కేసీఆర్ ఫాంహౌస్‌కు వెళ్లాలా?అక్కడికి వెళ్తే సమస్యలు ఎలా పరిష్కారమవుతాయి?హైదరాబాద్‌లో లోకేశ్‌ని కేటీఆర్ చీకట్లో ఎందుకు కలిశారు? కేదార్ అనే వ్యక్తితో కలిసి కేటీఆర్ దుబాయ్‌లో డ్రగ్స్ తీసుకున్నారు. డ్రగ్స్ కలగలిపి తీసుకోవడం వల్లే కేదార్ మరణించాడు. ఆయన మరణంపై పూర్తినివేదిక ఉంది. మద్యంలో కాక్టెయిల్ విన్నాం.. డ్రగ్స్‌లో తొలిసారి కాక్‌టెయిల్ అని వింటు-న్నాం. అవసరమైనప్పుడు కేదార్ మరణానికి గల కారణాల రిపోర్టును బయటపెడతాం. ఆ రిపోర్టును అసెంబ్లీలో పెట్టడానికి సిద్ధమే. నేను చర్చిస్తానంటోంది ప్రతిపక్ష నేత కేసీఆర్‌తో మాత్రమే.. కేటీఆర్‌తో కాదని స్పష్టం చేశారు. ఢిల్లీకి వెళ్లడం నేరంగా మాట్లాడుతున్నారు.. కేంద్రానికి సంబంధించిన అంశాలపై కేంద్రంతోనే మాట్లాడాలన్నారు. ఢిల్లీకి వెళ్లకుండా ఎక్కడికి వెళ్లాలి.. ఫామ్ హౌస్ కి వెళ్లాలా? అని ఫైర్ అయ్యారు. 33, 34 సార్లు ఢిల్లీకి వచ్చానని.. 48 సార్లు వచ్చానని మాట్లాడుతున్నారన్నారు. తన ప్రియారిటి రాష్ట్రమని.. వ్యూహాత్మకంగా వ్యవహరిస్తూ , వివాదాలను పరిష్కరించుకోవడం ముఖ్యమన్నారు. వ్యూహంతో పని చేస్తున్నామని.. గత ప్రభుత్వం సాధించనివి ఎన్నో.. తాను సాధించానన్నారు. ఢిల్లీలో కేంద్రం ఉన్నప్పుడు, ఇక్కడికి వచ్చే రాష్ట్రం కోసం మాట్లాడాలన్నారు. తాను ఎవరికైనా భయపడితే రేవంత్ రెడ్డిని కాదని ఫైర్ అయ్యారు.. రాష్ట్ర అవసరాల కోసం ఢిల్లీతోపాటు, అవసరమైతే రాష్ట్రాలకు కూడా వెళ్లాల్సి ఉంటుందన్నారు. త్వరలోనే మహారాష్ట్రకు వెళ్తామని.. నీటి ప్రాజెక్టులకు సంబంధించిన అంశాలపై అక్కడ మాట్లాడుతామన్నారు.బనకచర్ల ప్రాజెక్టుపై కేంద్ర జలశక్తి శాఖ ఎలాంటి చర్చలు జరగలేదని ప్రకటించిందని సీఎం తెలిపారు. అయితే, తాను ఇప్పటికే మూడు సమస్యలను పరిష్కరిం చానని పేర్కొన్నారు. మిగిలిన సమస్యలపై అధికారులు, సాంకేతిక నిపుణుల కమిటీ- చర్చిస్తుందని వివరించారు. నేను ఇంజనీర్ కాదు... సాంకేతిక అధ్యయనం తర్వాతే నిర్ణయం తీసుకుంటాం అని పేర్కొన్నారు. ప్రజలు నాకు అధికారం ఇచ్చారు.. రాష్ట్ర సమస్యలను కేంద్రానికి తీసుకెళ్లడం నా బాధ్యతని సీఎం స్పష్టం చేశారు. ఢిల్లీకి కాకుండా ఫామ్ హౌస్‌కు వెళ్తే సమస్యలు పరిష్కారం కావు అని పరోక్షంగా కేసీఆర్‌పై విమర్శలు చేశారు. నెలకు ఖచ్చితంగా రెండు సార్లు ఢిల్లీకి వెళ్లి కేంద్ర మంత్రులతో సమన్వయం చేసుకుంటానని హామీ ఇచ్చారు.ప్రతిపక్ష నేత కేసీఆర్‌తో అసెంబ్లీలో చర్చకు తాను సిద్ధమని స్పష్టం చేశారు. కేటీఆర్ నాయకత్వాన్ని చెల్లెలే అంగీకరించడం లేదు. గతంలో సవాల్ విసిరితే పారిపోయారని అంటూ తీవ్ర విమర్శలు చేశారు. గంజాయి బ్యాచ్‌కి నేను భయపడను. భయపడి ఉంటే నేను రేవంత్ రెడ్డి అవుతానా? అంటూ విరుచుకుపడ్డారు. బీసీ రిజర్వేషన్లపై మా వ్యూహం మాకుందని, కేటీఆర్ డ్రగ్స్ కేసుపై, గత ప్రభుత్వ అవినీతిపై విచారణ జరుగుతుందన్నారు. విలన్లు క్లైమాక్స్ లోనే అరెస్ట్ అవుతారని, కేటీఆర్ లోకేష్ ల మీటింగ్ సంగతేంటని ఆయన ప్రశ్నించారు. కిషన్ రెడ్డికి బీసీ రిజర్వేషన్లపై సవాల్ విసిరిన రేవంత్.. ఫోన్ ట్యాపింగ్ పై కీలక వ్యాఖ్యలు చేశారు. కేంద్రంతో కలిసి పని చేస్తామని, కేసీఆర్ సభకు రావాలన్నారు. తనపై ఉన్న కేసులపై హడావుడి చేయడం లేదని, చట్టం తన పని తాను చేసుకుంటుందన్నారు. నేను హడావుడి చేస్తే మళ్లీ మీడియానే ప్రశ్నిస్తుంది అంటూ వ్యాఖ్యానించారు. బీజేపీ సీబీఐ కేసుల పేరుతో రాజకీయాలు చేయాలని చూస్తోందని ఆరోపించారు. రెండేళ్ల తర్వాత కార్పొరేషన్ నామినే-టె-డ్ పోస్టులను మళ్లీ భర్తీ చేస్తామని సీఎం ప్రకటించారు. గత ప్రభుత్వ అవినీతిపై విచారణ జరుగుతుంది. విలన్లు ఎప్పుడైనా క్లైమాక్స్ లోనే అరెస్ట్ అవుతారు. కాలేశ్వరం, ఫోన్ టాపింగ్, హెచ్ఎండిఏ ఎన్నో కేసులో విచారణ జరుగుతుంది. ఫోన్ టాపింగ్ కేస్ హైకోర్టు పర్యవేక్షణలో జరుగుతుంది. కేసుల వివరాలను ఎప్పటికప్పుడు హైకోర్టుకు వివరిస్తున్నాం. ప్రభాకర్ రావు ఇండియాకు ఆలస్యంగా రావడానికి కారణం కేంద్ర ప్రభుత్వమే.. కేంద్రం ఎందుకు ప్రభాకర్ రావును తీసుకురాలేదని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ కేసును సీబీఐకి ఇవ్వాలని కొందరు అడుగుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వ దర్యాప్తులో ఏం తప్పులున్నాయో ఎత్తి చూపించండి. రాష్ట్రంలో దర్యాప్తు జరుగుతున్న పలు కేసులను ఈడీ తీసుకుంది. ఈ కేసుల విచారణలో పురోగతి ఎందుకు లేదో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చెప్పాలి. ప్రతిపక్ష నేతగా కేసీఆర్ దిల్లీకి వెళ్లవచ్చు. రాష్ట్రం కోసం ఆయన పనిచేస్తానంటే ఎవరూ అడ్డుకోరు. గతంలో డ్రగ్స్ కేసులో హైకోర్టు నుంచి స్టే తెచ్చుకుంది నేను కాదు. ఛాలెంజ్ చేయడం.. కోర్టుకెళ్లి స్టే తెచ్చుకోవడం కేటీఆర్‌కు అలవాటే. శాఖాపరమైన విచారణలు రాత్రికి రాత్రి పూర్తికావని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుపై మాకు వ్యూహం ఉంది. 50 శాతం రిజర్వేషన్లు వద్దని 2018లో పంచాయతీరాజ్ చట్టంలో కేసీఆర్ మార్పులు చేశారు. 2014కు ముందు 34 శాతం ఉన్న రిజర్వేషన్లను 23 శాతానికి కుదించారు. రిజర్వేషన్ల కుదింపును సవరిస్తూ ఆర్డినెన్స్ తీసుకొచ్చాం. దీనిపై అవగాహన లేకుండా చాలా మంది మాట్లాడుతున్నారు. ముస్లిం రిజర్వేషన్లు స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచే ఉన్నాయి. భాజపా పాలిత రాష్ట్రాల్లోనూ వారికి రిజర్వేషన్లు అమలవుతున్నాయి. భాజపా అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ముస్లిం రిజర్వేషన్లు ఎత్తివేసిన తర్వాతే కిషన్‌రెడ్డి మాట్లాడాలని రేవంత్‌రెడ్డి అన్నారు.

## పాలేరు నియోజకవర్గంతో నాకు ఉన్న బంధం తల్లి కొడుకుల అనుబంధం







కట్టిస్తామని ప్రగల్భాలు పలికారు. 90 వేల ఇండ్లు మొదలు పెట్టి 60 వేల ఇండ్లు పూర్తి చేశారు. ఇంకా 30 వేల ఇండ్లు మొండి గోడలతో అసంపూర్తిగా ఉన్నాయి. పేదోడికి ఇండ్లు ఇస్తే ఆయన ఖాతాలోకి కాసుల వర్షం కురవదని, తనకొచ్చే లాభం ఏంటని ఆలోచించాడేమో అందుకే పేదలకు ఇండ్లు ఇవ్వలేదు. సొంతిల్లు పేదోడి కల. కనీసం జీవితం చివరి దశలోనైనా సొంతిట్లో చనిపోవాలని కోరుకుంటారు. మన ప్రభుత్వం అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని సంకల్పించింది. మొదటి విడతగా నియోజకవర్గానికి 3500 చొప్పున 4.5 లక్షల ఇండ్లు మంజూరు చేశాము. పాలేరు నియోజకవర్గంలో 3200 ఇండ్లు యుద్ధ ప్రాతిపదికన కడుతున్నారు. ఈ ఇండ్లు కూడా ఆడబిడ్డల పేరు మీదనే ఇస్తున్నాం. ఇంకా మూడు విడతలుగా ఇస్తాం. గత ప్రభుత్వం లాగా మా పార్టీ వాడేనా? మాకు ఓటేశారా? ఏ కులం? ఏ మతం? ఎవరికి ఓటేశారు? అని మేము అడగం, పేదవారు అయ్యుంటే చాలు. రైతు భరోసా నిధులు గత ప్రభుత్వం ఎకరాలకు రూ.10,000 ఇస్తే, మన ప్రభుత్వం దాన్ని రూ.12,000 కు పెంచింది. 9 రోజుల్లో రూ.9000 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశాం. గత ప్రభుత్వం పదేండ్లలో రూ.17000 కోట్లు రైతు రుణ మాఫీ చేయగా ఇందిరమ్మ ప్రభుత్వం 18 నెలల్లో రూ.21 కోట్ల రైతు రుణ మాఫీ చేసింది.





వరి వేస్తే ఉరే అని చెప్పిన పెద్ద మనిషి తన ఫామ్ హౌజ్ లో మాత్రం 300 ఎకరాల్లో వరి సాగు చేశాడు. మన ప్రభుత్వం వరి సాగును ప్రోత్సహించి రైతులకు క్వింటాల్ కు రూ.500 బోనస్ ఇచ్చింది. అధికారంలోకి వచ్చి రెండేళ్లు కూడా తిరగక ముందే 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చిన చరిత్ర ఇందిరమ్మ ప్రభుత్వానిది. మరికొద్ది నెలల్లో మరో 40 ఉద్యోగాలు ఇవ్వనున్నాము. మహిళా స్వయం సహాయక సంఘాలకు ఆర్దిక సహాయం చేసి వారిని అభివృద్ధి చేయాలని ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉంది. రాబోయే కొద్ది రోజుల్లో ప్రతి మహిళా సంఘం సభ్యురాలికి రెండు ఖరీదైన చీరలు అందించనున్నాము. అధికారంలోకి వచ్చిన కొద్ది కాలంలోనే ఎన్నో చేశాం. ఇందిరమ్మ ప్రభుత్వం అంటే పేదల ప్రభుత్వం. పేద సంక్షేమాన్ని కాంక్షించే ప్రభుత్వం.

## స్వచ్ఛ సర్వేక్షణ్ లో ఇండోర్ ముందంజ

**- ఐదు అవార్డులు గెల్చుకున్న ఆంధ్రప్రదేశ్**

**- రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు అందుకున్న నారాయణ**



**న్యూఢిల్లీ, జూలై17( వెలుతురు):**

కేంద్రం ప్రకటించిన స్వచ్ఛ సర్వేక్షణ్ సర్వే 2024-25లో ఇండోర్ వరుసగా 8వ సారి అత్యంత పరిశుభ్రమైన నగరంగా నిలిచింది. ఇదే సమయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కూడా ఐదు అవార్డులు గెల్చుకుంది. స్వచ్ఛ సర్వేక్షన్-2025 అవార్డుల కార్యక్రమంలో ఏపీ నుంచి విజయవాడ, తిరుపతి, గుంటూరు, గ్రేటర్ విశాఖపట్నం (జీవీఎంసీ), రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్లు అవార్డులు దక్కించుకున్నాయి. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ఏపీ పురపాలక శాఖ మంత్రి నారాయణ అవార్డులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి మనోహర్ లాల్‌తోపాటు రాష్ట్ర పురపాలక శాఖ అధికారులు, ఆయా కార్పొరేషన్ల అధికారులు పాల్గొన్నారు. స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డులు అందుకోవడం గర్వకారణమని, ఈ విజయానికి కృషి చేసిన అధికారులు, సిబ్బందిని మంత్రి నారాయణ హృదయ పూర్వకంగా అభినందించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వచ్ఛ భారత్ మిషన్‌పై ప్రత్యేక దృష్టి సారించారని మంత్రి తెలిపారు. ఈ క్రమంలో ప్రతి నెలా మూడో శనివారం స్వచ్ఛతా కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నట్లు- చెప్పారు. భవిష్యత్తులో మరిన్ని అవార్డులు సాధించేందుకు ఏపీ సన్నద్ధమవుతోందని, స్వచ్ఛతా కార్యక్రమాలకు ప్రజల సహకారం, అధికారుల అంకితభావం కూడా కీలకమని మంత్రి నారాయణ వెల్లడించారు.

# భూమి కుంభకోణం కేసు

**- రాబర్ట్ వాద్రాపై ఇడి ఛార్జ్‌షీట్**



**న్యూఢిల్లీ, జూలై17( వెలుతురు):**

కాంగ్రెస్ నేత, ఎంపీ ప్రియాంకా వద్రా భర్త రాబర్ట్ వద్రాపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఛార్జిషీట్ దాఖలు చేసింది. 2008లో గురుగ్రామ్‌లోని శికోపూర్ ఏరియాలో జరిగిన ల్యాండ్ డీల్ కేసులో ఛార్జ్‌షీట్ దాఖలైంది. వద్రాకు చెందిన స్కైలైట్ హాస్పిటాలిటీ కంపెనీ సుమారు 3.53 ఎకరాల స్థలాన్ని కేవలం 7.5 కోట్లకు ఖరీదు చేసింది. అయితే ఆ భూమిని తర్వాత డీఎల్ఎఫ్ కంపెనీకి సుమారు 58 కోట్లకు అమ్మేసింది. ఎటువంటి డెవలప్‌మెంట్ చేపట్టకుండానే ఎక్కువ ధరకు ఆ భూమిని అమ్మేశారు. అయితే అక్రమ రీతిలో రాబర్ట్ వరద్రా సుమారు 50 కోట్లు లాభం పొందినట్లు ఈడీ ఆరోపించింది. ఈ కేసులో 18 గంటల పాటు రాబర్ట్ వద్రాను ఈడీ విచారించింది. హర్యానాలో హూడా నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో ఈ ల్యాండ్ డీల్ జరిగింది. అక్రమ అమ్మకంలో ఇతర రాజకీయ నేతలు కూడా ఉన్నారు. 2012లో అశోక్ ఖేమ్కా అనే అధికారి ఆ ల్యాండ్ మ్యుటేషన్‌ను రద్దు చేయడంతో ఈ కేసు బయటకువచ్చింది. ఈ క్రమంలో రాబర్ట్ వాద్రాపై షికోపూర్ ల్యాండ్స్ వ్యవహారానికి సంబంధించి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ తాజాగా ఛార్జిషీట్ దాఖలు చేసింది. ఈ కేసుకు సంబంధించి ఆయన్ను పలుమార్లు దర్యాప్తు సంస్థ విచారణకు పిలిపించి.. ప్రశ్నించింది. ఈ కేసుకు సంబంధించి 2018 సెప్టెంబర్‌లో వాద్రా పేరు ఎఫ్ఐఆర్‌లో నమోదైంది. ఆయనతోపాటు నాటి హరియాణా ముఖ్యమంత్రి భూపిందర్ సింగ్ హుడా, రియల్ ఎస్టేట్ సంస్థ డీఎల్ఎఫ్, ఓ ప్రాపర్టీ డీలర్ పేరును దీనిలో ప్రస్తావించారు. దీనిలో అవినీతి, ఫోర్జరీ చీటింగ్ తదితర నేరాలు నమోదయ్యాయి. మరోవైపు వాద్రా కుటుంబం మాత్రం మొదటి నుంచి ఈ ఆరోపణలు రాజకీయ ప్రేరేపితమని కొట్టిపారేస్తూ వచ్చింది. కేసును ధైర్యంగా ఎదుర్కొంటానని ఒక సందర్భంలో రాబర్ట్ వాద్రా స్వయంగా వెల్లడించారు. తాను గాంధీ కుటుంబంలో భాగం కావడం వల్లే తనను లక్ష్యంగా చేసుకున్నారన్నారు. అదే తాను భాజపాలో చేరి ఉంటే పరిస్థితి మరోలా ఉండేదని నాడు పేర్కొన్నారు.

## బీసీ రిజర్వేషన్లు చారిత్రాత్మకం

### - నేవూరి వెంకట్రెడ్డి

**సిరిసిల్లా జూలై17( వెలుతురు):**

స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పిస్తూ సీఎం రేవంత్రెడ్డి సర్కారు జారీ చేయనున్న ఆర్డినెన్స్ చరిత్రలో నిలిచిపోనుందని సిరిసిల్లా జిల్లా కాంగ్రెస్ నేత నేవూరి వెంకట్రెడ్డి అన్నారు. ఆయన బంజారాహిల్స్ రోడ్ నెం. 12లోని ఎమ్మెల్యే కాలనీలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి ఎంత మంచి పని చేసినా కూడా ప్రతిపక్ష పార్టీల నేతలు ధర్నాలు, నిరసనల పేరుతో చేస్తున్న డ్రామాలు ఇకనైనా ఆపాలని సిరిసిల్లా జిల్లా కాంగ్రెస్ నేత నేవూరి వెంకట్రెడ్డి అన్నారు. గతంలో ఎన్నో ప్రభుత్వాలు మారినప్పటికీ బీసీల జనాభా ఎంతో తేల్చలేదని సీఎం రేవంత్రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్కుమార్ గౌడ్ చొరవతో బీసీ కుల గణన పూర్తి చేశారని రాహుల్ గాంధీ ఆదేశాలతో చేసిన ఈ కుల గణన పూర్తి కావడంతో తెలంగాణ మోడల్ వైపు దేశం మొత్తం చూస్తోందని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు చేయడంతో బీసీలు మొత్తం కాంగ్రెస్ ప్రభుత్వానికి రుణపడి ఉంటారని రాజకీయంగా వారికి మంచి అవకాశాలు లభించినట్లు అవుతుందని అన్నారు. ప్రతిపక్ష పార్టీలు తప్పుడు ప్రచారాలు మానుకోవాలని పదేళ్ళు అధికారలలోకి ఉండి ఏం చేయలేదని బీఆర్ఎస్ పార్టీ నేతలు ఇప్పుడు ధర్నాలు, నిరసనల పేరుతో కొత్త డ్రామాకు తెరతీస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పేదలకు ఎంతో మంచి పథకాలు అందుతున్నాయని, ఉచిత కరెంటు, రైతు భరోసా, మహాలక్ష్మి పథకం, సబ్సిడీ గ్యాస్, సన్న బియ్యం పథకాలను పేదలు ఎంతో ఆదరిస్తున్నారని అన్నారు.

# కగార్.. సింధూర్...

## - ఇప్పుడు కాలనేమి




**తిరువనంతపురం,జూలై17( వెలుతురు):**

ఆపరేషన్ సిందూర్.. ఇటీవల పాకిస్తాన్ ఉగ్రవాదులను మట్టుపెట్టేందుకు భారత్ చేపట్టిన ఆపరేషన్ ఇది. ఇక ఆపరేషన్ కగార్.. ప్రస్తుతం ఇది దేశంలో కొనసాగుతోంది. 2026 నాటికి మావోయిస్టులు లేకుండా చేయడమే లక్ష్యంగా కేంద్రం ఈ ఆపరేషన్ కొనసాగిస్తోంది. ఆపరేషన్ కాలనేమి కూడా దేశంలోని ఒక రాష్ట్రంలో జరుగుతోంది. దేవభూమిగా గుర్తింపు పొందిన రాష్ట్రం ఉత్తరాఖండ్. ప్రస్తుతం ఈ రాష్ట్రంలో చార్‌ధామ్, కావడి యాత్రలు జరుగుతున్నాయి. అనేక పుణ్యక్షేత్రాలకు కొలువై ఉన్న ఉత్తరాఖండ్‌లో కొన్నేళ్లుగా నకిలీ బాబాల బెడద పెరిగింది. ఈ నకిలీ సాధువులు భక్తులను మోసం చేస్తూ డబ్బులు వసూలు చేస్తున్నారు. కొందరిని బెదిరిస్తున్నారు. కొందరిని దూషిస్తున్నారు. ఈ సాధువుల్లో కొందరు బంగ్లాదేశ్‌కు చెందినవారు ఉన్నారు. వీరు రహస్యంగా ఉగ్రకార్యకలాపాలకు మద్దతు ఇచ్చే ప్రమాదం ఉంది. ఈ నేపథ్యంలో దేశ భద్రత మరియు ఆధ్యాత్మిక సామరస్యాన్ని కాపాడటానికి పుష్కర్‌సింగ్ ధామి ప్రభుత్వం ఈ ఆపరేషన్ కాలనేమి చేపట్టిందికాలనేమి అనేది రామాయణంలోని ఒక రాక్షసుడి పేరు, రావణుడి ఆదేశంతో సాధువు వేషంలో హనుమంతుడిని మోసం చేయడానికి ప్రయత్నించిన వ్యక్తి. హనుమంతుడు అతని మోసాన్ని గుర్తించి సంహరించాడు. ఈ పురాణ కథ నుంచి ప్రేరణ పొంది, ఉత్తరాఖండ్ ప్రభుత్వం 'ఆపరేషన్ కాలనేమి' అనే పేరును ఎంచుకుంది. ఇది సాధువుల వేషంలో మోసాలు చేసే వ్యక్తులను గుర్తించి, చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి ఉద్దేశించబడిందిఉత్తరాఖండ్‌లో, ముఖ్యంగా చార్‌ధామ్ యాత్ర, కావడి యాత్ర సమయంలో, నకిలీ సాధువులు భక్తులను మోసం చేస్తున్నారు. వీరు డబ్బు కోసం భక్తులను బెదిరిస్తూ, తప్పుదారి పట్టిస్తూ, శాపనార్థాలు పెడుతున్నారు. ఈ మోసాలు భక్తుల విశ్వాసాన్ని దెబ్బతీస్తూ, సనాతన ధర్మం పవిత్రతను కలుషితం చేస్తున్నాయి. ఈ సమస్యను గుర్తించిన ఉత్తరాఖండ్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి ఆధ్వర్యంలో, ఈ మోసగాళ్లను అరికట్టేందుకు ఆపరేషన్ కాలనేమిని ప్రారంభించిందిఆపరేషన్ కాలనేమి ద్వారా ఒక్క రోజులోనే 127 మంది నకిలీ సాధువులను అరెస్టు చేశారు. వీరిలో ఒక బంగ్లాదేశీయుడు కూడా ఉన్నాడు. ఈ వ్యక్తుల వద్ద నకిలీ ఆధార్ కార్డులు స్వాధీనం చేయబడ్డాయి, ఇది దేశ భద్రతకు సంబంధించిన ఆందోళనలను లేవనెత్తింది. ఈ చర్యలు డెహ్రాడూన్, హరిద్వార్, ఉధమ్ సింగ్ నగర్ జిల్లాలలో నిర్వహించబడ్డాయి. ఈ ఆపరేషన్ గతేడాది నుంచి ఉత్తరప్రదేశ్‌లో కూడా కొనసాగుతోంది. ఈ ఆపరేషన్ కేవలం మతపరమైన మోసాలను అరికట్టడానికి మాత్రమే కాకుండా, దేశ భద్రతను రక్షించడానికి కూడా ఉద్దేశించబడింది. నకిలీ గుర్తింపు కార్డుల ఉనికి, బంగ్లాదేశీ నాగరికుడి అరెస్టు అక్రమ ఇమ్మిగ్రేషన్, ఉగ్రవాద కార్యకలాపాలకు సంబంధించిన ఆందోళనలను లేవనెత్తాయి. గతంలో గుజరాత్‌లో 550 మంది బంగ్లాదేశీ అక్రమ ఇమ్మిగ్రెంట్ల అరెస్టు ఈ సమస్య తీవ్రతను సూచిస్తుంది. ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి ఈ ఆపరేషన్‌ను ఏ మతానికి పరిమితం చేయకుండా, మోసాలు చేసే ఎవరిపైనా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరి వ్యక్తి మృతి..

### - పలువురికి స్వల్ప గాయాలు

**కోవూరు జూలై17( వెలుతురు):**

కోవూరు మండలం జాతీయ రహదారిపై తెల్లవారుజామున రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. బెంగళూరు నుండి విజయవాడకు వెళుతున్న ప్రైవేట్ ట్రావెల్ బస్సు ముందు వెళ్తున్న లారీని అతివేగంతో ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ప్రయాణికులను ఎక్కించే నాని అనే వ్యక్తి బస్సు క్యాబిన్లో ఇరుక్కుపోయి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కోవూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ ప్రమాద సమయంలో బస్సులో సుమారు 40 మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. డ్రైవర్ కు, ప్రయాణికులకు ఎటువంటి గాయాలు కాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ప్రయాణికులను మరో బస్సులో విజయవాడకు తరలించారు.

# హంద్రీనీవా ప్రాజెక్టుతో రైతులందరికి మేలు

చరిత్రను తిరగరాయాలని ఎన్టీఆర్ తొలిసారి ఆలోచించారు. హంద్రీనీవా, గాలేరు నగరి, తెలుగుగంగకు శ్రీకారం చుట్టింది ఎన్టీఆరే. ఆయన ఆశయాలను తెదేపా నెరవేర్చింది. రాయలసీమకు నీరిచ్చాకే చెన్నైకి నీళ్లు ఇస్తానని ఆనాడు ఎన్టీఆర్ చెప్పారు. హంద్రీనీవా నీరు 550 కి.మీ ప్రవహించి చిత్తూరు, కుప్పం వరకు వెళ్తోంది. ఈ ప్రాజెక్టు ద్వారా 6 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుంది. మల్యాల ద్వారా సుమారు 4 టీఎంసీల నీరు తీసుకెళ్లవచ్చు. కృష్ణగిరి, పత్తికొండ, జీడిపల్లి, పీఏబీఆర్, మారాల, గొల్లపల్లి, చెర్లోపల్లి, మదనపల్లె, చిత్తూరుకు నీరిచ్చే అవకాశం వస్తుంది. సమస్య ఎదురైతే సవాలుగా తీసుకొని పనిచేసే మనస్తత్వం నాది. వేరే రాష్ట్రానికి వెళ్తున్న కియాను అనంతపురం తీసుకొచ్చా. 8 నెలల్లో గొల్లపల్లి పూర్తి చేసి కియాకు నీళ్లిచ్చిన ఘనత మాది. రాయలసీమ రైతు కుటుంబాల్లో మార్పు రావాలనేదే నా





లక్ష్యం. తొలి దశలో 1.98 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరు వస్తుందని బాబు అన్నారు. ఒక్క ఛాన్స్ అంటూ వచ్చిన జగన్ ఐదేళ్లపాటు- రాష్ట్రాన్ని నాశనం చేశారు. రాష్ట్రానికి పేరు రావాలని, ప్రజల జీవితాలు బాగుపడాలని నిత్యం కోరుకుంటా. రాయలసీమకు రూ.2 వేల కోట్లు- కూడా వైకాపా ఖర్చు చేయలేదు. హంద్రీనీవాకు కనీసం రూపాయి ఖర్చుపెట్టారా? అన్ని ప్రాజెక్టులు పూర్తి చేసింది మా ప్రభుత్వమే. మా హయాంలోనే పోతిరెడ్డిపాడు, ముచ్చుమర్రి, గండికోట వచ్చాయి. నదుల అనుసంధానం జరగాలనేది నా జీవిత ఆశయం. పోలవరం పూర్తి చేసి నదులు అనుసంధానిస్తే కరవు అనే మాటే ఉండదు. ఇప్పుడు రాయలసీమలోని అన్ని జలాశయాలు కళకళలాడుతున్నాయి. రాయలసీమను రతనాలసీమగా మారుస్తామనే ధైర్యం వచ్చింది. శ్రీశైలం నుంచి ఎస్ఆర్‌బీసీ, ముచ్చుమర్రి, మల్యాల కాల్వలు వస్తాయి. హంద్రీనీవా నుంచి అనంతపురం, పత్తికొండ, గొల్లపల్లికి మరో కాల్వ వెళ్తుంది. గాలేరు- నగరి నుంచి గండికోట, అవుకు, మైలవరానికి నీళ్లు వస్తాయి. శ్రీశైలం నుంచి ప్రారంభమైన నీరు తిరుపతికి వెళ్లే పరిస్థితి వస్తుందని అన్నారు. రాజకీయాలు సమస్యలు ఎప్పుడూ ఉంటాయి. క్లైమోమోర్ మైన్స్ కూడా నన్ను ఏమీ చేయలేకపోయాయి. రాయలసీమ లో అన్ని రకాల వనరులు ఉన్నాయి. మంచి రోడ్లు ఉన్నాయి. ఎక్కడికైనా సులువుగా వెళ్లవచ్చు. వైకాపా హయాంలో ఐదేళ్లపాటు- ఒక్క గుంత కూడా పూడ్చలేదు. రాష్ట్రంలో ఆర్అండ్‌బీ రోడ్లను అందంగా మారుస్తాం. చెప్పిన ప్రతిమాట నిలబెట్టు-కుంటు-న్నానా? లేదా? గత ప్రభుత్వం పింఛను రూ. వెయ్యికి పెంచేందుకు ఐదేళ్ల సమయం తీసుకుంది. మేం వచ్చాక ఒకేసారి రూ. వెయ్యి పెంచి పింఛను ఇచ్చాం. దివ్యాంగుల పింఛను ఒకేసారి రూ.6 వేలకు పెంచిన ఘనత మాదే. పేదవాడికి అన్నం పెట్టే క్యాంటీ-న్లు మూసేశారు. మేం వచ్చాక మళ్లీ 207 అన్న క్యాంటీన్లు ప్రారంభించాం. 21 దేవాలయాల్లో అన్నప్రసాదం ప్రారంభించాం అని చంద్రబాబు అన్నారు. హంద్రీనీవా ఫేజ్-1 కాల్వల విస్తరణ పనులు పూర్తి కావడంతో గురువారం ముఖ్యమంత్రి చంద్రబాబు నీరు విడుదల చేశారు. జలహారతి ఇచ్చి నంద్యాల జిల్లా నందికొట్కూరు మండలం మల్యాల పంపింగ్ స్టేషన్‌లో రెండు మోటార్లను ఆన్ చేశారు. నీటి విడుదలతో రాయలసీమకు తాగు, సాగునీటి కష్టాలు తీరనున్నాయి. 12 ఏళ్ల తర్వాత సీమకు 40 టీఎంసీల నీరు అందుబాటులోకి వచ్చింది. ఈ సందర్భంగా జలవనరులశాఖ ఏర్పాటు- చేసిన ఛాయాచిత్ర ప్రదర్శనను సీఎం తిలకించారు. ప్రాజెక్టు అలైన్ మెంట్, ఆయకట్టు-, కృష్ణా రివర్ బేసిన్ మ్యాప్‌లను పరిశీలించారు. పంపింగ్ స్టేషన్ వ్యూపాయింట్ నుంచి నీటి విడుదలను వీక్షించారు. నీటిపారుదలశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, ఎంపీ బైరెడ్డి శబరి, ఇరిగేషన్ ఉన్నతాధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

రాయలసీమలో అరాచకం సృష్టించాలని మాజీ సీఎం జగన్ చూస్తున్నారని ఈ సందర్భంగా ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. మన జీవితాల్లో వెలుగులు నింపేందుకు సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారని చెప్పారు. బనకచర్లపై జగన్ మాటలను చరిత్ర క్షమించదన్నారు. కేవలం 100 రోజుల్లోనే హంద్రీనీవా కాల్వ సామర్థ్యాన్ని 12 పంపులకు పెంచాం. వైకాపా హయాంలో గంప మట్టి కూడా తీయలేని పరిస్థితి నెలకొంది. జగన్ మళ్లీ పాలెగాళ్ల సంస్కృతిని ప్రోత్సహిస్తున్నారు. రాయలసీమను అభివృద్ధి చేసింది మా పార్టీయే. మీ వైపు ఎంతమంది మారినా.. మా వైపు ఒకే నాయకుడు ఉన్నారు. వైకాపా నేతలు రౌడీ రాజకీయాలు చేస్తున్నారని పయ్యావుల కేశవ్ విమర్శించారు.



# వల్లభనేని వంశీకి షాక్

**- ముందస్తు బెయిల్‌పై మళ్లీ విచారించండి**

**- హైకోర్టుకు సుప్రీం ధర్మాసనం ఆదేశం**

**న్యూఢిల్లీ,జూలై17( వెలుతురు):**

అక్రమ మైనింగ్ కేసులో వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. ముందస్తు బెయిల్ మంజూరు చేస్తూ రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సుప్రీం ధర్మాసనం పక్కన పెట్టేసింది. ఈ కేసులో వంశీకి ఇచ్చిన బెయిల్‌ను రద్దు చేయాలంటూ ఏపీ ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించింది. ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ సంజయ్ కుమార్, జస్టిస్ సతీష్ చంద్ర శర్మ ధర్మాసనం అనుమతించింది. రాష్ట్ర ప్రభుత్వ వాదనలు వినకుండా ముందస్తు బెయిల్ ఇవ్వడాన్ని సుప్రీం తప్పుబట్టింది. ఈ క్రమంలో గన్నవరం వైసిపి నేత వల్లభనేని వంశీ ముందస్తు బెయిల్ పై మరోసారి హైకోర్టులో విచారణ చేపట్టాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. వంశీకి ముందస్తు బెయిల్ మంజూరు చేస్తూ ఏపీ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సుప్రీంకోర్టు తప్పుబట్టింది. ఏపీ ప్రభుత్వ వాదనలు వినకుండా హైకోర్టు తీర్పు ఇచ్చినట్లు ప్రభుత్వం తరపు సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ సుప్రీంకోర్టుకు తెలిపారు. విచారించిన సుప్రీంకోర్టు ముందస్తు బెయిల్ పై తాజాగా విచారణ చేపట్టాలని హైకోర్టును ఆదేశించింది. ఇరువురి వాదనలు విని మెరిట్స్ ఆధారంగా నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ప్రభుత్వం కౌంటరు దాఖలు చేసిన నాలుగు వారాల్లో విచారణ ముగించి తీర్పు ఇవ్వాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. వారం రోజుల్లో కౌంటరు దాఖలు చేస్తామని ఏపీ ప్రభుత్వం తరపు సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ తెలిపారు. ఈ పిటిషన్‌పై తాజాగా విచారణ చేపట్టాలని ధర్మాసనం ఆదేశించింది. కేసు మెరిట్స్‌లోకి, పీటీ- వారెంట్స్‌లోకి వెళ్లడం లేదని స్పష్టం చేసింది న్యాయస్థానం. ఇరువురు వాదనలు విని మెరిట్స్ ఆధారంగా నిర్ణయం తీసుకోవాలని రాష్ట్ర హైకోర్టును ఆదేశించింది సుప్రీం. వారం రోజుల్లో కౌంటర్ దాఖలు చేస్తామని ఏపీ ప్రభుత్వ తరపు సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ.. కోర్టుకు చెప్పారు. ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేసిన నాలుగు వారాల్లో విచారణ ముగించి తీర్పు ఇవ్వాలని ఏపీ హైకోర్టును సుప్రీం కోర్టు తేల్చిచెప్పింది.



ఫిబ్రవరి 16న హైదరాబాద్‌లో ఉన్న వంశీని పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. గన్నవరంలో టీ-డీపీ కార్యాలయంపై దాడి, సత్యవర్ధన్ కిడ్నాప్ కేసు, భూ కబ్జా, నకిలీ ఇళ్ల పట్టాల కేసు ఇలా వివిధ కేసుల్లో దాదాపు 137 రోజుల పాటు- జైలులో ఉన్న వంశీ ఇటీ-వలే విడుదలయ్యారు. ఆయనపై నమోదైన కేసుల్లో కొన్నింటికి ముందుస్తు బెయిల్, మరికొన్ని కేసుల్లో షరతులతో కూడిన బెయిల్ లభించడంతో ఈనెల 2న వంశీ విజయవాడ జైలు నుంచి బయటకు వచ్చారు.

https://epaper.velthuru.com

వెలుతురు

cinema

# బాహుబలిని కట్టప్ప చంపకపోతే..

## సోషల్ మీడియా వేదికగా ఆసక్తికర చర్చ

బాహుబలి మూవీపై ఇప్పుడు సోషల్ మీడియా వేదికగా ఆసక్తికర చర్చ సాగుతోంది. బాహుబలిని కట్టప్ప ఎందుకు చంపాడు' పదేళ్ల కిందట యావత్ భారత్ దేశం ఈ ప్రశ్నకు సమాధానం కోసం ఎదురు చూసింది. ఒకవేళ 'బాహుబలిని కట్టప్ప చంపకపోతే' అంటూ 'బాహుబలి' టీ-మ్ అడిగిన ప్రశ్నకు రానా సమాధానం ఇచ్చారు. 'అదే జరిగితే, అతని బదులు నేనే చంపేసేవాడిని' అని అన్నారు. దీనిపై ప్రభాస్ స్పందించారు. 'రూ.1000 కోట్ల కలెక్షన్స్ సాధించిన పోస్టర్‌ను పంచుకుంటూ 'దీని కోసం నేను అదే చేయనిచ్చేవాడిని భళ్లా' అని రిప్లై ఇచ్చారు. ప్రస్తుతం ఇద్దరి మధ్య జరిగిన చర్చ సామాజిక మాధ్యమాల వేదికగా నవ్వులు పూయిస్తోంది. ప్రభాస్, రానా, అనుష్క, సత్యరాజ్, రమ్యకృష్ణ కీలక పాత్రల్లో ఎస్.ఎస్.రాజమౌళి దర్శకత్వంలో రూపొందిన ఎపిక్ యాక్షన్ మూవీ 'బాహుబలి'. రెండు భాగాలుగా వచ్చిన ఈ మూవీ తెలుగు సినీ ఖ్యాతిని ప్రపంచ యవనికపై నిలబెట్టింది. ఇప్పుడు ఈ రెండింటినీ కలిపి 'బాహుబలి: ది ఎపిక్' పేరుతో ఒకే మూవీగా విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఇప్పటికే ఇందుకు సంబంధించిన పనులు మొదలయ్యాయి. ఈ క్రమంలో ప్రభాస్, రానాల మధ్య సామాజిక మాధ్యమాల వేదికగా ఆసక్తికర చర్చ నడిచింది. బాహుబలి: ది ఎపిక్' రన్-టైమ్‌పై ప్రస్తుతం చర్చ నడుస్తోంది. 'బాహుబలి: ది బిగినింగ్', 'బాహుబలి: ది కన్‌క్లూజన్' రెండు సినిమాల నిడివి కలిపితే ఐదున్నర గంటలకు పైనే ఉంది. ఈ మొత్తాన్ని మూడున్నర గంటలకు కాస్త అటూఇటూగా కట్ చేయాల్సి ఉంది. ప్రస్తుతం టీ-మ్ ఈ పనిలోనే ఉంది. కథాగమనంలో ఎలాంటి ఇబ్బంది లేకుండా రెండు సినిమాలను కలపడం కత్తిమీద సామే. ఇదే విషయమై చిత్ర బృందం కూడా స్పందించింది. అక్టోబరు 31న 'బాహుబలి: ది ఎపిక్'ను విడుదల చేయనున్నారు.




# హరిహరవీరమల్లు మూవీకి ఐదేళ్లు

## ప్రమోషన్లలో పలు ఆసక్తికర విషయాలు పంచుకున్ననిధి

హరిహర వీరమల్లు మూవీ జులై 24న థియేటర్లలోకి రాబోతోంది. ఈ సందర్భంగా హీరోయిన్ నిధి అగర్వాల్ వరుస ఇంటర్వ్యూలు ఇస్తూ ప్రమోషన్లు చేస్తోంది. అయితే ఈ సినిమా మొదలై ఐదేళ్లు అవుతోంది. ఇన్నేళ్లుగా మూవీ వాయిదాలు పడుతూనే వచ్చింది. ఇన్నేళ్లు పడుతుందనే విషయం నిధి అగర్వాల్ కు తెలియదు. అందుకే మూవీకి ఒప్పుకుంది. కానీ అనుకోకుండా మూవీ షూటింగ్ కు ఇన్నేళ్లు పట్టింది. అయితే ఈ ఐదేళ్లు నిధి వేరే సినిమాలు కూడా పెద్దగా చేయలేదు. ఎందుకంటే అందుకు నిధి చేసుకున్న వీరమల్లు అగ్రిమెంట్. ఈ అగ్రిమెంట్ ప్రకారం సినిమా అయిపోయేదాకా వేరే మూవీలు ఒప్పుకోవడానికి వీల్లేదు. మరి ఈ ఐదేళ్లు ఫైనాన్షియల్ గా ఎలాంటి ప్రాబ్లమ్ రాలేదా అంటూ ఓ విలేకరి అడిగిన ప్రశ్నకు నిధి ఆన్సర్ ఇచ్చింది. ప్రతి నెల నాకు ఒక్క షాప్ ఓపెనింగ్ అయినా వచ్చేది. దాంతో పాటు- యాడ్ ప్రమోషన్లు కూడా వచ్చాయి. అందుకే వాటితో మేనేజ్ చేశాను. ఇన్నేళ్లు ఆలస్యం అయినా ఓ మంచి పాత్రతో వస్తున్నాను అనే మంచి ఫీల్ అయితే ఉంది. అంటూ తెలిపింది నిధి అగర్వాల్.





# ప్రభాస్ ఇంట్లో ఖరీదైన కల్పవృక్షం

సినిమాల విషయం పక్కన పెడితే లైఫ్ స్టైల్ విషయాల్లో ప్రభాస్ వార్తల్లో నిలుస్తూ ఉంటాడు. తాజాగా మరోసారి అందరి దృష్టిని ఆకర్షించారు. ఆయన కొత్త ఇంట్లో ఏర్పాటు చేసిన ఒక విలువైన చెట్టుపై ఇప్పుడు అందిరి దీష్టి పడింది. అదే కల్పవృక్షం. ఈ చెట్టు- కోసం ప్రభాస్ ఏకంగా రూ. కోటి వరకు ఖర్చు పెట్టినట్టు- సమాచారం. ఈ విషయం సోషల్ మీడియా లో హాట్ టాపిక్ గా మారింది. హిందూ పురాణాలలో కల్పవృక్షంకి ఎంతో ప్రాధాన్యత ఉంది. దేవతల వనంలో ఉండే ఈ చెట్టు-, భక్తుల కోరికలు తీర్చే చెట్టు-గా చెప్పబడుతుంది. శాంతి, సంతానం, సంపద లాంటి ఆశయాల కోసం ఈ చెట్టును కొందరు గృహప్రవేశం సమయంలో, పూజ స్థలాల్లో లేదా ప్రత్యేకంగా ఇంటి పెరట్లో ఏర్పాటు చేస్తారు. ఈ చెట్టు వయస్సును బట్టి దాని విలువ నిర్ధారితమవుతుంది. ఇప్పుడు ప్రభాస్ కొనుగోలు చేసిన కల్పవృక్షం వయసు దాదాపు 100 ఏళ్లు. అందుకే దాని ధర ఏకంగా కోటి రూపాయలు దాటిందట. ప్రభాస్ హైదరాబాద్‌లో నిర్మిస్తున్న విలాసవంతమైన కొత్త ఇంటిలో ఈ చెట్టును ప్రత్యేకంగా దిగించి నాటించారట. ఇది కేవలం సౌందర్యాని కోసం కాదు - ఓ శుభం, శాంతిగా ఉండేందుకు ఏర్పాటు- చేసినదట. ఇంత వరకు ఈ రేంజ్‌లో ఉండే కల్పవృక్షం కేవలం ముఖేష్ అంబానీ ఇంట్లో ఉందని సమాచారం. ఇప్పుడు ప్రభాస్ కూడా అదే తరహాలో స్థిరపడినట్లు ఫిల్మ్ నగర్ వర్గాల్లో టాక్.



# ఆస్కార్ లెవల్లో మహేశ్ మూవీకి ప్లాన్


దర్శకధీరుడు రాజమౌళి ఏం చేసినా భారీ ప్లాన్ తోనే చేస్తాడు. ఇప్పుడు మహేశ్ బాబుతో తీస్తున్న ఎస్ ఎస్ ఎంబీ29 సినిమా కోసం భారీ ప్లాన్ చేస్తున్నాడంట. ఆస్కార్ అవార్డు కోసం రాజమౌళి బిగ్ స్కెచ్ వేస్తున్నట్టు- తెలుస్తోంది. ఆల్రెడీ త్రిబుల్ ఆర్ మూవీతో ఒకటి తీసుకొచ్చాడు. ఇప్పుడు ఇంకోదానిపై కన్నేసినట్టు తెలుస్తోంది. అయితే తెలుగు నిర్మాణ సంస్థలతో మూవీ చేస్తే ప్రతిసారి ఫారిన్ కేటగిరీలో నామినేషన్స్ వేయాల్సి వస్తోంది. అప్పుడు ఆస్కార్ అవార్డుల అవకాశాలు బాగా తగ్గిపోతున్నాయి. ప్రస్తుతం మహేశ్ తో చేస్తున్న మూవీని శ్రీ దుర్గా ఆర్ట్స్ బ్యానర్ మీద డాక్టర్ కెఎల్ నారాయణ నిర్మిస్తున్నారు. తెలుగు బ్యానర్ మీద కాకుండా హాలీవుడ్ బ్యానర్ ను మెయిన్ నిర్మాణ సంస్థగా చూపించేందుకు రాజమౌళి ప్రయత్నిస్తున్నారంట. అందుకోసం హాలీవుడ్ కు చెందిన నిర్మాణ సంస్థలతో చర్చలు జరుపుతున్నట్టు- తెలుస్తోంది. హాలీవుడ్ నిర్మాణ సంస్థను మొదటి ప్రొడ్యూసర్ గా చూపించి కేఎల్ నారాయణను రెండో సంస్థగా చూపించవచ్చు. అలా చేస్తే మూవీ హాలీవుడ్ కోటాలో నేరుగా ఆస్కార్ అవార్డుకు నామినేట్ చేయొచ్చు. అప్పుడు ఎక్కువ విభాగాల్లో ఆస్కార్ కు నామినేషన్స్ వేయొచ్చు. కాకపోతే మూవీ షూట్ ను డైరెక్ట్ గా ఇంగ్లిష్ లో చేయాలి. అదేమంత పెద్ద కష్టం కాకపోయినా.. కొంత బడ్జెట్ పెరుగుతుంది. ఆ లెక్కలు అన్నీ కార్తికేయ చూసుకుంటున్నట్టు- తెలుస్తోంది. అన్నీ కుదిరితే త్వరలోనే దీనిపై అనౌన్స్ మెంట్ వస్తుంది.



# సోషియో డ్రామాగా వస్తున్న పరదా మూవీ

అనుపమ పరమేశ్వరన్ కీలక పాత్రలో ప్రవీణ్ కండ్రేగుల తెరకెక్కించిన చిత్రం 'పరదా'. భిన్నమైన సోషియో డ్రామా కథాంశంతో రూపొందింది. ఆగస్టు 22న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకురానున్నట్లు టీమ్ అధికారికంగా ప్రకటించింది. తాజాగా ఈ సినిమా నుంచి థీమ్ ఆఫ్ పరదా 'యత్ర నార్యస్తు పూజ్యంతే..' అనే పాటను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు- చేసిన ఈవెంట్‌కు నిర్మాత సురేశ్‌బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఒక మంచి విడుదల తేదీ దొరకడానికి ఆరు నెలలు పట్టింది. అన్ని ఏర్పాట్లు- చేసుకున్న తర్వాత అదేరోజు పెద్ద సినిమా రిలీజ్ అయ్యేది. థియేటర్లు దొరకలేదు. అందుకే ఇంత సమయం పట్టింది. నిజం చెప్పాలంటే.. ఒక అమ్మాయి ప్రధాన పాత్రలో నటించిన సినిమా వస్తుందంటే.. ఎవరూ ముందుకురారు. నిర్మాతలు, ఓటీటీ- సంస్థలు, ఒక్కోసారి ఆడియన్స్ కూడా ప్రోత్సహించడానికి ముందుకురారు. అది ఎంత మంచి సినిమా అయినా అంతే. దాన్ని తప్పు అని నేను అనడం లేదు. అది వాస్తవం. 'పరదా' కారణంగానే ఈ వాస్తవాన్ని తెలుసుకున్నాను. మా సినిమా సంవత్సరం క్రితమే రెడీ అయింది. ఏడాదిగా మా టీమ్ పడిన కష్టం దగ్గర నుంచి చూశాను. ఇది చిన్న సినిమా అని అందరూ చెబుతున్నారు.. కానీ ఇది చాలా మంచి సినిమా. ఎన్నో కమర్షియల్ మూమెంట్స్ ఉంటాయి. 'పరదా'ను థియేటర్‌లలో చూడాలని కోరుకుంటు-న్నాను. ఇప్పటివరకూ మీ సపోర్ట్‌కు ధన్యవాదాలు. ఇకపై కూడా ఇలానే ఆదరిస్తారని ఆశిస్తున్నాను అని అనుపమ అన్నారు. చిరంజీవి పుట్టినరోజుకు మించి ఈ సినిమాను విడుదల చేయడానికి మంచి తేదీ ఉండదు. అందుకే ఆగస్టు 22న దీన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని నిర్ణయించాం. నా మొదటి చిత్రం 'సినిమా బండి'కి ఇఫీలో అవార్డు వచ్చినప్పుడు నేను చిరంజీవి దగ్గర నుంచి దీవెనలు తీసుకున్నాను. 10 ఏళ్ల క్రితం రామానాయుడు స్టూడియోలో సురేశ్ బాబును కలిశాను. అప్పుడే నన్ను ప్రోత్సహించారు. 'పరదా' కథ విన్న తర్వాత సురేశ్‌బాబు కళ్లల్లో నీళ్లు తిరిగాయి. ఇది నాకెంతో ప్రత్యేకం. సినిమా అంతా పరదాలోనే ఉండాలంటే ఏ నటీ- అంగీకరించదు. ఇలాంటి ఛాలెంజింగ్ రోల్‌కు అనుపమ ఓకే చెప్పారు. మా టీమ్ అందరికీ ఇది బాహుబలి లాంటి సినిమా అని దర్శకుడు చెప్పారు. దీని -ట్రైలర్ చూసి నిజంగా షాక్ అయ్యాను. చిత్రబృందమంతా ఎంతో ఆసక్తిగా పనిచేసింది. ధైర్యంగా దీన్ని తీశారు. సినిమా పరిశ్రమ ముందుకుసాగాలి అంటే ఇలాంటి చిత్రాలు రావాలి. నటీనటులంతా వారి పాత్రలకు వందశాతం న్యాయం చేశారని నిర్మాత సురేశ్‌బాబు చెప్పారు. సినిమా ఎప్పుడు విడుదలైందనేది ముఖ్యం కాదని.. ఎంత విజయం సాధించిందనేది ముఖ్యమని సత్యదేవ్ అన్నారు.



# మోనికా పాట కోసం బాగా కష్టపడ్డా

## - పూజాహెగ్డే

రజనీకాంత్ హీరోగా లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'కూలీ' సినిమాలో స్పెషల్ సాంగ్ కోసం వర్క్ చేశారు నటి పూజా హెగ్డే. మోనికా బెల్లూచి అంటూ సాగే ఈ పాట ప్రస్తుతం ఇంటర్నెట్‌ను షేక్ చేస్తోంది. పూజాహెగ్డే, సౌబిన్ షాహిర్ డ్యాన్స్‌కు సినీప్రియులు ఫిదా అయ్యారు. ఈ పాటకు వస్తోన్న ఆదరణను ఉద్దేశించి తాజాగా పూజాహెగ్డే ఆసక్తికర పోస్ట్ పెట్టారు. దీనిని ఆదరించిన వారందరికీ ధన్యవాదాలు చెప్పారు. కాలు బెణికినప్పటికీ పాట కోసం వర్క్ చేసినట్లు- ఆమె చెప్పారు. మోనికాపై మీరు చూపిస్తోన్న ప్రేమాభిమానానికి ధన్యవాదాలు. నా కెరీర్‌లో ఎంతగానో శ్రమించిన పాట ఇది. విపరీతమైన వేడి, ఎండ, దుమ్ము. కాలు బెణికిన తర్వాత నేను చేసిన తొలి సాంగ్ అయినప్పటికీ ఇవేమీ స్క్రీన్‌పై కనిపించకుండా కేవలం గ్లామరస్‌గా ప్రేక్షకులను అలరించేందుకు శ్రమించా. మోనికా కోసం నా బెస్ట్ ఇచ్చా. థియేటర్లలో చూసినప్పుడు ఇది తప్పకుండా అద్భుతంగా ఉంటుంది. నేను మీకు మాటిస్తున్నా. మీరంతా డ్యాన్స్ చేస్తారు. ఈ టాస్క్‌లో నాకు సపోర్ట్‌గా నిలిచిన డ్యాన్సర్లకు థాంక్యూ అని ఆమె చెప్పుకొచ్చారు. అంతేకాకుండా మహాశివరాత్రి నాడు ఈ పాట షూట్ చేసినట్లు- ఆమె చెప్పారు. ఆరోజు తాను ఉపవాసం ఉన్నట్లు- తెలిపారు. యాక్షన్ థ్రిల్లర్ మూవీగా 'కూలీ' సిద్ధమవుతోంది. హార్బర్ ఇతివృత్తంగా సాగే కథ ఇది. నాగార్జున, ఆమిర్‌ఖాన్, ఉపేంద్ర, సౌబిన్ షాహిర్, శ్రుతిహాసన్ కీలక పాత్రలు పోషించారు. ఆగస్టు 14న విడుదల కానుంది. ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఇటీవల 'మోనికా' పాటను టీమ్ విడుదల చేసింది. ఇప్పటివరకూ ఈ పాట తెలుగు, తమిళం, హిందీలో 21 మిలియన్లకు పైగా వ్యూస్ సొంతం చేసుకుంది. సౌబిన్ షాహిర్ డ్యాన్స్‌ను అందరూ మెచ్చుకుంటున్నారు.

# బీహార్‌లో నితీష్ ఉచిత వల

**- 125 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఆఫర్**



**పాట్నా,జూలై17( వెలుతురు):**
బీహార్ అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతుండటంతో నితీష్ ప్రభుత్వం ఓటర్లపై ఉచితాల వలను ప్రయోగించింది. ప్రజలకు 125 యూనిట్ల వరకు విద్యుత్ ఉచితమని గురువారం ప్రకటించారు. మొదటి నుండి రాష్ట్రవ్యాప్తంగా తక్కువ ధరలకు విద్యుత్‌ను అందిస్తున్నాము. ఇప్పుడు ఆగస్ట్ 1 నుండి అంటే జులై బిల్లు నుండే రాష్ట్రంలోని గృహ వినియోగదారులు 125 యూనిట్ల విద్యుత్ వరకు ఎలాంటి నగదు చెల్లించాల్సి అవసరం లేదు. దీంతో రాష్ట్రంలోని మొత్తం 1.67కోట్ల కుటుంబాలకు ప్రయోజనం చేకూరుతుందని ఎక్స్‌లో పేర్కొన్నారు. రాబోయే మూడేళ్లలో గృహాల పైకప్పులపై లేదా ప్రభుత్వ స్థలాల్లో సౌరవిద్యుత్ ఎ÷-లాంట్లను ఏర్పాటు- చేయాలని నిర్ణయించామని పేర్కొన్నారు. కుటీ-ర్ జ్యోతి పథకం కింద అత్యంత పేద కుటు-ంబాలకు, సౌరవిద్యుత్ ఎ÷-లాంట్లకు అయ్యే ఖర్చును రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందని, మిగిలిన వారికి ప్రభుత్వం తగిన మద్దతును అందిస్తుందని తెలిపారు. అంటే గృహ వినియోగదారులు ఇకపై 125 యూనిట్ల వరకు విద్యుత్ కోసం ఎటు-వంటి ఖర్చు భరించాల్సిన అవసరంలేదని, రాబోయే మూడేళ్లలో రాష్ట్రంలో 10,000 మెగావాట్ల వరకు సౌరశక్తి అందుబాటు-లో ఉంటుందని అన్నారు. తాము అధికారంలోకి వస్తే 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తామని రాష్ట్రీయ జనతాదళ్ (ఆర్‌జెడి) నేత, మాజీ డిప్యూటీ- సిఎం తేజస్వీయాదవ్ ప్రకటించిన సంగతి తెలిసిందే. తమ నేత 200 యూనిట్ల వరకు విద్యుత్ ఉచితమని ప్రకటించడంతో బీహార్ సిఎం నితీష్‌కుమార్ దిగిరావాల్సి వచ్చిందని ఆర్‌జెడి అధికార ప్రతినిధి శక్తి సింగ్ యాదవ్ ఏద్దేవా చేశారు.

# లిక్కర్ కేసులో అసలు దోషి జగన్

**- అందుకే ఎదురుదాడి విమర్శలు**


**- మండిపడ్డ మాజీమంత్రి సోమిరెడ్డి**



**నెల్లూరు,జూలై17( వెలుతురు):**
ఏపీ లిక్కర్ కేసులో అసలు బాస్ జగనేనని ప్రపంచానికి తెలిసిపోయిందని టిడిపి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఆ భయంతోనే జగన్ అతి క్రూర మనస్తత్వంతో వ్యవహారిస్తున్నారని ఎమ్మెల్యే సోమిరెడ్డి ఘాటు విమర్శలు చేశారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. జగన్ డిప్రెషన్‌లో ఉన్నారంటూ వ్యాఖ్యలు చేశారు. 'సినిమాల్లో విలన్స్ నరికేయండి.. ఆ నా కొడుకుని అని అంటారు.. నువ్వు కూడా అదే డైలాగ్ చెబుతావా? ఇటువంటి వాళ్లని చూస్తే రాజకీయాల్లోకి ఎందుకొచ్చామా అనిపిస్తుందని అంటూ కామెంట్స్ చేశారు. టీడీపీ ముఖ్య నేతలు ఏమి చేశారని జైళ్లకి పంపారని ప్రశ్నించారు. చంద్రబాబు ఇళ్లు, పార్టీ కార్యాలయంపై దాడులు ఎందుకు చేయించారని నిలదీశారు. జగన్ బుద్ధిమంతుడు.. తాము అరాచకవాదులమా అంటూ ఫైర్ అయ్యారు. ఒక్క ఛాన్స్ అని అధికారంలోకి వచ్చి వ్యవస్థలన్నింటినీ నిర్వీర్యం చేశారని విమర్శించారు. 11 సీట్లతో ప్రజలు ఈడ్చికొట్టారు. అసెంబ్లీకి రావంటావా? రిజైన్ చేయి, మీ ఎమ్మెల్యేలతో రిజైన్ చేయించు. సిట్ కేసులో రూ.3200 కోట్లు ఎక్కడికి పోయాయో చెప్పు అంటూ సోమిరెడ్డి సవాల్ చేశారు. ఇన్ని కేసులు ఉన్నా నోరు మెదపవే. నీ మద్యం తాగించి 33 మందిని చంపేశావ్? లక్షల మందిని బెడ్ ఎక్కించావ్?' అంటూ జగన్‌పై సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అరాచక పాలన సాగించిన జగన ఇప్పుడు నీతులు పలుకుతున్నారని, మళ్లీ తమదే రాజ్యం అంటూ పోజులు కొడుతున్నారని మండిపడ్డారు. కలలో కూడా ప్రజాలు జగన్‌ను నమ్మరని అన్నారు.

# నటి రన్యారావుకు ఏడాది జైలు

**- స్మగ్లింగ్ నివారణ బోర్డు కీలక ఉత్తర్వులు**



**బెంగళూరు,జూలై17( వెలుతురు):**
అక్రమంగా బంగారం తీసుకొస్తూ రెడ్ హ్యాండెడ్‌గా దొరికిపోయి సంచలనం సృష్టించిన కన్నడ నటి రన్యారావు కేసులో తాజాగా కీలక పరిణామం చోటుచేసుకుంది. రన్యారావుకు ఏడాది పాటు జైలు శిక్ష పడింది. విదేశీ మారక ద్రవ్య పరిరక్షణ, స్మగ్లింగ్ కార్యకలాపాల నివారణ బోర్డు ఈ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కేసులో రన్యారావుతో పాటు- మరో ఇద్దరు నిందితులైన తరుణ్ కొండారు రాజు, సాహిల్‌లకు కూడా ఇదే శిక్ష విధించినట్లు బోర్డు తెలిపింది. అక్రమ రవాణాకు సంబంధించి బలమైన ఆధారాలు ఉన్న నేపథ్యంలో శిక్షా కాలంలో వారు బెయిల్ కోసం దరఖాస్తు చేసుకునే అవకాశం లేదని తెలిపింది. దీంతో ముగ్గురు నిందితులు ఏడాది పాటు- జైల్లోనే ఉండాల్సిఉంది. ఈ కేసులో ప్రతి మూడు నెలలకు ఒకసారి విచారణలు జరుగుతాయని పేర్కొంది. ఇలా ఏడాది వరకు కొనసాగుతాయని వెల్లడించింది. దుబాయ్ నుంచి బంగారాన్ని అక్రమంగా తరలిస్తూ మార్చి తొలి వారంలో రన్యారావు బెంగళూరు అంతర్జాతీయ విమానాశ్రయంలో రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడిన వ్యవహారం దేశవ్యాప్తంగా సంచలనం రేపింది. ఆమె నుంచి 14.3 కిలోల బంగారాన్ని డీఆర్ఐ అధికారులు స్వాధీనం చేసుకొని అరెస్టు చేశారు. ఈ కేసు విచారణ సమయంలో ఆమె నివాసంలో ఈడీ అధికారులు సోదాలు చేసి రూ.34.12 కోట్ల విలువైన ఆస్తులను జప్తు చేశారు. ఇక, అక్రమంగా బంగారం తరలించడంలో రన్యారావు సహచరులైన తరుణ్ కొండూరు రాజు, సాహిల్ జైన్‌లు కీలక పాత్ర పోషించినట్లు- దర్యాప్తులో వెల్లడైంది. దీంతో వారిని కూడా అధికారులు అరెస్టు చేశారు.

# బీహార్‌లో ఆందోళన కలిగిస్తున్న హత్యలు

## పట్టపగలే ఆస్పత్రిలో నేరస్థుడిని హతమార్చిన దుండగులు



**పాట్నా,జూలై17( వెలుతురు):**
అసెంబ్లీ ఎన్నికల ముందు బీహార్‌లో హత్యల పరంపర ఆందోళన కలిగిస్తోంది. మొన్నటికి మొన్న బీజేపీ నేత, వ్యాపారవేత్త గోపాల్ ఖేమ్కా ఇంటి దగ్గరే హత్యకు గురయ్యారు. కారులో ఇంటికి చేరిన ఆయన్ను అతి సమీపం నుంచి తుపాకీతో కాల్చడంతో ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన నుంచి ఇంకా తేరుకోక ముందు తాజాగా గురువారం ఉదయం పట్టపగలు ఆస్పత్రిలో కరుడుగట్టిన ఒక నేరస్థుడ్ని ప్రత్యర్థి గ్యాంగ్ తుపాకులతో కాల్చి చంపింది. ఈ ఘటన రాష్ట్రాన్ని కుదిపేస్తోంది. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. నితీష్ ప్రభుత్వంలో ప్రజలకు భద్రత కరవైందని విపక్షాలు దుమ్మెత్తిపోస్తున్నాయి. కరుడుగట్టిన నేరస్థుడు చందన్ మిశ్రా వైద్యం నిమిత్తం పెరోల్‌పై జైలు నుంచి బయటకు వచ్చాడు. పాట్నాలోని పరాస్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. గురువారం ప్రత్యర్థి వర్గానికి ఐదుగురు సభ్యులు కలిగిన ముఠా ఆస్పత్రిలోని చందన్ మిశ్రా ఉన్న గదిలోకి ప్రవేశించి తుపాకులతో విరుచుకుపడ్డారు. బుల్లెట్లు- దూసుకెళ్లడంతో చందన్ మిశ్రా అక్కడికక్కడే చనిపోయాడు. ఇక తుపాకీ శబ్దాలకు రోగులు, బంధువులు హడలెత్తిపోయారు. అనంతరం దుండుగులు అక్కడ నుంచి పరారయ్యారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సీసీటీవీలో రికార్డ్ అయింది. బక్సర్ జిల్లా నివాసి అయిన చందన్ మిశ్రా కరుడు గట్టిన నేరస్థుడు. అతడిపై డజన్ల కొద్దీ కేసులున్నాయి. భాగల్పూర్ జైల్లో ఉంటున్నాడు. వైద్య చికిత్స కోసం పెరోల్‌పై పాట్నా ఆస్పత్రికి వచ్చాడు. అయితే ప్రత్యర్థి వర్గం కాల్చి చంపినట్లు పోలీసులు తెలిపారు. బాక్సర్ జిల్లా పోలీసుల సాయంతో నిందితులను గుర్తించినట్లు- పోలీసులు వెల్లడించారు. ఈ హత్యలో ఆస్పత్రి సిబ్బంది ప్రమేయం ఉందా? అన్న కోణంలో కూడా దర్యాప్తు చేస్తున్నట్లు- సీనియర్ పోలీసు సూపరింటెండెంట్ కార్తీకాయ్ శర్మ పేర్కొన్నారు. చందన్ మిశ్రా గాయాలతో ప్రాణాలు కోల్పోయాడని చెప్పారు. నేరస్థులను పట్టుకుంటామని ఉప ముఖ్యమంత్రి విజయ్ సిన్హా హామీ ఇచ్చారు. ఇటువంటి సంఘటన దురదృష్టకరమని... దీనిపై సమగ్ర దర్యాప్తు జరుగుతుందని చెప్పారు. నేరస్థులను పట్టుకుని కఠినంగా శిక్షిస్తామని బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ అన్నారు. అయితే ప్రజలకు రక్షణ లేకుండా పోయిందని, హత్యలకు సిఎం సమాదానం చెప్పాలని విపక్ష తేజస్వీ యాదవ్ డిమాండ్ చేశారు.

# లోకేశ్‌పై పదేపదే విమర్శలు సహించం

**- సతీష్ కుమార్ రెడ్డికి రాంగోపాల్ రెడ్డి హెచ్చరిక**



**కడప,జూలై17( వెలుతురు):**
వైసీపీ అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి దగ్గర మెప్పు పొందడానికి నారా లోకేష్ పై ఆరోపణలు చేస్తున్నారని, లోకేశ్‌ను టార్గెట్ చేసి మాట్లాడితే సహించేది లేదని శాసనమండలి సభ్యుడు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి హెచ్చరించారు. గురువారం పులవెందుల పట్టణంలోని తన నివాసంలో మీడియాతో మాట్లాడుతూ ఇటీవల కాలంలో సతీష్ కుమార్ రెడ్డి టిడిపి నాయకులపై తన స్థాయికి మించి మాట్లాడడం జరుగుతుందన్నారు. 2005లో వేల్పుల కాల్పుల ఘటనలో సంబంధం లేకున్నా జంట హత్య కేసులు పెట్టించడమే కాకుండా వైయస్సార్ గుండాల చేత చంపడానికి ప్రయత్నించిన ఘటనలు మరిచిపోయావా అని ప్రశ్నించారు. అంతేకాకుండా ఆ సమయంలో టిడిపి పార్టీ నాయకుల ఇళ్లపై దాడులు చేసి కుల్చింది వాస్తవం కాదా అన్నారు. గతాన్ని మరిచి ప్రస్తుతం వైయస్ జగన్ మంచివాడు అని చెప్తుంటే సతీష్ రెడ్డి నైజం అర్థమవుతుంది అన్నారు. వైసీపీ ప్రభుత్వం వస్తే లోకేష్ సింగపూర్ పారిపోతారని ఆరోపణలు చేస్తున్నారని గత 2019 వైసిపి ప్రభుత్వం వస్తే లోకేష్ ఎక్కడికి పారిపోలేదని కుప్పం నుంచి విజయనగరం వరకు పాదయాత్ర వచ్చేసి ప్రజా సమస్యలు తెలుసుకుని కూటమి ప్రభుత్వం అధికారం రావడానికి ముఖ్యపాత్ర వహించిన వ్యక్తి లోకేష్ అన్నారు. కూటమి ప్రభుత్వం కక్ష సాధింపులు చేసి ఉంటే నువ్వు వేసిన అక్రమ లేఅవుట్ లు, నువ్వు పెట్టిన పాఠశాల పై చర్యలు తీసుకుని ఉండేవారమ న్నారు. వైసీపీ నాయకులు అధికారంలో ఉన్నప్పుడు కుంభకోణాలు చేస్తే అరెస్టు చేయడం తప్పా అని ఆయన ప్రశ్నించారు. కృష్ణా జలాలను పులివెందులకు తీసుకురావడం కోసం రూ. 650 కోట్లు భూములు కోల్పోయిన వారికి ఇచ్చి నీళ్లు తెచ్చిన ఘనత చంద్రబాబు నాయుడు ది అన్నారు. అంతే కాకుండా టీ-డీపీ లో మీరు ఉన్నప్పుడు అనుచరులను వైయస్ కుటుంబ సభ్యులు హత్యలు చేయించినది వాస్తవం కాదా అన్నారు. నిన్ను నమ్ముకుని పార్టీలో చాలామంది ఆర్థికంగా కాకుండా ప్రాణాలు కోల్పోయిన వారు కూడా ఉన్నారు. ఇప్పటి-కై-నా అసత్య ప్రచారాలు మానుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ తుగుట్ల రాఘవరెడ్డి, టిడిపి నాయకులు అంకిరెడ్డి, మైసూరా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బలూచి లిబరేషన్ దాడులు

**- వరుస ఘటనలతో పాక్ సైన్యం ఉక్కిరిబిక్కిరి**

**- రెండ్రోజుల్లో 27మంది సైనికుల హతం**

**ఇస్లామాబాద్,జూలై17( వెలుతురు):**
బలోచ్ లిబరేషన్ ఆర్మీ పాకిస్థాన్ సైన్యానికి ఊపిరి సలుపనివ్వడం లేదు. వరుస దాడులతో విరుచుకు పడుతున్నారు. గత రెండ్రోజుల్లో 27 మంది పాక్ సైనికులను మట్టుపెట్టినట్లు ఆ సంస్థ ప్రకటించింది. ఈ విషయాన్ని ఆ సంస్థ ఓ సోషల్ మీడియా పోస్టులో వెల్లడించింది. బీఎల్‌ఏకు చెందిన ఫతే స్క్వాడ్ కలాత్‌లోని నిమ్రాగ్ క్రాస్ వద్ద సైనికులను తరలిస్తున్న ఓ బస్సును లక్ష్యంగా చేసుకొని దాడి చేసింది. ఇందులో 27 మంది సైనికులు చనిపోగా.. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ బస్సు కరాచీ నుంచి క్వెట్టాకు దళాలను తరలిస్తుండగా ఈ దాడి చోటు-చేసుకొంది. మరో ఘటనలో క్వెట్టాలోని హజార్‌గంజ్‌లో ఐఈడీ పేల్చి మరో ఇద్దరు సైనికులను హతమార్చినట్లు బీఎల్ఏ వెల్లడించింది. మంగళవారం కలాత్‌లోని ఖజినా ప్రాంతంలో మరో ఐఈడీ పేల్చి నలుగురు సైనికులను , బుధవారం గుజ్రోకోర్ ఏరియాలో దాడి చేసి మరో ఆరుగురు సైనికులను హత్య చేసినట్లు- బీఎల్ఏ ప్రకటించింది. వీరిలో మేజర్ సయిద్ రబ్ నవాజ్ తరీక్ కూడా ఉన్నట్లు- చెప్పింది. సమీపంలోని సైనిక కాన్వాయ్‌ను స్నైపర్లు లక్ష్యంగా చేసుకోవడంతో.. ఆ కాన్వాయ్ అక్కడినుంచి వెళ్లిపోయింది. ఇక ముగ్గురు బీఎల్ఏ దళ సభ్యులు చనిపోయినట్లు- వచ్చిన వార్తలను ఖండించింది. ఈ ఏడాది జనవరి నుంచి జూన్ బలోచ్ రెబల్స్ మొత్తం 286 దాడులు చేశారు.



ఈ క్రమంలో వివిధరకాల వ్యూహాలను అమల్లోకి తెచ్చారు. వీటిల్లో మూడు ఆత్మాహుతి దాడులు ఉన్నాయి. బీఎల్ఏ చేసిన మొత్తం దాడుల్లో 700 మందికి పైగా చనిపోయారు. 290 మందిని అదుపులోకి తీసుకొన్నట్లు- బీఎల్ఏ చెబుతోంది. ఈ క్రమంలో 133 వాహనాలను లక్ష్యంగా చేసుకొంది. ఏకంగా ఓ రైలునే హైజాక్ చేసింది. దీంతోపాటు- ఈ ఏడాది మొత్తం 45 వ్యూహాత్మక ప్రాంతాలను పాక్ నుంచి స్వాధీనం చేసుకొన్నట్లు- గణాంకాలు చెబుతున్నాయి.

# ఇందిరమ్మ ఇళ్లల్లో పారదర్శకత పాటించాలి

**- అధికారులకు కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశాలు**



**నల్లగొండ,జూలై17( వెలుతురు):**
ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో జిల్లాస్థాయి మొదలుకుని గ్రామస్థాయి వరకు అధికారులు, సిబ్బంది పారదర్శకత పాటించాలని, ఎలాంటి విమర్శలు, ఆరోపణలకు తావు లేకుండా చూసుకోవాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం దామరచర్ల ఎంపీడీఓ కార్యాలయాన్ని ఆమె ఆకస్మికంగా సందర్శించారు. ఎంపీడీఓ, తాసీల్దార్, మండల ప్రత్యేక అధికారి, గృహ నిర్మాణ శాఖ అధికారులతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై సమీక్షించారు. లబ్ధిదారులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇండ్లు నిర్మించుకునేలా చూడాలన్నారు. ఇండ్లు నిర్మించుకున్న వారికి నిబంధనల మేరకు వివిధ స్థాయిల్లో చెల్లింపులు చేయాలని, ఇళ్ల నిర్మాణంలో విమర్శలు, ఆరోపణలకు ఆస్కారం ఇవ్వవద్దని చెప్పారు. లబ్ధిదారులు ఇంటి నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేసుకోవాలన్నారు. నిబంధనలకు లోబడి ఇల్లు నిర్మించుకున్న వారికి మాత్రమే బిల్లుల చెల్లింపు జరుగుతుందన్నారు. ఈ విషయంలో లబ్ధిదారులు, ప్రజా ప్రతినిధులు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, గృహ నిర్మాణ శాఖ పీడీ రాజ్ కుమార్, మండల ప్రత్యేక అధికారి, డీసీఓ పత్యా నాయక్, తాసీల్దార్ జావహర్‌లాల్ పాల్గొన్నారు.

# తిరుమలలో చిరుతల సంచారం

**- భయాందోళనలో శ్రీవారి భక్తులు**



**తిరుమల,జూలై17( వెలుతురు):**
గత కొంతకాలంగా తిరుమల శ్రీవారి భక్తులను చిరుత పులులు సంచారం భయాందోళనలకు గురి చేస్తున్నాయి. గత కొంతకాలంగా పలు ప్రాంతాల్లో చిరుత పులులు నడకదారులకు దగ్గరలోనే కనిపించడంతో ఆందోళనకు గురయ్యారు. తాజాగా మరోసారి అలిపిరి జూ పార్క్‌కు సమీపంలోనే చిరుత సంచరించింది. గురువారం తెల్లవారు జామున 5.30 గంటల ప్రాంతంలో ఫారెస్ట్ విభాగం ఏర్పాటు- చేసిన ఇనుపకంచెను దాటి జూపార్క్ రోడ్డుపైకి వచ్చింది. అక్కడి నుంచి ఓ ప్రైవేటు- కంటి ఆసుపత్రి వరకు చేరుకుంది. రోడ్డుపక్కనే ఉన్న చిరుత పులిని చూసిన భక్తులంతా భయంతో పరుగులు పెట్టారు. పలువురు భక్తులు తమ సెల్‌ఫోన్లలో చిరుత పులిని వీడియో తీశారు. పలువురు భక్తులు వెంటనే అధికారులకు సమాచారం అందించారు. దాంతో వారు అక్కడికి చేరుకొని చిరుత కోసం గాలిస్తున్నారు. చిరుత సంచారం అక్కడ ఉన్న సీసీకెమెరాల్లో రికార్డయినట్లు- తెలుస్తున్నది. చిరుత సంచారం నేపథ్యంలో నడకదారి భక్తులు ఆందోళనకు గురవుతున్నారు. అధికారులు తక్షణం స్పందించి చిరుతను బంధించాలని కోరుతున్నారు. చిరుతలు అటవీ ప్రాంతం నుంచి బయటకు రాకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని భక్తులు టీటీడీ అధికారులను కోరుతున్నారు.

# హెచ్‌సిఏ అక్రమాల వెనక కెటిఆర్, కవిత

**- తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఆరోపణ**




**హైదరాబాద్,జూలై17( వెలుతురు):**
హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ హెచ్‌సీఏలో అక్రమాల వెనుక మాజీ మంత్రి కేటీఆర్ , ఎమ్మెల్సీ కవిత హస్తముందని తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ (టీసీఏ) ఆరోపించింది. ఈ మేరకు సీఐడీ డీజీ చారుసిన్హాకు టీసీఏ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, కార్యదర్శి గురువారెడ్డి ఫిర్యాదు చేశారు. ఈ వ్యవహారంలో మరికొందరు అక్రమార్కులు కూడా ఉన్నారని.. వారిపైనా విచారణ జరిపించాలని కోరారు. జాన్ మనోజ్, విజయానంద్, పురుషోత్తం అగర్వాల్, సురేందర్ అగర్వాల్, వంకా ప్రతాప్‌పై చర్యలు తీసుకోవాలని కోరారు. ఇదిలావుంటే ఉప్పల్ సీఐ ఎలక్షన్ రెడ్డిపై సస్పెన్షన్ వేటు పడింది. తనకు సంబంధం లేని హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ వ్యవహారంలో తలదూర్చడంతో అధికారులు ఎలక్షన్ రెడ్డిపై వేటు వేశారు. కాగా, హైదరాబాద్ క్రికెట్ అసోషియేషన్‌లో భారీగా నిధుల అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్మోహన్ రావుతో పాటు- హెచ్‌సీఏ సెక్రటరీ దేవరాజ్, ట్రెజరర్ జగన్నాథ్ శ్రీనివాస్ రావు, సీఈవో సునీల్ కుమార్, శ్రీ చక్ర క్రికెట్ క్లబ్ జనరల్ సెక్రెటరీ రాజేందర్ యాదవ్, రాజేందర్ యాదవ్ భార్య కవిత మొత్తం ఆరుగురిపై సీఐడీ పోలీసులు కేసు నమోదు చేశారు.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com